Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 09 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, శుక్రవారం 03-01-2025 పేజీలు : 12 వెల : 2/-

- షరతులు, నిబంధనల పేరుతో అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నమని మండిపాటు
- ఎలాంటి నిబంధనలు లేకుండా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్
- కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని చూసుకున్నారన్న కవిత

## రైతు భరోసాకు దరఖాస్తులు ఇవ్వాలా?:
# ప్రభుత్వంపై కవిత ఆగ్రహం



హైదరాబాద్: రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రైతు భరోసాకు నిబంధనలు పెట్టవద్దని ఆమె డిమాండ్ చేశారు. గురువారం తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ... రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు.
రైతు భరోసా కోసం రైతులకు షరతులు విధించడమేమిటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా? అని ప్రశ్నించారు. ఎలాంటి నిబంధనలు లేకుండా బేషరతుగా రైతులందరికీ

మిగతా 2లో

- చిన్మయి కృష్ణదాస్ బెయిల్ కోసం పదకొండు మంది లాయర్ల బృందం ప్రయత్నం
- బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన చటోగ్రాం కోర్టు
- కేసు తీవ్రత దృష్ట్యా బెయిల్ ఇవ్వలేమన్న బంగ్లాదేశ్ కోర్టు

# చిన్మయికృష్ణదాస్‌కు దక్కని ఊరట..
# బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన బంగ్లాదేశ్ కోర్టు!



బంగ్లాదేశ్ : బంగ్లాదేశ్ జైల్లో ఉన్న ఇస్కాన్ గురువు చిన్మయి కృష్ణదాస్‌కు అక్కడి కోర్టులో బెయిల్ లభించలేదు. ఆయన దేశద్రోహం నేరారోపణలు ఎదుర్కొంటున్నాడు. ఆయన బెయిల్ కోసం పదకొండు మంది లాయర్ల బృందం ప్రయత్నించింది. కానీ అక్కడి చటోగ్రాం కోర్టు ఆయన బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. బెయిల్ పిటిషన్‌పై అరగంట పాటు చటోగ్రాం కోర్టులో వాదనలు జరిగాయి. ఈరోజు విచారణ సందర్భంగా కోర్టు వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. కేసు తీవ్రత దృష్ట్యా ప్రస్తుతానికి చిన్మయి కృష్ణదాస్‌కు బెయిల్ ఇవ్వలేమని కోర్టు తెలిపింది. బంగ్లాదేశ్ జెండాను అవమానించారనే ఆరోపణలతో 2024 నవంబర్

మిగతా 2లో

# సాగు భూమికే
# భరోసా

- 14 నుంచి రైతుల ఖాతాలలో నిధులు జమ
- సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం
- ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని అభిప్రాయపడిన కమిటీ
- రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయం

హైదరాబాద్: నూతన సంవత్సరం వేళ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి శుభవార్త చెప్పింది. పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందిచ్చే రైతు భరోసా నిధులను 2025, జనవరి 14వ తేదీ నుండి రైతుల ఖాతాల్లో జమ చేయాలని సూత్రపాయంగా నిర్ణయం తీసుకుంది. రైతు భరోసా స్కీమ్ గైడ్ లైన్స్ రూపకల్పన కోసం ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ గురువారం సచివాలయంలో భేటీ అయ్యింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన ఈ భేటీకి మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి, కోమటిరెడ్డి సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాల రూపకల్పనపై మంత్రి వర్గ ఉప సంఘం సుధీర్ఘంగా చర్చించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ మాదిరిగా కాకుండా కేవలం సాగు చేసే రైతులకు మాత్రమే రైతు భరోసా ఇంప్లిమెంట్ చేయాలని కేబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది.. అలాగే రైతు భరోసా పథకం కోసం దరఖాస్తులు స్వీకరించాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు రెండు రోజుల పాటు రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి.. వాటిని పరిశీలించిన అనంతరం విధివిధానాలు ఖరారు చేయనున్నారు.



2




# అమరావతి పనులకు
# గ్రీన్ సిగ్నల్

## - మున్సిపల్ చట్ట సవరణకు ఓకే

- పిఠాపురం అభివృద్ధి మండలికి పోస్టులు మంజూరు
- తిరుపతి ఈఎస్ఐ హాస్పటల్ పడకలు పెంపు
- రూ.1,82,162 కోట్ల ఎస్ఐపిబి ఎట్టుబడులకు ముద్ర
- విశాఖలో టిసిఎస్ క్యాంపస్ కూ గ్రీన్ సిగ్నల్
- 14 అంశాలపై చంద్రబాబు కేబినేట్ లో చర్చ
- అన్నింటికి మంత్రి మండలి ఆమోదం

2లో



# మళ్లీ పెరిగిన చలి
## - ఏజెన్సీ పల్లెలు
# గజగజ

- సిర్పూర్‌యులో 7.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత
- ఉత్తరాది నుంచి శీతల గాలుల తాకిడి
- ఉదయం వేళ కమ్మేస్తున్న పొగమంచు
- వాహనదారులకు తప్పని ఇబ్బందులు

2లో

# ఫార్ములా ఈ-కార్ రేసు.. ఈడీ విచారణకు బీఎల్ఎన్ రెడ్డి డుమ్మా

- ఫార్ములా ఈ-కార్ రేసుపై ఏసీబీ, ఈడీ దర్యాప్తు
- ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్‌గా చేసిన బీఎల్ఎన్ రెడ్డి
- విచారణకు హాజరు కావడానికి సమయం కావాలని కోరిన బీఎల్ఎన్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాలు ఫార్ములా ఈ-కార్ రేసు చుట్టూ తిరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో బీఆర్ఎస్ అధినేత కేటీఆర్ ఏ1గా ఉన్నారు. ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ గా పని చేసిన బీఎల్ఎన్ రెడ్డి ఉన్నారు. ఈ కేసును ఓవైపు ఏసీబీ, మరోవైపు ఈడీ విచారిస్తున్నాయి. కేటీఆర్ క్వాష్ పిటిషన్ ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు పరిధిలో ఉంది. కేటీఆర్ పిటిషన్ ను విచారించిన హైకోర్టు తీర్పును రిజర్వ్‌లో

మిగతా 2లో



2

# సీఎంఆర్ కాలేజ్ బాత్రూం వీడియోల ఘటన..
## విచారణకు ఆదేశించిన మహిళా కమిషన్

# నలుగురికి ఖేల్‌రత్న అవార్డులు..



2

# ఏపిలో ప్రధాని మోదీ పర్యటన ఖరారు



2

## సత్యమేవ జయతే బార్‌కోడ్

# చిన్మయికృష్ణదాస్‌కు దక్కని ఊరట..

# బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన బంగ్లాదేశ్ కోర్టు!

25న పోలీసులు చిన్మయి కృష్ణదాస్ అరెస్ట్ చేశారు. ఆ తర్వాత అతనిని జైలుకు పంపించారు. అయితే చిన్మయి కృష్ణదాస్ తరఫున వాదనలు వినిపించేందుకు ప్రయత్నించిన న్యాయవాదులపై కొందరు దుండగులు దాడికి పాల్పడ్డారు. దీంతో ఆయన కేసును వాదించేందుకు ఎవరూ ముందుకు రాలేదు. అయితే చిన్మయి భాగస్వామిగా ఉన్న సమ్మిళిత సనాతన జాగరణ్ జోతే అనే సంస్థ పదకొండు మంది లాయర్లతో ఓ బృందాన్ని ఏర్పాటు చేసింది.బంగ్లాదేశ్ జైల్లో ఉన్న ఇస్కాన్ గురువు చిన్మయి కృష్ణదాస్‌కు అక్కడి కోర్టులో బెయిల్ లభించలేదు. ఆయన దేశద్రోహం నేరారోపణలు ఎదుర్కొంటున్నాడు. ఆయన బెయిల్ కోసం పదకొండు మంది లాయర్ల బృందం ప్రయత్నించింది. కానీ అక్కడి చటోగ్రాం కోర్టు ఆయన బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. బెయిల్ పిటిషన్‌పై అరగంట పాటు చటోగ్రాం కోర్టులో వాదనలు జరిగాయి. ఈరోజు విచారణ సందర్భంగా కోర్టు వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. కేసు తీవ్రత దృష్ట్యా ప్రస్తుతానికి చిన్మయి కృష్ణదాస్‌కు బెయిల్ ఇవ్వలేమని కోర్టు తెలిపింది.

బంగ్లాదేశ్ జెండాను అవమానించారనే ఆరోపణలతో 2024 నవంబర్ 25న పోలీసులు చిన్మయి కృష్ణదాస్ అరెస్ట్ చేశారు. ఆ తర్వాత అతనిని జైలుకు పంపించారు. అయితే చిన్మయి కృష్ణదాస్ తరఫున వాదనలు వినిపించేందుకు ప్రయత్నించిన న్యాయవాదులపై కొందరు దుండగులు దాడికి పాల్పడ్డారు. దీంతో ఆయన కేసును వాదించేందుకు ఎవరూ ముందుకు రాలేదు. అయితే చిన్మయి భాగస్వామిగా ఉన్న సమ్మిళిత సనాతన జాగరణ్ జోతే అనే సంస్థ పదకొండు మంది లాయర్లతో ఓ బృందాన్ని ఏర్పాటు చేసింది.

# అమరావతి పనులకు గ్రీన్ సిగ్నల్ -

# మున్సిపల్ చట్ట సవరణకు ఓకే

**వెలగపూడి :** అమరావతిలో రూ.2,733 కోట్ల తో చేపట్టనున్న పనులతో పాటు సీఆర్డీఏ 44వ సమావేశం లో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది చంద్రబాబు కేబినెట్ . మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం తెలిపింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో జరిగిన కేబినెట్ భేటీలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.. మొత్తం 14 అంశాల పై ఏపీ కేబినెట్ చర్చించింది. రైతు సాయాన్ని రూ.20 వేలకు పెంచింది కేబినెట్. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 10 వేలకు అదనంగా మరో పదివేల కలిపి ఇవ్వాలని మంత్రివర్గ నిర్ణయించింది.

అలాగే మత్స్యకారులకు వేట విరామ సమయంలో ఏక మొత్తంలో రూ.20 వేలు ఇచ్చేందుకు చంద్రబాబు మంత్రి వర్గం ఆమోదముద్ర వేసింది.. పిఠాపురం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ లో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ ఏపీ ఎంఆర్యూడీఏ చట్టం 2016లో భవనాల లేఅవుట్ల అనుమతులను మున్సిపాలిటీలకు అప్పగిస్తూ సవరణ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. తిరుపతి ఈఎస్ఐ ఆస్పత్రి పడకలను 100కి పెంపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది.రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుపై కేబినెట్ మీటింగ్లో చర్చించారు. అలానే చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది . నంద్యాల, వైఎస్ఆర్, కర్నూలు జిల్లాల్లో పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ అంగీకారం తెలిపింది.

ఎస్ఐపిబి అమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ అమోదం తెలపింది. ఈ పెట్టుబడులు వలన 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముంది. నెల్లూరు జిల్లా రామయ్యపట్నంలో 6 వేల ఎకరాల్లో రూ. 96,862 కోట్ల పెట్టుబడితో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్. దీని వలన 2,400 మందికి ఉపాధి కలగనుంది. మొత్తం 9 మిలియన్ మెట్రిక్ టన్నులు సామర్థ్యంతో ఐదు బ్లాకుల్లో రానున్న ఈ ప్రాజెక్టులో టౌన్‌షిప్, లెర్నింగ్ సెంటర్, రిఫైనరీ, పెట్రోకెమికల్స్ యూనిట్స్, క్రూడ్ ఆయిల్ టెర్మినల్, గ్రీన్ హెచ్2, అడ్మినిస్ట్రేషన్ బ్లాకులు నిర్మించనున్నారు.విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టీసీఎస్ రూ. 80 కోట్ల పెట్టుబడులకు అమోదం తెలిపింది. దీంతో 2 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి.

శ్రీ సత్యసాయి జిల్లా, గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల కోసం ఈ సంస్థ రూ. 1,046 కోట్ల పెట్టుబడిలకు క్యాబినెట్ ఓకే చెప్పింది. దీని ద్వారా 2,381 మందికి ఉపాధి కలుగనుంది.. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1,174 కోట్ల పెట్టుబడులకు , ది. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ. 83 వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది..

వీటితోపాటు సీఎం చంద్రబాబు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని పేర్కొన్న రాష్ట్రంలోని నదుల అనుసంధానం గోదావరి టూ బనకచర్ల ప్రాజెక్టుపై క్యాబినెట్‌లో చర్చించారు.

# ఎపిలో ప్రధాని మోదీ పర్యటన ఖరారు

- నాలుగో తేదిన విశాఖకు రాక - నేవీ వేడుకలలో చీఫ్ గెస్ట్‌గా హాజరు - ఎనిమిదో తేదిన విశాఖ జిల్లాలో పర్యటన
- స్టీల్ ప్లాంట్ తో సహా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు - మోదీతో పాటు పాల్గొననున్న చంద్రబాబు,పవన్ కల్యాణ్

**న్యూఢిల్లీ :** ప్రధాని మోదీ ఏపీ పర్యటన ఖరారైంది. ఈ నెలలో ఆయన రెండు సార్లు ఎపికి రానున్నారు.. విశాఖలో జరిగే నేవీ వేడుకలలో పాల్గొనేందుకు ఈ నెల నాలుగున రానున్నారు. ఈ కార్యక్రమంలో మోదీతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు..

**విశాఖ రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపనలు..**

ఇక ఈ నెల 8న ప్రధాని మళ్లీ విశాఖ రానున్నారు. ఈ పర్యటనలో అనేక కార్యక్రమాలతో పాటుగా బహిరంగ సభలోనూ ప్రధాని పాల్గొంటున్నారు . 8వ తేదీ మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 7 గంటల వరకూ ఆయన నగరంలో ఉంటారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసే బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తారు.

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలో ఎన్‌టీపీసీ నిర్మించనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంటు, నక్కపల్లి స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. అలాగే రైల్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే కార్యక్రమాలను సభా వేదిక నుంచి చేపడతారు. ప్రధాని పాల్గొనే కార్యక్రమాల్లో సీఎంతో పాటుగా డిప్యూటీ సీఎం పవన్ సైతం పాల్గొంటారు. బహిరంగ సభలో సీఎం చంద్రబాబు, పవన్ మాట్లాడిన తరువాత ప్రధాని కీలక ప్రసంగం చేయనున్నారు.



## టీజీ సెట్ సర్టిఫికెట్ల జారీ ప్రారంభం

**ఉస్మానియా యూనివర్సిటీ :** తెలంగాణ స్టేట్ - స్టేట్‌లెవెల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీజీ సెట్) సర్టిఫికెట్ల జారీని అధికారులు గురువారం ప్రారంభించారు. గతేడాది మేలో విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం సెప్టెంబర్ 10వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షా ఫలితాలను నవంబర్ 16న విడుదల చేశారు.

ధృవపత్రాల పరిశీలన పూర్తైన అనంతరం సర్టిఫికెట్ల జారీని మొదలుపెట్టారు. ఓయూ పరిపాలనా భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, సెట్ మెంబర్ సెక్రెటరీ, ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్‌కుమార్ నాయక్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను జారీ చేశారు. అర్హత సాధించిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లను సెట్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒరిజినల్ అక్‌నాలెడ్జ్‌మెంట్ స్లిప్‌తో వచ్చి తీసుకోవచ్చని పేర్కొన్నారు.

# సహజీవనం చేస్తున్న మహిళతో గొడవ పడి వ్యక్తి ఆత్మహత్య

**బంజారాహిల్స్ :** రోజంతా మద్యం తాగుతుండడంతో పాటు సహజీవనం చేస్తున్న మహిళతో గొడవపడిన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలోని కాకినాడ ప్రాంతానికి చెందిన ధర్మ(35) అనే వ్యక్తి సినిమా షూటింగ్స్‌లో ఆర్ట్ డిపార్ట్‌మెంట్స్‌లో పనిచేస్తుంటాడు. భార్యతో గొడవపడి వేరుగా ఉంటున్న ధర్మకు నాలుగేళ్ల క్రితం మల్లమ్మ(39) అనే మహిళతో పరిచయం ఏర్పడింది. అప్పటినుంచి వారిద్దరూ కలిసి ఇందిరానగర్‌లో గది అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నాడు.


కాగా, బుధవారం నూతన సంవత్సరం కావడంతో ఫ్రెండ్స్‌తో రోజంతా మద్యం సేవించిన ధర్మ సాయంత్రం ఇంటికి వచ్చాడు. వచ్చిన తర్వాత రాత్రి ఏడున్నర ప్రాంతంలో మరోసారి మద్యం తెచ్చుకుని దూరపు బంధువయిన దుర్గ అనే వ్యక్తితో కూర్చుని తాగుతున్నాడు. అయితే రోజంతా తాగేసి వచ్చావు.. మళ్లీ ఎందుకు తాగుతున్నావంటూ మల్లమ్మ ప్రశ్నించింది. దాంతో వారిద్దరి మధ్యన గొడవ జరిగింది. అంతటితో ఆగకుండా మల్లమ్మకు వేరే వాళ్లతో సంబంధం ఉందంటూ ఆమెపై దాడి చేశాడు. వీరిద్దరి గొడవ చూసిన దుర్గ అడ్డుకోగా అతడిపై కూడా చేయి చేసుకోవడంతో అక్కడినుంచి వెళ్లిపోయాడు. రాత్రి పదిన్నర ప్రాంతంలో మరోసారి మల్లమ్మపై దాడి చేయడంతో పాటు ఇంట్లోంచి బయటకు తరిమి వేశాడు. దీంతో అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో ఇంటినుంచి



బయటకు వచ్చి సుమారు గంటసేపు ఆమె బయటనే కూర్చుంది. కోపం తగ్గి ఉండవచ్చునుకుని ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా తలుపులు వేసుకున్నట్లు తేలింది. తలుపు సందులో నుంచి చూడగా ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకున్న ధర్మ కనిపించాడు. దీంతో గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు వచ్చి తలుపులు పగలగొట్టి చూడగా అప్పటికే ధర్మ మృతి చెందినట్లు తేలింది. ఈ మేరకు సమాచారం అందుకున్న బంజారాహిల్స్ పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అవినీతి, అరాచక కాంగ్రెస్‌ను గద్దె దింపేదాక పోరాటం సాగిద్దాం : కేటీఆర్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ తుగ్లక్ విధానాలపైన, నిరంకుశ పాలనపైన, హామీలను ఎగవేసిన మోసపూరిత ప్రభుత్వ తీరుపైన మన పోరాటం కొనసాగిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. పోయిన ఏడాది పాటు కాంగ్రెస్ పార్టీ పరిపాలన వైఫల్యాలను ఎండగట్టిన పార్టీ శ్రేణులకు ఒక సందేశం ఇచ్చారు. ప్రాణ సమానులైన మన బీఆర్ఎస్ తోబుట్టువు ల్లారా.. అంటూ ప్రారంభించిన కేటీఆర్, గత ఏడాది పాట చేసిన పోరాటాలను నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తూనే రానున్న రోజుల్లోనూ కాంగ్రెస్ మోసపూరిత ప్రభుత్వాన్ని గద్దెదించేదాకా పోరాటం సాగిద్దామని పిలుపునిచ్చారు.గత ఏడాది కాలంగా ఈ కాంగ్రెస్ నిరంకుశ పాలనపై గులాబీ సైనికులందరూ కనబరిచిన పోరాట స్ఫూర్తికి పేరుపేరునా ప్రతి ఒక్కరికి శిరస్సువంచి సలాం చేస్తున్నా. గెలుపు ఓటములతో నిమిత్తం లేకుండా.. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు కనబరిచిన కదనోత్సాహం.. రాష్ట్ర స్థాయిలో పని చేసే నాయకత్వంలో కూడా మాటలకందని స్థాయిలో కొండంత స్ఫూర్తి నింపిందని కేటీఆర్ పేర్కొన్నారు.



**గ్యారెంటీల గారడీని ప్రజాక్షేత్రంలో ఎండగట్టారు..**

తెలంగాణ గ్రామ గ్రామాన ఉన్న.. గులాబీ సైనికులు రాష్ట్ర ప్రజలపక్షాన.. విరామం ఎరుగని పోరాటం చేస్తున్నారనీ, అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన ఈ తుగ్లక్ పాలన వల్ల కష్టకాలంలో ఉన్న అన్ని వర్గాల పక్షాన అలుపులేని పోరాటం చేశారని అభినందించారు. ఏడాది కాలంలో పార్టీ శ్రేణులు రైతుల పక్షాన మీరు పోరాడారు, నేతన్నల గొంతుకై మీరు నిలిచారు, మహిళా సమస్యలపై మీరు గర్జించారు, బడుగు బలహీనవర్గాల ప్రజల గళమయ్యారు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల పక్షాన సమరభేరి మోగించారు.. నిరుద్యోగుల హక్కుల కోసం కాంగ్రెస్ సర్కారును నిలదీశారు.. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీల గారడీని ప్రజాక్షేత్రంలో ఎండగట్టారని కేటీఆర్ తెలిపారు.

**బీఆర్ఎస్ శ్రేణులు మోగించిన జంగ్ సైరన్‌తో ముఖ్యమంత్రికి ముచ్చెమటలు**

'మూసీలో మూటల వేట' నుంచి 'లగచర్ల లడాయి' వరకూ.. అన్యా యం జరిగిన ప్రతిచోటా బాధితుల పక్షాన మీరు కొట్లాడారనీ, తెలంగాణ ప్రజల గుండెచప్పుడును అడుగుడుగునా మీరు ప్రతిధ్వనింపజేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే ఒదుకు పార్టీ చేసిన పోరాటాలు.. చరిత్రపై చెరగని సంతకాలుగా నిలుస్తాయన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను, అత్యంత సమర్థంగా తిప్పికొట్టిన సందర్భాలు.. ఈ పోరాటపథంలో నిలిచి ఉండే మైలురాళ్లు మారాయి అని అన్నారు. తెలంగాణ ప్రజల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా.. అసమర్థ, అనాలోచిత కాంగ్రెస్ విధానాలపై.. బీఆర్ఎస్ శ్రేణులు మోగించిన జంగ్ సైరన్ ముఖ్యమంత్రికి ముచ్చెమటలు పట్టించిందని కేటీఆర్ పేర్కొన్నారు.

**మొక్కవోని ధైర్యంతో పార్టీ శ్రేణులు నిలబడ్డ తీరు అపూర్వం..**

భారత రాష్ట్ర సమితి చేసిన అలుపెరగని పోరాటాల వల్లే.. అదానీ ఆశజూపిన రూ.100 కోట్లను ప్రభుత్వం వెనక్కి ఇవ్వాల్సి వచ్చిందన్న కేటీఆర్, లగచర్ల లడాయి.. యావత్ దేశం ముందు నియంతృత్వ కాంగ్రెస్‌ను దోషిగా నిలబెట్టిందన్నారు. ఏడాదికాలంగా ప్రభుత్వాన్ని నిలదీసే క్రమంలో నియంతృత్వ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అక్రమ కేసులు పెట్టినా.. ప్రభుత్వం ఎంత వేధించాలని చూసినా.. మొక్కవోని ధైర్యంతో పార్టీ శ్రేణులు నిలబడ్డ తీరు అపూర్వం, అసాధారణం, చారిత్రాత్మకం అని కేటీఆర్ ప్రశంసించారు.

**గులాబీ సైనికులందరికీ.. గుండెల నిండా..**

దశాబ్దాలపాటు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను, కుక్కలు చింపిన విస్తరిలా మార్చే కాంగ్రెస్ కుట్రలను, అడుగడుగునా ప్రశ్నిద్దాం, నిలదీద్దామని పిలుపునిచ్చారు. మన పార్టీకి పునాది రాళ్లు, మన బీఆర్ఎస్‌కు మూలస్తంభాలు పార్టీ శ్రేణులు అని, మన గులాబీ జెండాకు.. వెన్నుముక మీరే అన్నారు. పార్టీ తరఫున నిలబడి.. కలబడే.. నేటి అలుపెరగని పోరాట యోధులే.. రేపటి తెలంగాణ రాజకీయ ముఖచిత్రంపై బీఆర్ఎస్ పక్షాన మెరిసే.. వజ్రాయుధాలుగా మారుతారని ఆకాంక్షించారు. ఏడాది పాటు అద్భుతమైన పోరాట పటిమ చూపిన గులాబీ సైనికులందరికీ%% గుండెల నిండా.. మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

# సాగు భూమికే భరోసా

శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా రాష్ట్రంలోని సాగు భూములు గుర్తించి కేవలం సాగుదారులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని సబ్ కమిటీ భేటీలో చర్చ జరిగింది. అలాగే ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా ఏడాదికి ఎకరాకు రూ.15 వేలు ఇవ్వాలని ఇందులో ఎలాంటి కోత పెట్టొదని మంత్రి వర్గం ఉప సంఘం సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

ధరణి పోర్టల్ ప్రకారం రాష్ట్రంలో ఒక కోటీ 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక కోటీ 53 లక్షల ఎకరాలకు రైతు బంధు ఇచ్చింది. గుట్టలు, వెంచర్లు, సాగు చేయని భూములకు కూడా గత ప్రభుత్వం రైతు బంధు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని.. ఇప్పుడు అలా కాకుండా కేవలం సాగు చేసే భూములకు రైతు భరోసా నిధులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది.ధరణి పోర్టల్ రికార్డుల ప్రకారం..

ఒక కోటీ 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా ఇందులో సాగు చేసే భూమి కోటీ 30 లక్షలు ఎకరాలుగా ప్రభుత్వం గుర్తించింది.

కవలం ఈ భూములకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నది.. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుక్రవారం నాడు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సబ్ నివేదిక అందజేస్తారు.. ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు ఈ పథకం విధివిధానాలు ఖరారు చేసి అర్హులైన రైతులకు ఈ నెల 14 నుంచి వారి ఖాతాలలో నిధులు జమ చేయనుంది ప్రభుత్వం.

రైతు భరోసా కోసం తెలంగాణ ప్రభుత్వం త్వరలో దరఖాస్తులను స్వీకరించనుంది. రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు కేబినెట్ సబ్ కమిటీ ఈరోజు సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది.రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు సభ్యులుగా ఉప సంఘం ఏర్పాటైంది. ఈ కేబినెట్ సబ్ కమిటీ పలుమార్లు భేటీ అయింది. కాగా, అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముంది. సంక్రాంతి పండుగ తర్వాత ప్రభుత్వం రైతు భరోసాను ఇవ్వనుంది. ఎల్లుండి జరిగే కేబినెట్ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తులు ఇవ్వాలా?:

# ప్రభుత్వంపై కవిత ఆగ్రహం

రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రజాపాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిందని గుర్తు చేశారు. ఇంకా ఎన్ని దరఖాస్తులు తీసుకుంటారని నిలదీసింది. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా? లేక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుతారా? అని మండిపడ్డారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారన్నారు. షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయంగా ఇచ్చే రైతు భరోసాను ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు.

**కమిటీల పేరుతో కాలయాపన: ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

కౌలు రైతులు, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. రైతు భరోసా రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఇచ్చింది లేదన్నారు. రైతు కూలీలకు ఆర్థిక భరోసా దక్కకుండా ఎవరు అడ్డుకుంటున్నారని నిలదీశారు. బడ్జెట్‌లో కేటాయింపులు చేసి కూడా ఇవ్వలేదన్నారు. రైతు భరోసాపై సబ్ కమిటీ వేసి ఐదు నెలలు గడిచినా ఇప్పటి వరకు విధివిధానాలు ఖరారు చేయలేదని విమర్శించారు.

# మళ్లీ పెరిగిన చలి -

# ఏజెన్సీ పల్లెలు గజగజ

**హైదరాబాద్:** పది రోజులుగా సాధారణ ఉష్ణోగ్రతలతో ఉపశమనం పొందిన అదిలాబాద్ జిల్లా ప్రజలు కనిష్ట ఉష్ణోగ్రతల నమోదుతో మళ్లీ అల్లాడిపోతున్నారు. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల ప్రభావంతో అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో ఉష్ణోగ్రతలు అంతకంతకూ పడిపోతున్నాయి. ఆదిలాబాద్, కొమరం భీమ్ జిల్లాల్లోని 10 మండలాల్లో గురువారం సింగిల్ డిజిట్ లోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం, రాత్రి వేళల్లో చలి తీవ్రతకు గజగజ వణికిపోతున్నారు. ప్రధాన రహదారులన్నీ దట్టమైన పొగమంచు కమ్మేయగా ప్రయాణికులు..

వాహన చోదకులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని కొమురం భీం జిల్లా తిర్యానీ, కెరమెరి, జై నూర్, నార్నూర్, సిర్పూర్ యు, వాంకిడి ఏజెన్సీ మండలాల్లో సింగిల్ డిజిట్ లోనే అత్యల్పోష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం సిర్పూర్ - యులో 7.3 డిగ్రీల సెల్సియస్ నమోదు కాగా, ఆదిలాబాద్ రూరల్ మండలం పిప్పల్ ధరి లో 8.4 డిగ్రీలు, తిర్యాని, బేలలో 8.9, అర్లిటి, తాంసి, బోరజ్, తలమడుగు, బీంపూర్, ఆదిలాబాద్అర్బన్, వాంకిడి, ఆసిఫాబాద్ మండలాల్లో 9.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

**పొంచి ఉన్న వ్యాధుల ముప్పు...**

రోజురోజుకు కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్న నేపథ్యంలో శ్వాసకోశ సంబంధ వ్యాధులు, అస్తమా, దగ్గు చలి జ్వరం పట్టిపీడించే అవకాశం ఉంది. ఉదయం రాత్రి వేళల్లో ప్రయాణం చేయకూడదని, చలి బారి నుండి సుయ రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. కాగా మరో 15 రోజులపాటు చలి తీవ్రత ఇదేవిధంగా ఉంటుందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు.

## సీఎంఆర్ కాలేజీ బాత్రూం వీడియోల ఘటన...

## విచారణకు ఆదేశించిన మహిళా కమిషన్

**మేడ్చల్ :** మల్కాజ్‌గిరి జిల్లాలోని కండ్లకోయ సీఎంఆర్ మహిళా కాలేజీ హాస్టల్ ఘటనను రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటాగా స్వీకరించింది. ఈ ఘటనపై విచారణకు ఆదేశించింది. సీఎంఆర్ మహిళా కాలేజీ హాస్టల్లో బాత్రూంలోని దృశ్యాలను చిత్రీకరించిన అంశంపై వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని హైదరాబాద్ సీపీని మహిళా కమిషన్ ఆదేశించింది.

కాగా, సీఎంఆర్ మహిళా కాలేజీ హాస్టల్‌లో బాత్రూంల పక్కనే వంట గది ఉంది. బాత్రూం దృశ్యాలను వీడియోలు చిత్రీకరిస్తున్నట్లు ఆరోపిస్తూ విద్యార్థినులు నిన్న మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి వరకు ధర్నా చేశారు. పోలీసుల జోక్యంతో వారు ఆందోళనను విరమించారు. విద్యార్థినుల ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. వారి సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

## ఫార్ములా ఈ-కార్ రేసు..

## ఈడీ విచారణకు బీఎల్ఎన్ రెడ్డి డుమ్మా

ఉంచింది. తాము తీర్పును వెలువరించేంత వరకు కేటీఆర్ పై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు విచారణకు హాజరుకావాలంటూ బీఎల్ఎన్ రెడ్డికి ఈడీ నోటీసులు జారీ చేసింది. అయితే నేటి ఈడీ విచారణకు ఆయన డుమ్మా కొట్టారు. విచారణకు హాజరు కావడానికి తనకు మరింత సమయం కావాలని కోరుతూ కేసును దర్యాప్తు చేస్తున్న జాయింట్ డైరెక్టర్ కు మెయిల్ పంపారు.

# నలుగురికి ఖేల్‌రత్న అవార్డులు..

భారత అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గురువారం నలుగురు క్రీడాకారులకు ఖేల్‌రత్న అవార్డులు ఇవ్వనున్నట్లు వెల్లడించింది. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేత గుకేష్, షూటింగ్ లో ఒలింపిక్స్ పతక విజేత మను భాకర్, హాకీ క్రీడాకారుడు హార్మన్ ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్‌కు ఖేల్‌రత్న అవార్డు ప్రధానం చేయనుంది. ఖేల్‌రత్న అవార్డుతోపాటు అర్జున అవార్డులు కూడా ప్రకటించింది కేంద్రం. 17 మంది పారాఅథ్లెట్లతో సహా మొత్తం 32 మంది ఉత్తమ క్రీడాకారులకు అర్జున అవార్డులను కేంద్ర సర్కార్ వెల్లడించింది.

## ఎడిటోరియల్

# నిజాయితీ ఏదీ?



మణిపూర్‌లో చోటుచేసుకున్న అమానవీయ హింసాకాండపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీర్టెన్‌సింగ్ చెప్పిన క్షమాపణల్లో నిజాయితీ ప్రశ్నార్థకంగా మారింది. 2024వ సంవత్సరపు చివరి రోజున ఆయన ఈ ప్రకటన చేసిన తరువాత కూడా కాంగ్‌పోక్సి జిల్లాలో సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ కుకి మహిళలపై విరుచుకుపడ్డారని, ఈ దాడిలో పెద్ద సంఖ్యలో మహిళలు గాయపడ్డారని వార్తలు వచ్చాయి. ఈ సంఘటనపై బీరేన్‌సింగ్ నామమాత్రంగా కూడా స్పందించకపోవడంతో ఆయన చిత్తశుద్ధి ఏపాటిదో తేలిపోయింది. పైగా తన క్షమాపణలపై సందేహాలు వ్యక్తం చేసిన వారిపై ఆయన విరుచుకుపడ్డారు. గతంలో ఎప్పుడో జరిగిన సంఘటనలను ఏకరవు పెట్టారు. అప్పటి పాలకులను ఇప్పటి ఘోరాలకు కారకులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం ఆయన బరితెగింపునకు నిదర్శనం. గడిచిన ఏడాది కాలమంతా హింసాకాండ చోటుచేసుకుందని ఆయన చెప్పారు. కాని, నిజానికి 2023 మే మూడవ తేదీ నుండి మణిపూర్‌లో హింసాకాండ రగిలింది. అంటే ఒకటిన్నర సంవత్సరంపైగానే! ప్రభుత్వ లెక్కల ప్రకారమే, అప్పటి నుండి 865 కాల్పుల సంఘటనలు చోటుచేసుకున్నాయి. 250 మందికి పైగా మరణించారు. 5,600 ఆయుధాలను, 35 వేల మందుగుండు సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇంత ఘోరం జరుగుతున్నా ఏమాత్రం పెదవి విప్పని ఆయన, ఇప్పుడు విచారం వ్యక్తంచేశారు! 'గత సంఘటనలు' మరచిపోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తన పాలనలో జరిగిన అత్యంత దారుణమైన జాతి హననాన్ని అదుపు చేయడంలో వైఫల్యానికి క్షమాపణలు చెప్పడానికి, పశ్చాత్తాపం వ్యక్తం చేయడానికి ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి ఒకటిన్నర సంవత్సరాల కంటే ఎక్కువ సమయం ఎందుకు పట్టింది? ఈ ఏడాదిన్నర కాలంలో మన దేశంతో పాటు, ప్రపంచంలోని వివిధ దేశాల్లో విస్తృతంగా పర్యటించిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మణిపూర్‌కు మాత్రం ఎందుకు వెళ్లలేదు? అక్కడి బాధితులను ఓదార్చడానికి ఆయన ఎందుకు సిద్ధపడలేదు. ఈ నిష్క్రియత్వంపై దేశమంతా విమర్శలు వెల్లువెత్తినా మోడీ నామమాత్రంగా కూడా ఎందుకు స్పందించలేదు? మణిపూర్ వాసులు ఆయన దృష్టిలో భారతీయులు కాదా? తమ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి మొక్కుబడిగా స్పందించిన తరువాతైనా ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా ఇంతకాలపు తమ నిర్లక్ష్య వైఖరికి దేశ ప్రజలకు వివరణ ఇస్తారా? పెదవి చివరి నుండైనా క్షమాపణలు కోరుతారా? అత్యున్నత స్థాయి నుండి ఆ మాత్రపు కనీస స్పందన లేకుంటే ఎలా? ప్రజల్లో విశ్వాసం ఎందుకు కలుగుతుంది? క్షమాపణలు చెప్పిన తరువాత బీరేన్‌సింగ్ ఏం చేయనున్నారు? ప్రజల్లో నమ్మకం కలగాలంటే దారుణాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వీరిలో అత్యధికులు బిజెపికి చెందినవారేనని అన్ని నివేదికలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి సన్నిహితులమీద కూడా ఆరోపణలు వచ్చాయి. వీరందరిపైనా ఆయన చర్యలు తీసుకోగలరా? హింసాకాండను నివారించాల్సిన అధికార యంత్రాంగం కూడా పెద్దఎత్తున మానవహక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. వాటికి బాధ్యులైన అధికారులను బీరేన్‌సింగ్ ప్రభుత్వం శిక్షించగలదా? ఇంఫాల్ ఆర్చి బిషప్ డొమినిక్ లూమెన్ చెప్పిన సమాచారం ప్రకారం హింసాకాండ మొదలైన మే 3వ తేదీన మొదటి 36 గంటల్లోనే 249 చర్చిలు దగ్ధంచేశారు. ఈ దాడుల వెనుక మతపరమైన లక్ష్యాలు కూడా ఉన్నాయని, అధికార పార్టీ మద్దతుదారులే ఈ దాడులు చేశారని ఆయన ఆరోపించారు. దాడులకు భయపడి వేలాదిమంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నివాసగృహాలు వదిలి పారిపోయారని సంఘటనలు జరిగిన తేదీలతో సహా రాయిటర్స్ ఒక నివేదికను వెలువరించింది.

ఈ నేపథ్యంలో శాంతిని నెలకొల్పడమే లక్ష్యంగా కనీసం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించే చొరవనైనా ముఖ్యమంత్రి చూపగలరా? రెండు వైరి శిబిరాలుగా మారిపోయిన మెయితీ-కుకీ తెగలకు చెందిన వారిని కనీసం కలిసి కూర్చోబెట్టి మాట్లాడగలరా? శాంతి కమిటీ వేసి ఆ దిశలో ప్రజలను సమీకరించగలరా? ఈ చర్యలు తీసుకునే సంకల్పం అసలు బీరేన్‌సింగ్ ప్రభుత్వానికి ఉందా? ఇవేవీ లేకుండా ఊరికే క్షమాపణ చెబితే ఏ ప్రయోజనమూ ఉండదు.

# రూపాయి విలువ పతనం!



రూపాయి పతనంలో రికార్డుల మీద రికార్డులను బద్దలు కొడుతుంటే ప్రధాని నరేంద్ర మోడీ సర్కార్ మాటా పలుకూ లేకుండా గుడ్లప్పగించి చూస్తున్నది. మోడీ అంటే విశ్వగురువు గనుక ఇలాంటి చిన్న చిన్న విషయాలను పట్టించుకోరని, ప్రపంచ రాజకీయాలను చక్కపెడుతున్నారని అనుకుందాం. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర పెద్దలు ఏమయ్యారు? మంగళ వారం రూపాయి విలువ 13 పైసలు పతనమై 85.65 కనిష్ట స్థాయికి దిగజారింది. నరేంద్ర మోడీ గురించి చరిత్రలో ఇప్పటికే అనేక వైఫల్యాలు నమోదయ్యాయి. ఒకసారి చెప్పిన మాట మరోసారి చెప్పరు. వైఫల్యం గురించి వాటి వలన జనానికి కలిగిన ఇబ్బందులకు విచార ప్రకటన లేదు. రూపాయి పతనం గురించి తాను మాట్లాడిన మాటలను జనం మరచిపోయి ఉంటారన్న గట్టి నమ్మకం కారణంగానే మాట్లాడటం లేదు. బిజెపి ప్రచార కమిటీ నేతగా 2014 ఎన్నికలకు ముందు రూపాయి పతనాన్ని కాంగ్రెస్‌పై దాడికి ఒక ఆయుధంగా వాడుకున్నారు. విలువలు-వలువల గురించి నిత్యం తమ భుజాలను తామే చరుచుకొనే సంఘపరివార్‌కు చెందిన వ్యక్తి నుంచి అనేక మంది జవాబుదారీతనాన్ని ఆశించారు, నమ్మారు. వారందరూ కూడా మౌనంగా ఉంటున్నారు, దేశం ఏమై పోతున్నా పట్టని ఈ బలహీనత ఎందుకు?

రూపాయి విలువ పతనమౌతుంటే గతంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీ ఏమన్నారో తెలుసా! ''ఆర్థికం లేదా రూపాయి విలువ పతనం గురించి ప్రభుత్వానికి ఎలాంటి చింత లేదు, తన కుర్చీని ఎలా కాపాడుకోవాలన్నదే దాని ఏకైక ఆందోళన. ఈ కారణంగా దేశం ఈ రోజు ఆశాభంగం చెందింది. గత మూడు నెలలుగా పతనం అవుతున్న రూపాయిని నిలబెట్టేందుకు ప్రభుత్వం ఏ చర్యా తీసుకోలేదు. ఇలా పతనం అవుతుంటే ఇతర దేశాలు దాన్ని అవకాశంగా తీసుకుంటాయి. గడచిన ఐదు సంవత్సరాలుగా ధరలు తగ్గుతాయని, ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తుందని ప్రతి మూడు నెలలకు ఒకసారి చెబుతున్నారు తప్ప జరిగిందేమీ లేదు" (2013 ఆగస్టు 20, బిజినెస్ స్టాండర్డ్ పత్రికలో పిటిఐ వార్త). మోడీ ఈ ఆరోపణలు చేసిన రోజు డాలరుకు రూపాయి విలువ 64.11గా ఉంది, తరువాత కొంత మేరకు పెరిగినా గత పదేళ్లలో మొత్తం మీద చూసినపుడు 2024 డిసెంబరు 27వ తేదీ 85.80కు దిగజారింది. పార్లమెంటులో బిజెపికి, దానికి వంత పాడుతున్న పార్టీల బలాన్ని బట్టి 2029 వరకు మధ్యలో అనూహ్య రాజకీయ సంక్షోభం ఏర్పడితే తప్ప ప్రధానిగా మోడీ పదవికి ఎలాంటి ఢోకా ఉండదు. పదేళ్ల క్రితం రూపాయి విలువ పతనం గురించి గుండెలు బాదుకొన్న నరేంద్ర మోడీ పదిహేనేళ్ల అధికార వ్యవధిని పూర్తి చేసుకొనే నాటికి 101కి పతనం అవుతుందని ద్రవ్య వ్యాపార నిపుణులు చెబుతున్నారు. రూపాయి పతన చరిత్రను చూసినపుడు ఇంకా ఎక్కువ మొత్తంలో దిగజారేందుకే అవకాశం ఉంది తప్ప బలపడే లక్షణాలు కనిపించటం లేదు.

ఈ పతనం కొందరికి మోదం ఎందరికో ఖేదాన్ని తెస్తుంది. ఎగుమతులు చేసే వారికి, విదేశాల నుంచి మన దేశానికి డబ్బు పంపేవారికి సంతోషం కలిగిస్తే, విదేశాల నుంచి దిగుమతి చేసుకొనే వస్తువుల భారంతో కోట్లాది సామాన్యులకు జేబు గుల్ల అవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికయిన నవంబరు ఐదున రూపాయి విలువ 84.11 ఉంటే డిసెంబరు చివరి వారంలో ముందే చెప్పుకున్నట్లు 85.65ని తాకింది. జనవరి 20న అధికారాన్ని స్వీకరించే సమయానికి, తరువాత ఏమౌతుందో తెలియదు. రూపాయి విలువ పతనాన్ని అరికట్టేందుకు రిజర్వుబాంకు రంగంలోకి దిగి విదేశీ కరెన్సీ విక్రయాలకు పాల్పడి స్థిరంగా ఉండేట్లు చేస్తుంది. ఇప్పుడూ చేసింది, గతంలోనూ చేసింది, అయినప్పటికీ మొత్తం మీద పతనం ఆగటంలేదు. దేశం వెలిగిపోతోంది అని బిజెపి చెప్పుకున్న వాజ్‌పేయి ఏలుబడిలో 2000 సంవత్సరంలో రూపాయి విలువ 43.35 ఉంది. అది మన్మోహన్ సింగ్ అధికారానికి వచ్చిన 2004లో 45.10, మోడీ పదవీ స్వీకారం చేసిన 2014లో 62.33గా ఉంది. ఇప్పుడు 85.65 దగ్గర ఉంది. 1947లో స్వాతంత్ర్యం వచ్చినపుడు రూపాయి విలువ డాలరుకు 3.30 ఉంది. మోడీ అధికారానికి వస్తే ఆయనకు ముఖ్యమంత్రిగా ఉన్న అనుభవంతో రూపాయిని 45కు తిరిగి తీసుకు వస్తారని అనేక మంది పండితులు జోశ్యాలు చెప్పారు. గల్లా పట్టుకు అడుగుదామంటే వారెక్కడా ఇప్పుడు మనకు కనిపించరు. మోడీ నోరు తెరవరు.ఎవరు చెప్పినా అంకెల తేడాలున్నప్పటికీ పతనం వాస్తవం. రూపాయి పతనాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌బిఐ చెబుతున్నప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించటం లేదు. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో డాలరుకు 84 దాటకుండా చూడాలని లక్ష్యంగా చెప్పుకున్నప్పటికీ ఇప్పటికే 86 వరకు రావటాన్ని చూశాం. రోగ నిరోధక శక్తి సన్నగిల్లితే అన్ని రకాల జబ్బులు వస్తున్నట్లు కరెన్సీ విలువ పతనం కూడా ఆర్థిక వ్యవస్థకు అలాంటిదే. ప్రస్తుతం ఈ పరిస్థితి తలెత్తటానికి మూడు ప్రధాన కారణాలను చెబుతున్నారు. విదేశీ మదుపుదార్లు (ఎఫ్ఐఐ) స్టాక్, రుణ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వెనక్కు తీసుకొని ఎక్కడ లాభాలు వస్తే అక్కడికి తరలిస్తుండటం. అవి డాలర్ల రూపంలో ఉండటంతో వాటికి డిమాండ్ పెరిగి రూపాయి విలువ తగ్గుతున్నది. అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నిక, అక్కడ వడ్డీ రేట్లను పెంచటంతో మదుపుదార్లందరూ ప్రభుత్వ బాండ్ల కొనుగోలుకు ఎగబడుతున్నారు. వారి చెలగాటం మన వంటి ఆర్థిక వ్యవస్థలకు ప్రాణ సంకటం. మోడీని ఆయన భక్తులు విశ్వగురువుగా కీర్తిస్తున్నప్పటికీ ఉక్రెయిన్ సంక్షోభం, మధ్య ప్రాచ్యం - పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, తమకు లొంగని దేశాలపై ట్రంప్ బెదిరింపులు, వాణిజ్య పోరు వంటి అనేక సమస్యలు కూడా అనేక దేశాల కరెన్సీల విలువ పతనానికి కారణం అవుతున్నాయి. వాటిని పరిష్కరించటంలో ఎవరూ మోడీ ప్రమేయాన్ని కోరటం లేదు.రూపాయి పతనం వలన లబ్ధి కంటే మనకు నష్టమే ఎక్కువ. ద్రవ్యోల్బణం, దాంతో ధరల పెరుగుదలకు దారితీస్తుంది. దీని వలన కొనుగోలు శక్తి తగ్గుతుంది. చమురు దిగుమతి బిల్లు పెరిగి అందరి మీదా భారం పెరుగుతుంది. విదేశాల నుంచి రుణాలు పొందిన కంపెనీల మీద భారం పెరుగుతుంది, పరోక్షంగా పెట్టుబడుల మీద కూడా ప్రతికూల ప్రభావం పడుతుంది. రూపాయి విలువ పతనం కాకుండా కాపాడేందుకు ఆర్‌బిఐ తన దగ్గరున్న విదేశీ మారక ద్రవ్యంలో కొన్ని డాలర్లను విక్రయిస్తుంది. దాంతో వాటి సరఫరా పెరిగి రూపాయి విలువ స్థిరంగా ఉంటుందన్నది ఆశ. అయితే తాత్కాలికంగా కొద్ది రోజులు అలా ఉన్నప్పటికీ పతనం సాగుతూనే ఉంది. అదే విధంగా రూపాయల కొనుగోలు, వడ్డీల సవరణ ద్వారా విలువను పెంచేందుకు చూసినా పెద్దగా ఫలితం ఉండటం లేదు. గడచిన ఇరవై సంవత్సరాల్లో సగటున ఏటా 3.2 శాతం పతనం అవుతున్నది. ట్రంప్ ఏలుబడి నాలుగేళ్ల కాలంలో 8-10 శాతం వరకు రూపాయి పతనం చెందవచ్చని ఎస్‌బిఐ పరిశోధన విశ్లేషణ తెలిపింది. కనీసం ఈ పతనాన్ని అయినా నరేంద్ర మోడీ నివారించగలరా? వందిమాగధుల భజనలతో కాలక్షేపం చేస్తారా? రోమ్ తగులబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తి మాదిరి ఉంటారా?

# ఆలయాలు సామూహిక జీవన నిలయాలు

రాష్ట్ర రాజకీయాలను మతోన్మాదం చుట్టూ తిప్పేందుకు గత రెండు సంవత్సరాలుగా వేగంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. గత ఎన్నికలకు ముందు నుండే విగ్రహాల ధ్వంసం, రథాల దహనం, దేవాలయాల కూల్చివేత సంఘటనలు అనేకం జరిగాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారంలో బిజెపి భాగస్వామ్యం కావడంతో ఈ ప్రయత్నాలు మరింత ముమ్మరం అయ్యాయి. తిరుపతి లడ్డూ వివాదం రాష్ట్రంలోనే కాక దేశంలోనూ, ప్రపంచంలోని భారతీయుల్లోనూ తీవ్ర చర్చకు దారితీసింది. లడ్డు కల్తీ గురించి జరిగిన వాదప్రతివాదనల్లో నుండే సనాతన ధర్మం, హిందూ ఆలయాల పరిరక్షణ లాంటి అంశాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లేవనెత్తారు. తానే హిందూ మత పరిరక్షకుడుగా వేషం వేయడమేకాక, ప్రాయశ్చితం పేరుతో కనకదుర్గమ్మ గుడి మెట్లను శుభ్రం చేయడం, తిరుమలకు కాలినడకన వెళ్లడం లాంటి వాటితో రాష్ట్రంలో మత రాజకీయాలను నడిపారు. తాను చేయాల్సిన పనులన్నీ కొత్త స్వాములు తలకెత్తుకున్నందుకు ఆనందిస్తున్న హిందూ మత సంస్థలు ఇందులో తాము వెనకబడకూడదనుకున్నాయేమో దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని జనవరి 5న విజయవాడలో భారీ ప్రదర్శన చేయడానికి సిద్ధమయ్యారు. ఇవన్నీ దేనికదే విడివిడిగా జరుగుతున్న సంఘటనలు అనుకుంటే పొరపాటు. వీటన్నింటి వెనుక వున్న శక్తులు, వారి దీర్ఘకాలిక లక్ష్య సాధనలో భాగంగానే ఇవి జరుగుతున్నాయి. తెలుగు ప్రజల జీవనంలో భాగమైన సమైక్యజీవన విధానాన్ని దెబ్బతీసి, మతం, దైవం చాటున మతోన్మాద భావాలను విస్తరింపచేసి రాష్ట్రంలో అధికారాన్ని కబ్జా చేయడం ఈ శక్తుల అంతిమ లక్ష్యం. అందులో ఒక ఎత్తుగడ దేవాలయాల స్వయంప్రతిపత్తి నినాదం. చట్టాల నుండి దేవాలయాలకు స్వయంప్రతిపత్తి కావాలట! చర్చి, మసీదుల్లో లేని ప్రభుత్వ జోక్యం దేవాలయాల్లో ఎందుకు? దేవాలయాకు వస్తున్న హిందువుల సొమ్ము ఎక్కడెక్కడో ఖర్చు పెట్టడమేమిటి? అంటూ ప్రజలను నమ్మించేందుకు వంచనతో కూడిన వాదనలు చేస్తున్నారు. వీరికి ఏలేవారి అండదండలు పుష్కలంగా వుండడంతో మీడియా, ఇతర మార్గాల్లో సులభంగా ప్రజల మెదళ్ళలోకి ఎక్కిస్తున్నారు. ఈ పన్నాగాన్ని నివారించకపోతే ఆంధ్రావని మరో మతోన్మాద నిలయంగా మారే ప్రమాదం ఉంది.

ఆలయమంటే సామూహిక సంఘ స్థలమని 1951లో కంచికామకోటి పీఠం పరమాచార్య శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతి ఒక ఇంటర్వ్యూలో వివరించారు. ఆయన మరింత వివరంగా చెబుతూ 'మన దేవాలయాలు ధ్యానం కోసం లేదా సామూహిక పూజల కోసం మాత్రమే కాదు. ఇల్లు, ఆహారం, వస్త్రాలు, ఆభరణాలు, సంగీతం, నృత్యం మొదలైన జీవిత విధానాలను సామూహికంగా నివేదించే స్థలమ'న్నారు. అందుకనే దేవాలయాలు సమిష్టి జీవన విధాన గుర్తులు. భారతదేశం అనాదిగా దేవాలయాల భూమిగా కీర్తించబడింది. మొత్తం సృష్టిని పరమాత్మ అవతారంగా భావించి, రోజువారీ జీవితంలో ఆత్మ (మనిషి) పడుతున్న బాధలు, ఎదుర్కొంటున్న కష్టాలను, సాధించాలనుకుంటున్న కోర్కెలను పరమాత్మ (శక్తి)కు చెప్పుకునే నిలయాలుగా దేవాలయాలను భక్తులు భావిస్తున్నారు. ఈ ఆలయాలు ప్రతి ఒక్కరినీ పవిత్రం చేస్తాయని, ఆ పరమాత్మ అన్ని జీవుల పట్ల అనంతమైన ప్రేమను, దయను కలిగి వుంటాడని విశ్వసిస్తున్న ప్రజలు ఆలయ విగ్రహాన్ని దర్శించడం, పూజలు చేయడం జరుగుతుంది.

అయితే గొప్ప తీర్థ క్షేత్రాలుగా వున్న ఆలయాలన్నీ ప్రకృతి సహజ సంపదగా ఉన్న నదులు, పర్వతాలు, అడవుల్లో ఉండడం ద్వారా మనిషికి, ప్రకృతికి వున్న జీవన సంబంధాన్ని చాటిచెబుతున్నాయి. జంతువుల నుండి వేరుపడిన మనిషి ప్రకృతిలో తనకంటే బలమైన గాలి, నీరు, నిప్పు, వెలుతురు, చీకటి ఇలా అనేకం తెలుసుకునే క్రమంలో వాటిని ఆదరించడం ప్రారంభించాడు. ప్రకృతి శక్తులను అతీత శక్తులుగా భావించి వీటిని అదుపులో తెచ్చుకోవడం కోసం మంత్రాలు, క్రతువులు, పూజలు చేశారు. తమ జీవనానికి వేట ప్రధాన ఆధారం కనుక తాము పూజించే శక్తిమూర్తులకు వేట ఆయుధాలను జత చేసి పూజించారు.

క్రమంగా రాజ్యాలు ఏర్పడడంతో ఘర్షణలు, యుద్ధాలు పెరిగాయి. ఆ క్రమంలో యుద్ధ ఆయుధాలను కలిగిన దేవతా విగ్రహాలు ఏర్పడ్డాయి. రాజులు తమ పాలన గుర్తుగా, యుద్ధ విజయ చిహ్నంగా భారీ ఆలయాలు నిర్మించారు. ఈ ఆలయాల్లో పూజలు, క్రతువులు నిర్వహించడానికి పౌరోహితులు, వారికి సేవలందించడానికి ఆయగాళ్ళు (పోషకులు), వీరందరిని పోషించడానికి మాన్యాలు (భూములు) అవసరం ఏర్పడింది. దేవాలయాలతోపాటు పూజా పద్ధతులు, మతాచారాలు, పండుగలు, ఉత్సవాల లాంటి సామూహిక జీవన వ్యవస్థ ఏర్పడింది. రాజుల పోషణతో నిర్వహించబడే దేవాలయాలు ప్రముఖ క్షేత్రాలుగా వర్ధిల్లాయి. సమాజం ఉమ్మడిగా సృష్టించిన అద్భుత పరిజ్ఞానంలో ఎక్కువ భాగం ఈ దేవాలయాల నిర్మాణంలో, రాజుల భవంతులు, కోటల నిర్మాణంలో ఉపయోగించ బడింది. క్రమంగా హిందూ మతంలో శైవులు, వైష్ణవుల లాంటి అనేక ఉపశాఖలు తమ ఆధిపత్యపోరు రాజుల మధ్య యుద్ధాలుగా, ఆ సందర్భంగా ఆలయాల నిర్మాణం, విధ్వంసం యథేచ్ఛగా సాగాయి. కీర్తిగాంచిన దేవాలయాలు సంపద నిలయాలుగా మారడంతో దండయాత్ర చేసినవారు ఇక్కడ నిల్వ వున్న బంగారు, వెండితో పాటు, విలువైన విగ్రహాలను దొంగలించుకు పోయేవారు. ఆ సందర్భంలో దేవాలయాలు, విగ్రహాల విధ్వంసమూ సాగింది.

బ్రిటీష్‌వారు వచ్చిన తర్వాత భూస్వామ్య రాజరికపు వ్యవస్థ బలహీన పడడంతో ఈ ఆలయాల నిర్వహణ ఎవరు చేయాలనే సమస్య వచ్చింది. 1820లో బ్రిటీష్ ప్రభుత్వం మద్రాసు ప్రెసిడెన్సీలోని వివిధ జిల్లాల్లోని కలెక్టర్లను వారి జిల్లాల్లోని మతపరమైన సంస్థల సంఖ్య మరియు వాటి స్థితిగతులపై నివేదించమని కోరినప్పుడు, ప్రెసిడెన్సీలోని ఇరవై జిల్లాల్లో లక్షకు పైగా దేవాలయాలు, ఛత్రాలు, గణితాలు వున్నట్లు, 3 జిల్లాల్లో దాదాపు 300 నుండి 400 వరకు ప్రధాన ఆలయాలు ఉన్నట్లు నివేదించబడిందని ప్రముఖ పరిశోధకులు శ్రీనివాస్ తన పరిశోధనా గ్రంథం 'హిందూ దేవాలయాలు, వాటి భావన, చరిత్ర, వారసత్వం'లో పేర్కొన్నారు. హిందూ దేవాలయాల నిర్వహణను బ్రిటీష్ ప్రభుత్వం చేపట్టి, చట్టాలను రూపొందించింది.

1833 నాటికి మద్రాసు ప్రెసిడెన్సీలో 7,600 దేవాలయాలను ఈ చట్టాల ద్వారా ప్రభుత్వం నేరుగా నిర్వహించింది. అప్పటి వరకు రాజుల స్వంత ఆస్తిగా వున్న దేవాలయాలు ఇలా ప్రభుత్వ చట్టాల పరిధిలోకి వచ్చాయి. స్వాతంత్ర్యానంతరం సహజంగానే దేవాలయ నిర్వహణ ప్రజాస్వామ్య ప్రభుత్వం చేపట్టింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25(1) మత స్వేచ్ఛను ఇస్తుంది. అలాగే ఆర్టికల్ 25(2) మత వ్యవహారాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకుని చట్టాలు చేసే లేదా మతపరమైన సంస్థలను నియంత్రించే విధానం గురించి చెబుతుంది. షెడ్యూల్ 7లోని జాబితా మూడులో 28వ భాగం 'కేంద్రం మరియు రాష్ట్ర శాసనసభలు రెండింటికి ధార్మిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలపై చట్టం చేయడానికి అధికారం ఇచ్చింది.

హిందూ మత, ధర్మాదాయ శాఖ (హెచ్‌ఆర్‌సిఇ) చట్టం (1959) ప్రకారం పూజ పద్ధతులు, సాంప్రదాయాల్లో జోక్యం కాకుండా దేవాలయ ఆర్థిక నిర్వహణ, ఆలయ ఆస్తుల నిర్వహణ, నిధుల వినియోగంలో ప్రభుత్వాలు జోక్యం చేసుకునే వీలు కల్పించబడింది. 1960లో ఏర్పడిన హిందూ రెలిజియస్ ఎండోమెంట్స్ కమిషన్ ఆలయాల నిర్వహణలో అక్రమాలు, అవినీతి లేకుండా చూడడానికి, అవి అలౌకిక, రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించకుండా వుండడానికి ప్రభుత్వ నియంత్రణ తప్పనిసరి అని ఈ కమిషన్ భావించింది. అప్పటివరకు మతం పేరుతో సమాజంలో బలులు, మూఢవిశ్వాసాలు, కులం పేరుతో కుల వివక్ష లాంటి అనాగరిక చర్యలను నియంత్రించి దేవాలయాల ప్రారంభం నాడు వున్న స్ఫూర్తికి అనుగుణంగా వాటిని సామూహిక ప్రజా నిలయాలుగా మార్చాలని రాజ్యాంగ నిపుణులు భావించారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, ఒడిస్సా రాష్ట్ర ప్రభుత్వాలు ఆలయాల నిర్వహణను పర్యవేక్షించేందుకు అనుమతించే 1959 నాటి చట్టానికి అనుగుణంగా రాష్ట్ర చట్టాలు రూపొందించుకున్నాయి. వీటి ఆధారంగా ఆలయ ధర్మకర్తలు, కార్యనిర్వాహక అధికారులు, ఇతర పాలనా సిబ్బందిని ప్రభుత్వాలు నియమిస్తాయి.

ఆలయాల నిర్వహణలో ప్రభుత్వ జోక్యం వుండకూడదని విమర్శించేవారు ప్రధానంగా ఆలయ ఆదాయం, వాటి ఖర్చు తీరుపై వివాదం చేస్తున్నారు. దేవాలయాల ఆదాయాన్ని ఇతర కార్యకలాపాలకు మళ్లిస్తున్నారని, వాటికి స్వయంప్రతిపత్తి ఇవ్వాలని కోర్టులను ఆశ్రయించారు. 1954లో షిరూర్ మఠం కేసు మొదలుకొని ఇటీవల వరకు ఆలయ నిర్వహణలోని లౌకిక అంశాలను పరిరక్షించడానికి ప్రభుత్వాలు జోక్యం చేసుకోవచ్చని, పూర్తిగా మతపరమైన విషయాల్లో జోక్యం చేసుకోవద్దని అనేక కేసుల్లో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పులు ఇచ్చింది. దేవాలయాలు సామూహిక ప్రజా నిలయాలు కనుకే వీటి నిధులలో కొంత భాగాన్ని విద్య, ఆరోగ్య, సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయడానికి చట్టాలు అనుమతించాయి. అలాగే దేవాలయాలు సమాజంలోని అన్ని వర్గాలకు సేవలందించేలా ఏ ఒక్కరికో, కొందరికో ఈ ఆదాయాల మీద ఆధిపత్యం వుండకూడదనే భావనతోనే ప్రభుత్వ జోక్యం అవసరమైంది. అగ్ర కులాలు, నిమ్న కులాలనే కుల ఆధిపత్యాన్ని దేవాలయాల్లో అరికట్టేందుకు, దేవాలయాలు సమాజంలోని బహుళత్వాన్ని, సామాజిక సామరస్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వ జోక్యం తప్పనిసరి. ఆలయాల అర్చకుల నియమాకంలో కులానికి ఎలాంటి పాత్ర ఉండదని, ఆ వ్యక్తి ఆలయానికి సంబంధించిన ఆగమ సూత్రాలపై ప్రావీణ్యం కలిగి ఉండాలని మద్రాసు హైకోర్టు ఇటీవల తీర్పునిచ్చింది. కేరళ వామపక్ష ప్రభుత్వం పూజ ప్రావీణ్య పద్ధతుల నైపుణ్యం ఆధారంగా దళితులు, వెనుకబడిన కులాల వారిని పూజారులుగా నియమించింది.

మసీదులు, చర్చిలు ఒక పరిమిత ప్రాంతంలో నివాసం వుండే వారు ఏర్పాటు చేసుకునే ప్రార్థనా మందిరాలు. వీటిని ప్రభుత్వ రిజిస్టర్ ద్వారా చట్టబద్ధంగా ఏర్పాటు చేసుకోవాలని చట్టాలు వున్నాయి. వీటి నిర్వహణ రాజ్య నియమ నిబంధనలకు లోబడే వుండాలి. వీటిల్లో వచ్చే ఆదాయ, ఇతర నిర్వహణ సమస్యలను న్యాయ చట్టాల ప్రకారమే ప్రభుత్వాలు, న్యాయస్థానాలు పరిష్కరిస్తున్నాయి. వీటిని మరింత ప్రజాస్వామ్యయుతంగా నడపడానికి ఈ చట్టాల్లో, నియమ నిబంధనల్లో మార్పులు రావాలని కోరడం వేరు, ఆలయాల స్వయంప్రతిపత్తి పేరుతో తరాల నాటి భూస్వామ్య రాజరిక, బ్రాహ్మణీయ వ్యవస్థ తిరిగి కావాలనడం వేరు. ఇప్పుడు ఆలయాల స్వయంప్రతిపత్తి కోరుతున్న సంస్థలు నాటి పాత రాజరిక వ్యవస్థను పునరుద్ధరించాలని, మనువాద సిద్ధాంత ఆధారంగా చాతుర్వర్ణ వ్యవస్థ వుండాలని కోరుకునే పాత తరం ప్రతినిధులు. వీరు చేసే ఈ తిరోగామి మార్గం వైపు సమాజం వెళ్లకుండా నిరోధించడం ప్రతి భారతీయుడి కర్తవ్యం.

# అమ్మవారి సన్నిధిలో ప్రజాజ్వాల క్యాలెండర్ ఆవిష్కరణ..

- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినప్రజాజ్వాల ఎడిటర్ మాదగారి సుగ్రీవుడు ముదిరాజ్ దంపతులు...
- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాజ్వాల కథనాలు..
- ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న ప్రజాజ్వాల దినపత్రిక.. - ప్రజాదారణ పొందిన ప్రజాజ్వాల పత్రికకు పలువురి ప్రశంసలు..






**సత్యమేవ జయతే, కుత్బుల్లాపూర్ ప్రతినిధి :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రజాజ్వాల దినపత్రిక యాజమాన్యం రూపొందించిన 2005 నూతన సంవత్సర (క్యాలెండర్) కాలమానాన్ని మెదక్ జిల్లా, కౌడిపల్లి మండలం, తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం ప్రజాజ్వాల ఎడిటర్ మాదగారి సుగ్రీవుడు ముదిరాజ్ దంపతులు అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు,ఈవో అసిస్టెంట్ వెంకటరెడ్డి, స్థానిక విలేఖరి చంద్రం సుభాష్ గౌడ్, భక్తుల సమక్షంలో ఘనంగా ప్రజాజ్వాల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాల్గొన్న పలువురు మాట్లాడుతూ.. శ్రీ తునికి నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజాజ్వాల దినపత్రికకు ఉండాలని ఆకాంక్షించారు.
ప్రజా సమస్యలపై నిత్య నూతన కథనాలతో వెలువడుతున్న ఏకైక దినపత్రికగా ప్రజాదరణ పొందుతుందని కొనియాడారు. అనంతరం ఎడిటర్ సుగ్రీవ్ మాట్లాడుతూ.. సమసమాజ స్థాపనలో మీడియా రంగం కీలకపాత్ర పోసిస్తుందని భావించి, పాత్రికేయ వృత్తిలో చేరి, ప్రజా శ్రేయస్సుకోరి ప్రజాజ్వాల దినపత్రికను ప్రజల్లోకితీసుకురావడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అక్షరాన్నే ఆయుధంగా మలుచి సమాజంలో జరుగుతున్న అవినీతి - అక్రమాలను, నేరాలు- ఘోరాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ, అనతికాలంలోనే కోట్లాది తెలుగు ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటూ నేడు నూతన సంవత్సరం సందర్భంగా క్యాలెండర్ ను ఆవిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందని కొనియాడారు.
ప్రజాజ్వాల దినపత్రికను ఆదరించి అభిమానిస్తున్న వారందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపుతూ, తమ పత్రికను ప్రతి నిత్యం ప్రోత్సహిస్తున్న ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు మరియు ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రజాజ్వాల ఎడిటర్ సుగ్రీవుడు దంపతులను ఆలయ పూజారులు రాజేష్, విగ్నేష్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, పూజారులు సిబ్బంది రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర108 ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లకావత్ బాలాజీ నాయక్,



**సత్యమేవ జయతే-హైదరాబాద్ :** 02.01.2025. గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర 108 ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు. బాలాజీ మరి ఉద్యోగుల అద్వర్యం లో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 108 ఉద్యోగుల వేతనాలు పెంపు అంశం మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా దీనిపై సానుకూలంగా స్పందించి ఉద్యోగులతో మరియు అధికారులతో ఒక మీటింగ్ ఏర్పాటు చేసి శాలరీలు పెంచుదాం అని హామీ ఇవ్వడం జరిగింది . ఈరోజు కలిసిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయినపల్లి దేవేందర్ రావు, నల్గొండ జిల్లా అధ్యక్షులు వెలుగు సత్యనారాయణ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రాజేందర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రవీందర్, ఉద్యోగులు గాలిబ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేడే భారతీయ తొలి ఉపాధ్యాయురాలు

# వీరనారి సావిత్రిబాయి పూలే జయంతి



**సత్యమేవ జయతే -ఖమ్మం :** వీరనారి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వీర నారిమణుల కార్యాలయం ఆవరణ. కిమ్స్ హాస్పిటల్ పక్కన జనవరి 3, తేదీన 2025 ఉదయం 10 గంటల 30 నిమిషాలకు కలదని ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.
సందర్భంగా ఈసమావేశంలో వీరనారీమణుల ఆశయ సాధన సమితి వీర నారీ మాత సావిత్రీబాయిపూలే ఆశయ సాధన సమితి అధ్యక్షురాలు భూక్యాఉపేంద్రబాయి, సమావేశాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ రేపు జరగబోయే సావిత్రిబాయి పూలే జయంతి సభను జయప్రదం చేయాలని ఈ సమావేశంలో ఆమె విజ్ఞప్తి చేశారు .కార్యకర్తలు బహుజన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ జయంతిని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే, నిజమైన భారతీయ స్త్రీ తత్వానికి ప్రతీక. ఆమె కేవలం సంఘ సంస్కర్త. రచయిత్రి మాత్రమే కాదూ. ఆమె భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయుల్లో ఒకరు. స్త్రీ సాధికారత, అసమానతలకు విద్య ఒక్కటే పరిష్కారం అని నమ్మిన దార్శనికురాలు ఆమె. సావిత్రిబాయి పూలే 1831 లో జనవరి 3వ తేదీన మహారాష్ట్ర రాష్ట్రంలోని సతారా జిల్లాలో గల నయాగావ్ గ్రామంలో జన్మించారు. ఆధునిక భారతేదశ చరిత్రలో రాజ్యాంగ నిర్మాత డా బి.ఆర్. అంబేద్కర్, బహుజన రాజ్య స్థాపన ఉ ద్యమకారుడు కాన్షీరాం వంటి ఎందరో చరిత్ర సృష్టించిన చరిత్రాత్మక వ్యక్తులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన జ్యోతి బాపూలే (భర్త)తో కలిసి, కులమతాలకు అతీతంగా నిమ్మ వర్గాల అభివృద్ధి, అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం ఒనర్చిన సావిత్రిబాయి పూలే చరితార్థురాలు. అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు భూక్య జ్యోతి కార్యదర్శి కె.స్పందనతదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పద్మశాలి మహిళా విభాగం క్యాలెండర్ను ఆవిష్కరించిన సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సత్యమేవ జయతే- సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా ప్రాంత పద్మశాలి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్ ను, మహిళ విభాగం క్యాలెండర్ ను సంగారెడ్డి నియోజవర్గ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రాజంపేటలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి రాష్ట్ర పద్మశాలి అధ్యక్షులు మురళీ ,మహిళా విభాగం అధ్యక్షురాలు రూప హాజరయ్యారు. అనంతరం జిల్లా ప్రాంత పద్మశాలి నూతన కార్యవర్గానికి నియామక పత్రాలను ఎమ్మెల్యే చేతల మీదుగా అందజేశారు.అనంతరం ఈ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.మీరే అభ్యర్థులమని నా గెలుపుకు కృషి నా ప్రతి ఒక్కరికీ శిరస్సువంచి పాదాభివందనం ...పద్మశాలి సంఘం నేతల సమస్యలను కొట్లాడైన సాధించుకుందాం... మీరు అందరూ నాకు సహకరించాలి ... కలిసి ఉంటే నిలిచి ఉంటాం...విడిపోతే పడిపోతాం.. కొలిసిపోతే బలసిపోతం... ఆ నానుడి దృష్టిలో ఉంచుకొని ముందడుగు వేయాలి...మీకు అండగా ఉంటా... పద్మశాలి సంఘం నేతల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డిని కలిస్తా... కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం నేతలు మహిళలు పాల్గొన్నారు.

## పలువురికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు..



**సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల :** ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఇటిక్యాల మండల పరిధిలోని శివనాంపల్లి గ్రామానికి చెందిన పెద్ద నరసింహులు గారికి సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.18,000/- రూపాయల చెక్కులను అందించిన ఎమ్మెల్యే విజయుడు ఇటిక్యాల కేంద్రానికి చెందిన హుస్సేన్ గారికి సిఎంఆర్ఎఫ్ ద్వారా 57,000/- రూపాయలు ఇటిక్యాల మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామానికి చెందిన వినయ్ కుమార్ గారికి సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.29,000/- రూపాయల చెక్కులను అందించిన ఎమ్మెల్యే విజయుడు ఈ కార్యక్రమంలో..

## కేశపూర్ నాగోబా ఆలయ జాతర ఏర్పాట్లు పరిశీలించిన అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షీషా





**సత్యమేవ జయతే- అదిలాబాద్ :** గురువారం అదిలాబాద్ జిల్లాలోని కేశ్లాపూర్ నాగోబా ఆలయా జాతర ఏర్పాత్లను పరిశీలించి న జిల్లా కలెక్టర్ రాజార్షీషా అనంతరం కేశపూర్ నాగోబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అదిలాబాద్ జిల్లా ప్రజలు బాగుండాలని ఆయన అన్నారు ఈ జాతరలో ఎలాంటి అవాంఛనీయ జరగకూడదని పోలీస్ వ్యవస్థ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, అదనపు ఎస్పీ కాజల్ తదితరులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ను ఆవిష్కరించిన సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సత్యమేవ జయతే- సంగారెడ్డి :** సంగారెడ్డి ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో స్థానిక బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మహా న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ సిడిసి చేర్మేన్ బుచ్చి రెడ్డి, చేర్యాల ప్రభాకర్,జర్నలిస్టు సంఘాల నాయకులు గిరి సౌత్ ఇండియా టైమ్స్ స్టాఫ్ స్టాఫ్ రిపోటర్ సంగారెడ్డి, సాయి మెట్రో న్యూస్ స్టాఫ్ రిపోటర్ , వీరేందర్ గౌడ్ మహా న్యూస్ నియోజక వర్గ రిపోటర్ రాజేష్, సిటి ఛానెల్ వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల నూతన సంవత్సర 2025 క్యాలెండర్



**సత్యమేవ జయతే - హైదరాబాద్ :** ఆంగ్ల నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ఈరోజు జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు హైదరాబాద్లోని ఆయన కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా క్యాలెండర్ను సేవాసమితి నాయకులు రూపొందించడం జరిగింది ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పంబాల దుర్గాప్రసాద్, సేవా సమితి నాయకులు జల్ల సురేష్, గంట్లా సురేష్, మన్నె యాదగిరి, వెంకటేశ్వర్లు, వనపర్తి జిల్లా అధ్యక్షులు అఖిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సాకి ఆనంద్



**సత్యమేవ జయతే -సిద్దిపేట :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి గారికి సిద్దిపేట కాంగ్రెస్ కౌన్సిలర్ సాకి ఆనంద్ హైదరాబాదులో ముఖ్యమంత్రి నివాసంలో ఆయనను కలిసి స్వయంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట కాంగ్రెస్ కౌన్సిలర్ సాకి ఆనంద్ నుంచి సీఎం అభినందించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సుజించారు.

> నీతికీ - నిజాయితీకీ మారుపేరు... సత్యానికీ - ధర్మానికీ మరో పేరు... అదే మన ఈ సత్యమేవ జయతే దినపత్రిక అసలు పేరు. మన కలం -మన గళం అదే మన సత్యమేవ జయతే బలం. అవినీతి అన్యాయాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతూ... ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలబడుతూ... సామాన్యుడి ప్రశ్నించే గొంతుగా వినబడుతూ... నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ... అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా నిలబడుతూ.. నిరంతరం మన ఈ సత్యమేవ జయతే దినపత్రిక ప్రయత్నం - నిరంతర ప్రయాణం.


# గాలి పటం మాంజా దారం తగిలి తెగిన గొంతు

- టు విల్లర్ వాహనదారులారా గాలిపటాల మాంజాతో జరభద్రం.



**సత్యమేవ జయతే-భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం గుర్రాయి గూడెం గ్రామానికి చెందిన ఏరువా కృష్ణారావు భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం పట్టణంలో ఉన్న హెరిటేజ్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో విధులు ముగించుకుని తిరిగి బైక్ పై ఇంటికి వెళుతుండగా రామవరం సమీపంలో కొందరు వ్యక్తులు జాతీయ రహదారిపై గాలి పటం ఎగరవేయడం ఆ దారం గొంతుకు తగిలి కోసుకుపోయింది మెడకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు గుర్తించి ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తున్నారు ...

## నేడు సంగారెడ్డి పట్టణంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సత్యమేవ జయతే- కొండాపూర్ :** శుక్రవారం నాడు సంగారెడ్డి పట్టణంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గ ప్రారంభోత్సవంలో పాల్గొంటారని కావున బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు అందరూ భారీ ఎత్తున ఉదయం 9 గంటల 30 నిమిషాలకు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రావాలని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కొండాపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మ్యాకం విట్టల్ కోరారు.


## నూతన సంవత్సరంలో అధికారులు పెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

- ప్రభుత్వ పథకాలు పటిష్టంగా అమలు చేయాలి.
- నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి.
- రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తేవాలి.





**సత్యమేవ జయతే-సంగారెడ్డి, జనవరి 02-01-25 :** నూతన సంవత్సరం 2025 లో జిల్లా అధికారులు, ఉద్యోగులు పెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి కలెక్టర్ వద్ద కు వచ్చిన అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. గత సంవత్సరం కంటే అధికారులు మెరుగ్గా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకి అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తెచ్చేలా అధికారులు పనిచేయాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా స్థాయి వివిధ శాఖ ల అధికారులు, ఆర్డీవోలు, తాసిల్దారులు, టి ఎన్ జి ఓ నాయకులు, తదితరులు ఉన్నారు.




పారాలింపిక్స్‌లో భారత్ తరపున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి గారు విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024 కు ఎంపిక కావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా 1 కోటి రూపాయలు, కోచ్ నాగపురి రమేష్ గారికి రూ. 10 లక్షల నగదు బహుమతిని గతంలోనే అందజేశారు. అదే సమయంలో దీప్తి గారికి గ్రూప్-2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. అలాగే, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేష్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (ప్యారా అథ్లెటిక్స్), మను బాకర్ (షూటింగ్)లకు ముఖ్యమంత్రి గారు అభినందనలు తెలియజేశారు. 2024 లో వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లకు ముఖ్యమంత్రి గారు అభినందనలు తెలియజేశారు.

## "యువ సంగం" కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ "



**సత్యమేవ జయతే -హైదరాబాద్ :** "యువ సంగం" కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ (ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ కింద భారత ప్రభుత్వం యొక్క చొరవ)కు హాజరయ్యారు, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హమీర్‌పూర్, హిమాచల్ ప్రదేశ్ విద్యార్థులు మరియు బృంద సభ్యులతో రాజ్ భవన్ హైదరాబాద్‌లో సంభాషించారు.

# నేడు సంగారెడ్డి పట్టణంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

- ఈ కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనులను ప్రారంభించనున్నరాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి
- కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి.
- యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మనవి.



**సత్యమేవ జయతే -సంగారెడ్డి :** సంగారెడ్డి పట్టణంలో నేడు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉదయం 9 గంటలకు మంజీర హాస్పిటల్ దెగ్గర అమృత్ పథకం ద్వారా 40 కోట్లతో వాటర్ ట్యాంక్ లు కొత్త పైపులు మరియు కొత్త సంపులు నిర్మాణం మరియు బైపాస్ ఎం ఎం గార్డెన్స్ ముందు కొత్తగా కట్టిన దుకాణ సముదాయాలు మరియు ఎంపీడీఓ ఆఫీస్ లో మోడల్ ఇందిరమ్మ ఇల్లు పనులు ప్రారంభోత్సవానికి జిల్లా మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహా గారు టిజీఐఐసీ చైర్మన్ శ్రీమతి నిర్మలా జగ్గారెడ్డి పాల్గొని వారు ప్రారంభిస్తారనికావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ఉదయం 9 గంటల వరకు మంజీరా హెూస్పెటల్ వద్ద పార్క్ వద్దకు రాగలరు అక్కడి నుండి పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి గారి పర్యటన లో పాల్గొనవలసిందిగా సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మరియు యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కోరారు.

# కొత్త సినిమాల బెనిఫిట్ షోలను రద్దు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు..!!

**సత్యమేవ జయతే :** ఇటీవల కాలంలో కొత్త సినిమాలు విడుదల సందర్భంగా నిర్మాతలు బెనిఫిట్ షోల ద్వారాప్రజల నుంచి విచ్చల విడిగా డబ్బు కొల్ల గొడుతున్న విషయం అందరికీ విదితమే - నిర్మాతల ఈ అడ్డగోలు దోపిడీకి అడ్డు కట్ట వేసిన తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత మైన నిర్ణయం ఎంతైనా హర్షించ దగినది. ఒకనాడు సినిమా హాల్ బైట, అసలు రేటు కంటే ఎక్కువ ధరకు టికెట్లు అమ్మే వాళ్లను, బ్లాక్ టికెట్లు అమ్మిన నేరం కింద పోలీసులు అరెస్టు చేసే వాళ్లు - ఈనాడు నిర్మాతలు పబ్లిక్ గా, ఏ అదురు..బెదురూ లేకుండా దర్జాగా చాలా ఎక్కువ రేట్లకు బ్లాక్ టికెట్స్ అమ్ముకోవడానికి, ప్రభుత్వాలు అనుమతు లివ్వటం ఎంత మాత్రం సమర్ధనీయం కాదు.


ఎవరైనా ఉదార స్వభావులైన నిర్మాతలు బెనిఫిట్ షోల ద్వారా వచ్చే సొమ్మును, ప్రజల అవసరాల కోసం,అవసరార్ధులకోసం వినియోగించ డానికి పూనుకుంటే, అటువంటి ప్రజా ప్రయోజన కార్యాన్ని ఎవరూ ఆక్షేపించరు. అటువంటి సేవా కార్యక్రమాన్ని మేము కూడా సమర్ధిస్తాము.

సినిమా అనేది ప్రజల ఆలోచనలను మంచి వైపు గానీ,చెడు వైపు గానీ మళ్లించే ఒక శక్తి వంతమైన ఆయుధం. ఆ శక్తి వంతమైన ఆయుధం ఈనాడు ప్రజలను,ముఖ్యంగా యువతను చెడు వైపు మళ్ళే లా చేయటం చాలా అవాంఛనీయం.

నేడు నూటికో కోటికో ఒకటి అర తప్ప, మిగిలిన అన్ని సినిమాలు సమాజం పట్ల ఏ మాత్రం బాధ్య త లేకుండా, తమ మితి మీరిన స్వార్ధమే పరమావ ధిగా రావటం ఎంతైనా శోచనీయం.

ఒకనాడు సినీ నిర్మాతలు, దర్శకులు, హీరోలుకూడా సినిమాను కేవలం లాభాలను ఆర్జించే వ్యాపార వస్తువుగా మాత్రమే చూడలేదు. కుటుంబ సంబంధాలు, అనుబంధాలు - ఆత్మీయతలు, నైతిక విలువలు, అహింస, క్షమ, దయ, మానసిక పరివర్తన, పరోపకారం, మానవీయ భావనలు, దేశభక్తి, సంఘ సమైక్యత, మత సామరస్యం వంటి అనేక గొప్పవిషయాలను ప్రతిభావంతంగా సినిమాల్లో చిత్రీకరించటం తమ బాధ్యతగా భావించే వాళ్లు, నేటి నిర్మాతలు, దర్శకులు, హీరోలు అలనాటి సినిమా రంగం పాటించిన నీతిని, విలువలను, సమాజ క్షేమాన్ని అన్నిటిని ధ్వంసం చేయటమే పనిగా పెట్టుకుని, సినిమాలను రూపొందిస్తున్నారు.

రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు మా విజ్ఞప్తి.



1) సినిమాల్లో తీవ్రమైన హింస, అశ్లీలత, పచ్చి బూతు పాటలు,మాటలు, అంధ విశ్వాసాలు నివారించేందుకు సెన్సార్ బోర్డు సభ్యులకు సరైన మార్గ దర్శకం చేయాలి.

2) సెన్సార్ బోర్డు సభ్యులుగా ఎలాంటి వత్తిళ్ళకు లొంగని సామాజిక బాధ్యత గల మేధావులను, వివిధ ప్రగతిశీల సాంస్కృతిక ఉద్యమ కారులను, వివిధ సేవారంగ ప్రముఖులను నియమించాలి.

3) హీరోలు చట్ట విరుద్ధమైన, నేర స్వభావంతో సాగే కథాంశాలతో వచ్చే సినిమాలకు సెన్సార్ బోర్డు వారు ఎంత మాత్రం అనుమతి ఇవ్వ కూడదు.

4) తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణ యాన్ని ఆదర్శంగా తీసుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా బెన్ఫిట్ షోలను రద్దు చేయాలి.

ఈ ప్రకటన విడుదల చేసిన వారు...

1) రేకా కృష్ణార్జునరావు, కన్వీనర్: మానవ వికాస మండలి.
2) డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు, ఎస్.టీ.ఈ.పి సంస్థాపకులు.
3) సి. భాస్కరరావు, ఆల్ ఇండియా ప్రెసిడెంట్:ఓ.పి.డీ.ఆర్.
4) రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, అరసం రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్.
5) డాక్టర్ అబ్దుల్ నూర్ బాషా, రిట్కెర్డ్ ప్రిన్సి పాల్ అను.
6) మేళం భాగ్యారావు, జాతీయ ప్రధాన కార్యదర్శి: దళిత బహుజన ఫ్రంట్.
7) రేకా చంద్ర శేఖరరావు, కార్యకర్త: లాల్ - నీల్ మైత్రి వేదిక.
8) ఈదర గోపీ చంద్, రాష్ట్ర అధ్యక్షులు: అశ్లీలతా ప్రతిఘటనా వేదిక.
9) కే.కుమార్ రెడ్డి, కన్వీనర్: ప్రజా వేదిక.
10) గోలి మధు, కన్వీనర్: చైతన్య సాహితీ వేదిక.
11)బొజ్జా భిక్షమయ్య, సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకులు.
12) పాటి బండ్ల కోటేశ్వరరావు, అడ్వకేట్.
13) చెముకుల సుధాకర్, సామాజిక ఆంధ్ర మహాసభ.
14) డాక్టర్ చిలువూరు నాగేశ్వరరావు, అసోసియేట్ ప్రొఫెసర్.
15) ఆకురాతి సతీష్, సామాజిక కార్యకర్త.
16) మార్పు శరత్, మానవ హక్కుల వేదిక.
17) విశ్వనాథ్ గోవిఅంస, అధ్యక్షులు: మహా జ్ఞాన సమాజం(యం.జే.ఎస్ ).
18) కంచర్ల కాశయ్య, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి నాయకులు.
19) కూరపాటి సాంబశివరావు, సోషల్ యాక్టివిస్ట్.
20) పొట్లాబత్తుని లక్ష్మణరావు, కన్వీనర్ : విశ్వశాంతి కళా పరిషత్.
21.ఎ.రజాహుస్సేన్, కవి, సాహితీ విమర్శకులు.
22) బండారి లక్ష్మయ్య, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి (కే.ఎ.ఎన్.పి.ఎస్)
23) లోకం భాస్కరరావు, అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం (ఎ.ఐ.ఎ.ఆర్.ఎల్.ఎ)
24) దండి వెంకట్, తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు: బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ (బీ.ఎల్.టీ.యు)
25) డాక్టర్ వై వి ప్రసాద్. ప్రముఖ సైకాలజిస్ట్.
26) దొడ్డక బ్రహ్మానందరావు, అడ్వకేట్.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుచున్న నాటకాలను, అరికట్టాలి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల నేతలు


ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాలు నేతలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుకున్నా వర్గీకరణ, ఏక సభ్య కమిటీని రద్దు చేయించాలి. ముందుగా కుల గణన జరిపించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల నేతలు, విద్య వంతులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు డిమాండ్ చేయాలి.
నరేంద్ర మోడి కి తొత్తు గా మారి, ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గం ప్రజలను అనచివేయడాని కై వ్యూహాత్మక పథకం వేసి, వర్గీకరణ సమస్యను సృష్టించడం జరిగింది. 30 సంవత్సరాలైనా పరిష్కారం చేయకుండా కాలయాపన చేయడం జరుగుతుంది. దీనికి కారణం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజల కు రాజకీయ రాజ్య ధికారం రాకుండా చేయడానికే వేసిన వల నేటి చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోడి గారి మాటల్లో నిగూఢమై అర్థాలు పసిగట్టలేని స్థితి కి మనల్ని తీసుకెళ్లడానికి వైనాన్ని మళ్ళింపులు, పథకాలు, ఎస్సీ ఇండ్లలో వెల్లడం పలకరించడం జరుగుతుందన్నది. బాపన, కమ్మ, రెడ్డి కులాలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజల కు ఎలాంటి ప్రయోజనాల చేయరు. కేవలం వారి సామాజిక వర్గం ఆర్థికంగా ఎదగడానికి, ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గం ప్రజలకు పథకాలు అంటూ పథకాలు వేసి, ప్రజల సొమ్ము అంతా దోచుకోవడం దాచుకోవడానికి మాత్రమే పణ్నాగాలు వేస్తూ, ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గం ప్రజలను మోసం చేస్తున్నారు.
ఈ బుడ్డ కులాల వ్యూహాలను ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు గ్రహించాలి.
జనవాసంలో నేను
జనం మాటతో నేను
జన క్షేమం లో నేను
మీ శ్రేయోభిలాషి
అడ్వకేట్ కోరి చంద్రశేఖర్

## నర్సారెడ్డి భూపతిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు...



**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్ ప్రతినిధి:** నూతన సంవత్సరం సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన నియోజకవర్గ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు.

# ఆంధ్రజ్యోతి.. వాసవి మా ఇల్లు ఆద్వర్యంలో సెయింట్ ఆంథోనీ పాఠశాలలో ముగ్గుల పోటీలు.



**సత్యమేవ జయతే- సంగారెడ్డి :** ఆంధ్రజ్యోతి..వాసవి మా ఇల్లు ఆద్వర్యంలో జనవరి 5 వ తేదీ ఆదివారం న రంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ లోని సెయింట్ ఆంథోనీ పాఠశాలలో ముగ్గుల పోటీలు ఉన్నాయి..ఆసక్తి ఉన్న వారు ఆదివారం ఉదయం 10 గంటలకు హాజరై ముగ్గుల పోటీల్లో పాల్గొనగలరు.

- మొదటి బహుమతి రూ. 6000
- రెండవ బహుమతి రూ. 4000
- మూడవ బహుమతి రూ. 3000 లు కలవు.
- అలాగే కన్సోలేషన్ బహుమతులు కూడా కలవు.
- కావున ఆసక్తి కలిగిన మహిళలు ఈ పోటీల్లో పాల్గొనగలరు.

# యుద్ధమా? రాజీయా



యుద్ధరంగంలో యుక్రెయిన్ వెనకబడుతోంది. మూడేళ్ల యుద్ధం తర్వాత యుక్రెయిన్ సైనికుల్లో చాలామంది అలసిపోయి కనిపిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యుక్రెయిన్ మరో ఏడాది యుద్ధాన్ని కొనసాగించగలదా అనేది పెద్ద ప్రశ్న. తూర్పు యుక్రెయిన్‌లో ముందుకెళ్తున్న రష్యా బలగాలకు వ్యతిరేకంగా యుక్రెయిన్ ఆర్మీ ఇప్పటికీ పోరాడుతోంది. అయితే రష్యా బలగాలు కురఖోవ్‌ను చుట్టుముట్టి ఉన్నాయి. గత కొన్ని వారాల్లో అక్కడ తీవ్రమైన యుద్ధం జరిగింది. కురఖోవ్ ముట్టడిని విచ్ఛిన్నం చేయడానికి యుక్రెయిన్ మోర్టార్ బ్లాక్ ప్యాక్ ప్రయత్నిస్తోంది. కానీ రష్యా బలగాలు మూడు వైపుల నుంచి ముందుకు సాగుతున్నాయి. ఒక సురక్షితమైన ప్రాంతంలో మేం ఈ యూనిట్‌ను కలుసుకున్నాం. వారు యుద్ధంలో పాల్గొని వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు. వాళ్లంతా మామూలు సైనికులు కాదు.. వారిలో షెఫ్, మెకానిక్, వెబ్ డెవలపర్, ఆర్టిస్ట్ వంటివారంతా ఉన్నారు.

సంప్రదాయేతర అభిప్రాయాలు కలిగిన స్నేహితుల సమూహం అది. తమ ఇష్టప్రకారమే వారు పోరాటంలో చేరారు. వారి కమాండర్... 31 ఏళ్ల సెర్ట్... రష్యా ఆక్రమణ ప్రారంభమైన వెంటనే ఆయన యుక్రెయిన్ ఆర్మీలో చేరారు. యుద్ధం మొదలైన కొత్తలో.. మూడేళ్లలో ముగిసిపోతుందని తాము మొదట్లో అనుకున్నామని సెర్ట్ చెప్పారు. ఇప్పుడు యుద్ధం వచ్చే పదేళ్ల పాటు కొనసాగుతుందనేదానికి తాను మానసికంగా సిద్ధమవుతున్నానని సెర్ట్ అంటున్నారు. యుక్రెయిన్ యుద్ధాన్ని ముగించాలని డోనల్డ్ ట్రంప్ అనుకుంటున్నారు. యుక్రెయిన్ అధ్యక్షుడు జెలియన్‌స్కీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇద్దరూ చర్చలకు సిద్ధమనే సంకేతాలిచ్చారు. అయితే అమల్లోకి వచ్చే ఒప్పందం కుదుర్చుకోవడం కష్టంగా కనిపిస్తోంది. సంప్రదింపులు గురించి మాత్రమే ఇప్పుడు మాట్లాడుతున్నారు. స్కూటర్ బాంబ్ పేలి రష్యా రసాయన ఆయుధ విభాగాధిపతి మృతి.. యుక్రెయిన్ పనే అని అనుమానం ట్రంప్ లక్ష్యాలను సెర్ట్ వ్యతిరేకించడం లేదు. డోనల్డ్ ట్రంప్ అనుకున్నది చేయడానికి ప్రయత్నించే వ్యక్తి అని, ఆయన యుద్ధాన్ని ముగించడానికి ప్రయత్నిస్తారని సెర్ట్ అంటున్నారు. అయితే ఎలాంటి ఒప్పందాల వల్లయినా తలెత్తే పరిణామాలపై కమాండర్ సెర్ట్ కూడా ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తాను వాస్తవికవాదినని నమ్మే ఆయన యుక్రెయిన్‌కు న్యాయం జరగదని భావిస్తున్నారు. "తమ ఇళ్లు రాకెట్లు, షెల్లింగులతో ధ్వంసమైపోయాయన్న వాస్తవాన్ని యుక్రెయిన్ ప్రజలు అంగీకరించాలి. తమకు ఇష్టమైనవారు మరణించారు. వీటన్నింటినీ అంగీకరించడం చాలా కష్టమైన విషయం" అని కమాండర్ సెర్ట్ అన్నారు. సంప్రదింపులా.. పోరాటం కొనసాగించడమా అన్న ప్రశ్నకు తాము యుద్ధం కొనసాగిస్తామని సెర్ట్ సమాధానమిచ్చారు. మోర్టార్ యూనిట్‌లో చాలా మంది సభ్యులు తాము యుద్ధం కొనసాగిస్తామని చెప్పారు.

"చర్చలు తాత్కాలికంగా యుద్ధాన్ని ఆపేస్తాయి. కానీ ఒకట్రెండేళ్ల తర్వాత యుద్ధం మళ్లీ మొదలవుతుంది" అని మోర్టార్ యూనిట్ బ్లాక్ ప్యాక్‌కు చెందిన వీగన్ చెఫ్ సెర్హీ అభిప్రాయపడ్డారు.

ప్రస్తుత పరిస్థితి యుక్రెయిన్‌కు అంత సానుకూలంగా లేదన్న విషయాన్ని ఆయన అంగీకరించారు. కానీ యుద్ధాన్ని కొనసాగించడానికి ఆయన సిద్ధంగా ఉన్నారు. యుద్ధంలో చనిపోవడం అన్నది వృత్తిపరమైన ప్రమాదమన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. డోనల్డ్ ట్రంప్ ఏం చేస్తారన్నది ఊహించలేమని బ్లాక్ ప్యాక్ యూనిట్‌కు చెందిన డేవిడ్ అనే ఆర్టిస్ట్ అన్నారు.

యుక్రెయిన్‌కు చెందిన ఈ ఆర్మీ ఒక వారం యుద్ధంలో పాల్గొని మరో వారం విశ్రాంతి తీసుకుంటుంది. విశ్రాంతి సమయంలో కూడా వారు శిక్షణ కొనసాగిస్తారు. తమను తాము యుద్ధానికి సన్నద్ధంగా ఉంచుకుంటారు. మంచు ప్రాంతాల్లో వారు మోర్టార్లతో సాధన చేస్తారు. ఈ బృందంలోకి ఇటీవలే డెనిస్ వచ్చారు. జర్మనీలో సురక్షితంగా జీవిస్తున్నప్పుడికీ పోరాటంలో పాల్గొనేందుకు ఆయన అక్కడి జీవితాన్ని వదిలిపెట్టివచ్చారు. "యుక్రెయిన్ ఉనికి లేని ప్రపంచంలో నేను జీవించగలనా" అన్ని నన్ను నేను ప్రశ్నించుకున్నా" అని డెనిస్ చెప్పారు. "మేమిప్పుడు ఓడిపోతున్నట్టు కనిపిస్తోంది. కానీ మనం ప్రయత్నించకపోతే ఎలా? ఊరికే కూర్చుని, పోరాటాన్ని వదిలేయకుండా కనీసం నేను గెలిచేందుకు ప్రయత్నిస్తూ చనిపోతే బాగుంటుంది" అని డెనిస్ తెలిపారు.

అయితే ఇతర సహచరుల్లా కాకుండా యుక్రెయిన్ కాల్పుల విరమణ గురించి కచ్చితంగా ఆలోచించాలన్నది డెనిస్ అభిప్రాయం. యుక్రెయిన్‌లో మృతుల సంఖ్య, అధికారికంగా వెల్లడించినదానికన్నా చాలా ఎక్కువ అని కూడా ఆయన నమ్ముతున్నారు. అధికారిక లెక్కల ప్రకారం 4 లక్షలకు పైగా యుక్రెయిన్ సైనికులు యుద్ధంలో చనిపోయారు లేదా గాయపడ్డారు. మరింతమంది సైనికులను నియమించుకోవడం సమస్యకు పరిష్కారం కాదని డెనిస్ నమ్ముతున్నారు.

"అంకితభావంతో ఉండే ఎంతోమంది సైనికులను మేం పోగొట్టుకున్నాం. వారు అలసిపోయి ఉన్నారు. మేం కాల్పుల విరమణ కోరుకుంటున్నామని కాదు... ఇంకొన్నేళ్లు యుద్ధం చేయలేం" అని ఆయన చెప్పారు. యుద్ధం వల్ల కలిగే నైరాశ్యానికి డినిప్రో కూడా ఓ సాక్ష్యం. యుక్రెయిన్‌లో మూడో అతిపెద్ద నగరం ఇది. క్షిపణులు, డ్రోన్లతో రష్యా ఈ నగరంపై నిరంతరం దాడులు జరిపింది. యుద్ధవిమానాల సైరన్‌లు రాత్రీపగలనక మోగుతూనే ఉంటాయి. అవి నిశ్శబ్దంగా ఉన్నప్పుడు సాధారణ జీవితం గడిపేందుకు యుక్రేనియన్లు ప్రయత్నిస్తుంటారు. ఇలాంటి అసాధారణ పరిస్థితుల మధ్య కాస్త సమయమైనా వారికి ఉపశమనం కలిగిస్తుంది. ఈ సమయంలో వారు థియేటర్‌కు కూడా వెళ్తారు. 'కైదాష్ ఫామిలీ' కామెడీ ప్లే ప్రదర్శన సమయంలో యుద్ధం గురించి గుర్తుచేసుకుంటారు. యుక్రెయిన్ జాతీయగీతం పాడిన తర్వాత చనిపోయినవారి స్మృత్యర్థం ఒక నిమిషం మౌనం పాటిస్తారు. యుద్ధానికి దీర్ఘకాలిక ముగింపుపై తాము ఆశాభావంతో ఉన్నామని ప్రేక్షకుల్లో కొందరు కూడా అంగీకరించారు.

"యుద్ధం ముగుస్తుందనే ఆశ చాలా తక్కువగా ఉంది. మాకు కొంత మానవతా సాయం అందుతోంది. కానీ అది సరిపోవడం లేదు. అందుకోసమైనా మేం సంప్రదింపులు జరిపి రాజీ కుదుర్చుకోవాలి" అని లుడమేలా అనే మహిళ అభిప్రాయపడ్డారు. "దీనికి అంత తేలిగ్గా సమాధానం లభించదు. మా సైనికులు చాలా మంది చనిపోయారు. వారు పోరాడింది దేని కోసం– మా భూభాగాల కోసం. అయితే నేను యుద్ధం ముగియాలనే కోరుకుంటున్నా" అని కెస్నియా అనే మహిళ కాల్పుల విరమణ చర్చలపై అభిప్రాయం వ్యక్తంచేశారు. యుద్ధాన్ని ముగించడానికి చర్చలు ప్రారంభించాలన్న అభిప్రాయానికి మద్దతు పెరిగినట్టు యుక్రెయిన్‌లో నిర్వహించిన ఒపీనియన్ పోల్స్ వెల్లడించాయి.

యుద్ధం వల్ల బలవంతంగా తమ ప్రాంతాలను, ఇళ్లను వదిలివెళ్లిన వారి నుంచి కాల్పుల విరమణకు గట్టి మద్దతు లభిస్తోంది.

థియేటర్‌కు దగ్గర ఉన్న ఓ శిబిరంలో తమ ఇళ్లనుంచి పారిపోయి వచ్చిన నలుగురు వృద్ధురాళ్లు ఉంటున్నారు. ఒకప్పుడు అది విద్యార్థుల వసతిగృహం. తానేమీ తీసుకోకుండా ఇక్కడకు వచ్చానని 87ఏళ్ల వాలెంటీనా చెప్పారు. షెల్టర్‌లో తమకు ఆహారం, దుస్తులు, షూస్ అందించారని తెలిపారు. "మమ్మల్నిఇక్కడ బాగా చూస్తున్నారు. అతిథిగా ఉండడం బాగుంటుంది. కానీ మన ఇంట్లో మనం జీవించడం ఇంకా బాగుంటుంది" అని ఆమె అన్నారు.

వాలెంటీనా ఇల్లు ఇప్పుడు రష్యా ఆక్రమిత భూభాగంలో ఉంది. నలుగురు మహిళలు శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని కోరుతున్నారు." ఇంత విధ్వంసం తర్వాత రెండు వర్గాల వారు ఎదురెదురుగా కూర్చుని ఒకరి కళ్లల్లోకి మరొకరు ఎలా చూడగలరో నాకు తెలియదు" అని 89 ఏళ్ల మరియా చెప్పారు.

సైన్యం బలంతో ఏ ఒక్కరూ గెలవలేరన్నది ఇప్పటికే స్పష్టమైపోయిందని మరియా నమ్ముతున్నారు. అందుకే సంప్రదింపులు అవసరమని ఆమె అభిప్రాయపడుతున్నారు. శాంతి కోసం తమ భూమిని యుక్రెయిన్ త్యాగం చేయాల్సివచ్చినట్టే.. చర్చలు జరిగినప్పటికీ ఈ మహిళలు చాలా పెద్ద త్యాగం చేయాల్సి ఉంటుంది.

# 'చిరుతను చంపిన వీరుడు' అనే బిరుదు కోసం..



60 ఏళ్ల వయసులో నైజీరియన్ వ్యాపారి, ఆరోగ్య రంగ నిపుణుడు కెన్ ఒకోరోఫర్ 'చిరుతను చంపిన వీరుడు' అనే బిరుదు పొందాలన్న తన చిన్ననాటి కలను నిజం చేసుకున్నారు. దీంతో ఆయన ఈశాన్య నైజీరియాలోని ఆయన స్వస్థలం ఒగుటాలో కేవలం పురుషులు మాత్రమే ఉండే ప్రఖ్యాత ఇగ్బా సొసైటీలో ఆయనకు ప్రవేశం దొరికింది. ఆ సందర్భంగా వారంతా సంబరాలు చేసుకున్నారు. పురాతన కాలంలో నైజీరియా సమాజంలో చిరుతను చంపడమనేది కేవలం ధైర్యానికి మాత్రమే కాకుండా సామాజిక హోదాకు, ఆచారాల పరంగా సాధించిన ఘనతలకు చిహ్నంగా ఉండేది. 'చిరుతను చంపిన వీరుడు'ని స్థానిక ఇగ్బో భాషలో "ఒగ్బువాగు" అని పిలిచేవారు. ఈ గుర్తింపు పొందడానికి చిరుతను చంపిన వ్యక్తి తాను చంపిన ఆ చిరుతను స్థానిక రాజుకు బహుమతిగా ఇవ్వాలి. దాని మాంసం ఒగుటా చుట్టు పక్కల ఉన్న 25 గ్రామాల్లో పంచాలి. కాలం గడిచేకొద్దీ, ఈ పద్ధతి మారింది. ఇప్పుడు అక్కడి ప్రజలెవరూ చిరుతలను వేటాడటం లేదు.

'1955లో నా తండ్రి చిరుత పులిని వేటాడి ఈ టైటిల్ పొందారు.. అప్పుడు మా ఇంట్లో ఓ చిరుత మృత దేహం పడి ఉందని అమ్మ గుర్తు చేసుకున్నారు. మా నాన్న చిరుతను చంపడం కోసం ఒక ప్రొఫెషనల్ వేటగాడు దాన్ని బంధించి తెచ్చాడు' అని ఒకోరోఫర్ చెప్పారు. 'చిరుత మాంసం రెండు సార్లు తిన్నాను.. కొంచెం ఉప్పుగా ఉంటుంది' అని మా అమ్మ చెప్పారు అన్నారు ఒకోరోఫర్. ఈ ప్రాంతంలో పులుల సంఖ్య తగ్గిపోవడంతో వాటిని కాపాడేందుకు చర్యలు తీసుకోవడంతో వేట ఆగిపోయింది. ఇక్కడ 1987లో చివరిసారిగా చిరుతను వేటాడారు. 'ఇగ్బా సమూహంలో చేరితే మీకు గౌరవం దక్కుతుంది. ఈ సమూహంలో చేరితేనే మీరు నిర్ణయాలు తీసుకోవడంలో భాగస్వాములు అవుతారు" అని ఒకోరోఫర్ చెప్పారు. ఆయన కొన్ని దశాబ్దాల పాటు అమెరికాలో జీవించారు. 'ఒగ్బువాగు' కావడానికి మళ్లీ తన మూలాలు వెతుక్కుంటూ సొంత ప్రాంతానికి వచ్చారు. "అవి నన్ను ఆకర్షించాయి. నేను బాలుడిగా ఉన్నప్పటి నుంచే ఈ సొసైటీలో చేరాలని అనుకునేవాడిని" అని ఆయన చెప్పారు. సమూహంలో చేరేందుకు పులిని పట్టుకోవడానికి బదులుగా డబ్బులు ఇవ్వడం అనేది తొలిసారి 1942లో మొదలైంది. ఎంబెర్కే ఒజిరికా అనే ఒకరు చిరుతను పట్టుకున్నారు, కానీ, అదే సమయంలో అతని తల్లి మరణించారు. తల్లి మరణంతో ఒజిరికా దుఃఖంలో మునిగిపోయారు.. సంప్రదాయాన్ని కొనసాగించలేకపోయారు. తర్వాత కూడా ఆయన చిరుతను పట్టుకునేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఆయన కష్టాన్ని చూసిన బంధువులు, ఒగుటా సంప్రదాయ రాజు ఎగే ఇగ్వే.. చిరుతపులికి బదులుగా డబ్బు చెల్లించి ఆ సొసైటీలో చేరే వీలు కల్పించారు.

"అప్పటి నుంచి డబ్బులు చెల్లించి సొసైటీలో చేరడం ఒక ఆప్షన్‌గా మారింది" అని 52 ఏళ్ల విక్టర్ అనిచే చెప్పారు. ప్రస్తుతం ఆయన ఇగ్బా సమూహానికి కార్యదర్శిగా ఉన్నారు. ఆయన ఒజిరికా మనవడు. '2012లో నేను ఆ సొసైటీలో చేరాలనుకున్నప్పుడు, ఉత్తర నైజీరియా నుంచి చిరుతను పంపిస్తామని చెప్పారు. వాళ్ల దగ్గర ఉన్న ఒక చిరుతను నాకు అమ్ముతామన్నారు. అయితే నేను అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న చిరుతను చంపడానికి అంగీకరించలేదు" అని అనిచే చెప్పారు. ఆయన మెకానికల్ ఇంజినీర్. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో చదివారు. చిరుతను వేటాడాల్సిన అవసరం లేకున్నా ఇప్పటికీ సొసైటీలో చేరే ప్రక్రియ చాలా కఠినంగా ఉంది. అందులో మూడు దశలు ఉన్నాయి.

ఇగ్బా సొసైటీలో ప్రస్తుతం 75 మంది సభ్యులు ఉన్నారు. ఒగుటా చాలా పాత పట్టణం. పురాతన బెనిన్ సామ్రాజ్యం నుంచి వందల ఏళ్ల క్రితం ఈ పట్టణానికి వచ్చిన వారు ఈ సమూహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇగ్బోలుగా వారిని వర్గీకరించినప్పటికీ ఒగుటా ప్రజలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. నైజీరియాతో పాటు విదేశాల్లో ఉంటున్న వారితో కలిపి వీరి జనాభా 2 లక్షల వరకు ఉంటుందని అంచనా. ఒగ్బువాగు కావాలని కోరుకునేవారు అనేక మంది క్రిస్మస్ సీజన్‌లో తమ వేడుకలు జరుపుకోవాలని భావిస్తారు. ఈ సమయంలో విదేశాల్లో ఉన్న వారు కూడా రావడంతో స్థానికంగా ఎక్కువమంది కనిపిస్తారు. 2024 డిసెంబర్ 21న నైజీరియా చమురు విభాగంలో పని చేస్తున్న జుబ్బీ నుడ్పు "ఒగ్బువాగు" అయ్యేందుకు తొలి దశలో భాగంగా "చిరుతను చంపిన వీరుడు"గా మారేందుకు వేటను తిరిగి ప్రారంభించారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు ఒగ్బువాగు నుడ్పు ఇంటి దగ్గర ఒగ్బువాగుల సమావేశం మొదలైంది. ఒగ్బువాగు సభ్యులు తమ అధికారిక హోదా ప్రకారం వరుసలో కూర్చున్నారు. సోమాలియా: ఓవైపు బాంబు పేలుళ్లు, మరోపక్క అందాల పోటీలు... ఈ ముస్లిం దేశంలో ఏమిటీ వైరుధ్యం... రువాండ: 'లక్షల మందిని బలిగొన్న నరమేధం తర్వాత 30 ఏళ్లకు సొంతింటికి వెళ్లా.. నా అనుభవాలు గత రెండేళ్లలో ఒగ్బువాగు ప్రక్రియలో మూడు దశలను పాస్కల్ ఒకే అడిజువా పూర్తి చేశారు. ఈ సమావేశాలకు మహిళలను అనుమతించరు. మధ్యాహ్నం విందు ముగిసిన తర్వాత నుడ్పుఇంటి నుంచి ఊరేగింపు మొదలైంది. చిరుతను వేటాడిన వారంతా ఇందులో వరుస క్రమంలో పాల్గొన్నారు. తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం నుడ్పు ఊరేగింపు చివరలో ఉన్నారు. వాళ్లంతా ఊరేగింపుగా స్థానిక రాజు ఇజే ఇగ్వే ప్యాలస్ చేరుకున్నారు. అక్కడ వారు చిరుతకు బదులుగా డబ్బు చెల్లించారు. రెండో దశను "ఇగ అజి" అని పిలుస్తారు. ఇందులో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. చివరి దశను "ఇపు అఫియ అగు"అని పిలుస్తారు. ఇందులో ఒగ్బువాగు అయ్యే వ్యక్తి సభ్యత్వాన్ని ఆమోదించిన తర్వాత భారీ విందు చేసుకుంటారు. ఈ వేడుక సభ్యుడయ్యే వ్యక్తి తల్లి ఇంటి నుంచి మొదలై సభ్యుడి ఇంటి వద్దకు చేరుకోవడంతో ముగుస్తుంది. మూడో దశ చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఇందులో మేకలు, గొర్రెల మాంసం, చేపలు, భారీగా మద్యం వినియోగిస్తారు. వందల మంది అతిథులకు ఖరీదైన విందు ఇస్తారు. ప్రస్తుతం ఇగ్బా సొసైటీ సభ్యులు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారు. ఈ సొసైటీ సభ్యుల్లో సగం మంది విదేశాల్లో జీవిస్తున్నారు. వాళ్లు ఏ దేశంలో న్నా తమ మూలాలను మర్చిపోరు. 'నేను ఏటా మూడుసార్లు ఇక్కడకు వస్తాను

## 'ఆ క్యాంపుల్లో బానిస బతుకు మాది': మియన్మార్ క్రిమినల్ గ్యాంగుల చేతిలో బందీలైనవారి ఆవేదన





ముబారక్ జమాల్‌కు 26 ఏళ్లు. ఇథియోపియా దేశస్థుడు. మెరుగైన జీవితం కోసం సాగించిన తన అన్వేషణ, మియన్మార్‌లో సైబర్ బానిసల శిబిరంలో చిక్కుకుపోతుందని ఆయనెప్పుడూ ఊహించలేదు. ఇథియోపియాలోని సెంట్రల్ ఒరోమియా ప్రాంతంలో ఉండే తన కుటుంబానికి అండగా నిలిచేందుకు ప్రైవేట్ కాలేజ్‌లో సాగుతున్న ఎకనామిక్స్ డిగ్రీని మధ్యలో వదిలేశారాయన. థాయిలాండ్‌లో నెలకు 1500 డాలర్ల ( సుమారు రూ. 1.28 లక్షలు) జీతం ఇచ్చే మంచి ఉద్యోగాలు ఉన్నాయని తెలియడంతో, ఆ అవకాశం అందుకోవాలని అనుకున్నారు. "ఆ జాబ్ ఏంటో తెలుసుకునేందుకు నేనెక్కువగా ప్రయత్నించలేదు" అని ఆయన అంగీకరించారు. అబ్ది అనే రిక్రూటింగ్ ఏజెంట్, ఈ పనిని త్వరగా పూర్తి చేస్తానని ఆయనకు హామీ ఇచ్చారు. ఐదు రోజుల్లో ముబారక్ ఇథియోపియా రాజధాని అడిస్ అబాబా నుంచి బ్యాంకాక్ బయల్దేరారు. మరో ఇథియోపియన్‌తో కలిసి 2023 సెప్టెంబర్‌లో ఆయన బ్యాంకాక్ చేరుకున్నారు. థాయిలాండ్ చేరుకోగానే వారి ఆశలు ఆవిరయ్యాయి. హామీ ఇచ్చిన ఉద్యోగం కాకుండా, అబ్ది వాళ్లను బస్సులో థాయిలాండ్ ఉత్తర సరిహద్దుల్లో చియాంగ్ రాయ్ పట్టణానికి పంపించారు. అక్కడ నుంచి వారిని అక్రమంగా లావోస్ తరలించారు. వారం రోజుల అయోమయం తర్వాత మళ్లీ థాయిలాండ్ తీసుకొచ్చారు. అక్కడ నుంచి బస్సులో థాయిలాండ్–మియన్మార్ సరిహద్దుల్లో ఉన్న మే సాట్ పట్టణానికి తీసుకెళ్లారు. మే సాట్ చేరుకున్న తర్వాత, అక్రమంగా తీసుకొచ్చిన ఆరుగురు ఇథియోపియన్లను చైనీయులు అదుపులోకి తీసుకున్నారు. ఇథియోపియన్లను మోయ్ నది గుండా పడవలో మియన్మార్‌లోకి తీసుకొచ్చారు. చీకటి పడిన తర్వాత అక్కడ నుంచి ఒక క్యాంపుకు తరలించారు. ముబారక్ పీడకల అక్కడే మొదలైంది. అతనితో పాటు అతని సహచరులు ఉన్న క్యాంపు చట్టబద్ధమైనది కాదు. ఆగ్నేయాసియాలో నేర ముఠాలు నడుపుతున్న అనేక మోసపూరిత క్యాంపుల్లో అది కూడా ఒకటి. ఈ క్యాంపులను నిర్వహిస్తున్న క్రిమినల్ గ్యాంగులు మానవ అక్రమ రవాణాతో పాటు ఆన్‌లైన్‌లో సెక్స్ పేరుతో మోసాలు, మనీ లాండరింగ్ లాంటి ఇతర అక్రమాలకు పాల్పడుతుంటాయని ఐక్యరాజ్య సమితి డ్రగ్స్ అండ్ క్రైమ్ విభాగానికి చెందిన కార్యాలయం తెలిపింది. వీటిని మొదట ఇక్కడ ఉన్న చైనీయులు నిర్వహించేవారు. తర్వాత ఇది ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. సబ్ సహారన్ ఆఫ్రికన్ దేశాల నుంచి మనుషుల్ని అక్రమంగా తరలించి ఈ స్కాముల్లో పని చేయిస్తున్నారు. "క్యాంపుకు వచ్చిన రోజు రాత్రి, మేమంతా షాక్‌లో ఉన్నాం. అందుకే మేము ఏమీ మాట్లాడుకోలేదు. వాళ్లు ఏం చెబితే అది చేశాం" అని ముబారక్ గుర్తు చేసుకున్నారు.

ఆన్‌లైన్ మోసాల కోసం మియన్మార్‌లోనే కనీసం లక్ష 20వేల మందిని బలవంతంగా తరలించినట్లు ఐక్యరాజ్య సమితి మానవహక్కుల విభాగానికి చెందిన హై కమిషనర్ తెలిపారు. ఇందులో ఆఫ్రికన్ దేశాలైన ఇథియోపియా, యుగాండా,కెన్యా, సూడాన్ దేశస్థులు ఉన్నారు. ఇథియోపియా నుంచి థాయిలాండ్ వచ్చేవారికి వీసా ఆన్ అరైవల్ సదుపాయం ఉండటం, నేరుగా విమానాలు ఉండటంతో ఇందులో ఎక్కువమంది ఇథియోపియన్లు చిక్కుకుపోతున్నారు. జియోవ్ కే క్యాంపుకు చేరుకున్న తర్వాత వారి ఫోన్లు, పాస్‌పోర్టులు తీసుకున్నారు. ఇథియోపియన్లను అక్కడే ఉన్న కంటెయినర్లలోకి పంపించారు. ఒక్కో కంటెయినర్‌లో 12 నుంచి 15 మందిని ఉంచేవారు. ఆన్‌లైన్‌లో మోసాలు చెయ్యడంలో టెక్నిక్కుల గురించి 15 రోజుల పాటు 'శిక్షణ' ఇచ్చేవారని ముబారక్ చెప్పారు.

శిక్షణలో భాగంగా 'పిగ్ బుచరింగ్' అని పిలిచే రొమాన్స్ స్కామ్‌కు సంబంధించి టెక్నిక్కులు నేర్పేవారు. ఈ విధానంలో బాధితులు కష్టపడి దాచుకున్న సొమ్మును కొల్లగొట్టేందుకు నమ్మకం కలిగేలా వ్యవహరిస్తారు. తనను మొదట తుర్కియే, పాకిస్తాన్, సౌదీ అరేబియాలోని కొందరు బాధితులతో అలీసియా అనే మహిళ పేరుతో మాట్లాడమని చెప్పినట్లు ముబారక్ తెలిపారు. ఈ స్కామును వివిధ దశల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో 'అలీసియా' ఒక సక్సెస్‌ఫుల్ బిజినెస్ వుమన్‌గా కనిపిస్తుందని ముబారక్ చెప్పారు. తాను వాట్సాప్ ద్వారా తనకు కేటాయించిన వ్యక్తులతో ముందుగానే రాసిచ్చిన స్క్రిప్ట ప్రకారం మాట్లాడతానని అన్నారు. ముబారక్ మాట్లాడిన తర్వాత బాధితుల్ని నమ్మించేందుకు మోడల్స్ నేరుగా రంగంలోకి దిగి వీడియో కాల్ చేస్తారు. ముందుగా, అమెజాన్ లాంటి కంపెనీలకు నకిలీ కంపెనీలు రూపొందించి అందులో కొద్ది మొత్తాల్ని పెట్టుబడిగా పెట్టాలని అడుగుతారు. వారికి లాభాలు చూపించి ఆ డబ్బును విత్‌డ్రా చేసుకునే అవకాశం కలిపిస్తారు. అలా వారికి నమ్మకం కలిగిస్తారు. తర్వాతి దశలో, బాధితుల్ని ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టేలా ప్రోత్సహిస్తారు. కొన్నాళ్లకు పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టినప్పుడు, వాటిని విత్‌డ్రా చేసుకునే అవకాశం లేకుండా చేస్తారు. ఏం జరిగిందో వాళ్లు తెలుసుకునే సమయానికి వాళ్లు దాచుకున్న సొమ్ముతో పాటు ఇళ్లు, కార్లలాంటి వాటిని నష్టపోతారు. ఈ స్కాముల్లో వాళ్లు చెప్పినట్లు చెయ్యడానికి నిరాకరించినా, ఆశించినంత సొమ్ము సంపాదించి పెట్టకపోయినా, వారిని దారికి తెచ్చేందుకు క్యాంపు లీడర్లు హింసాత్మకంగా ప్రవర్తించేవారు. "ఒకసారి నన్ను దారుణంగా కొట్టారు. నేను స్పృహ కోల్పోయాను. నన్ను నేను కాపాడుకునేందుకు వారితో గొడవ పడ్డాను. దాంతో వాళ్లు కరెంట్ షాకులిచ్చి చిత్రహింసలు పెట్టారు" అని ముబారక్ గుర్తు చేసుకున్నారు. క్యాంప్ నిర్వాహకుల్లో కొంతమందికి లీడర్లుగా ప్రమోషన్ ఇచ్చి వాళ్లను వారి దేశానికి చెందిన వారికి నాయకుడిగా నియమిస్తారు. ఇథియోపియా నుంచి వచ్చిన వ్యక్తి తమను గమనిస్తూ ఉండేవాడని ముబారక్ గుర్తు చేసుకున్నారు. "అతనికి కోపం వస్తే, వెంటనే మిమ్మల్ని శిక్షిస్తాడు" అని చెప్పారు. తనకు పెట్టిన టార్గెట్ 5 వేల డాలర్లు సంపాదించడంలో వరుసగా విఫలం కావడంతో దారుణంగా దారుణంగా కొట్టారని ముబారక్ చెప్పారు. నిద్ర పోనివ్వలేదనీ, ఒక చీకటి గదిలో పడేసి క్యాంపు వదిలి వెళ్లాలంటే 5 వేల డాలర్లు చెల్లించాలని ఆదేశించారనీ వెల్లడించారు. అతని కుటుంబం తాము పెంచుకుంటున్న పశువుల్ని, పండించిన ధాన్యాన్ని అమ్మి 4,500 డాలర్లు చెల్లించి అతనిని ఆ క్యాంపు నుంచి విడిపించింది. ముబారక్‌ను తర్వాత విడుదల చెయ్యడంతో స్వచ్ఛంద సంస్థల సాయంతో ఆయన తిరిగి ఇథియోపియా వచ్చారు. అయితే క్యాంపుల్లో జరిగిన దారుణాలు ఆయన్ను ఇప్పటికీ వెంటాడుతున్నాయి. "దేవుడి దయ వల్ల, నేను బతికి బయటపడ్డా" అని ముబారక్ చెప్పారు. ఆయన శరీరం మీద గాయాల తాలుకూ మచ్చల్ని చూపించారు.


ప్రస్తుతం ఆయన ఒరోమియా ప్రాంతంలో తన కుటుంబంతో కలిసి జీవిస్తున్నారు. అయితే క్యాంపుల్లో తీవ్రంగా కొట్టడం వల్ల శారీరంగా ఏ పని చెయ్యలేకపోతున్నారు. గాయాల కారణంగా శారీరకంగా బలహీనంగా కనిపిస్తున్నారు. తాను ఉన్న క్యాంపుల్లాంటి క్యాంపుల్లో ఇంకా వేలమంది ఉన్నారని ఆయన చెప్పారు. వారు అడిగినంత సొమ్ము చెల్లించకపోతే అక్కడ నుంచి బయటపడటం అసాధ్యం. తమ కుటుంబ సభ్యులను కాపాడాలని బాధితుల కుటుంబ సభ్యులు ఇథియోపియన్ అధికారులను బతిమాలారు. అయితే అధికారుల స్పందన అంతంత మాత్రంగా ఉంది. థాయిలాండ్, మియన్మార్‌కు సరిహద్దు ఉన్న జపాన్, భారత్‌లలోని ఇథియోపియన్ మిషన్లను బీబీసీ సంప్రదించింది. అయితే వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. మియన్మార్‌లో చిక్కుకున్న ఇథియోపియన్లను రక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆ దేశపు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి 2024 డిసెంబర్ 5న ఒక ప్రకటన విడుదల చేశారు. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఆన్‌లైన్‌లో వచ్చే ప్రకటనలు నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. విదేశాలలో ఉద్యోగాల గురించి ఆన్‌లైన్‌లో తాను చూస్తున్న వీడియోలలో ఇప్పటికీ అబ్ది కనిపిస్తున్నారని ముబారక్ చెప్పారు.

## రాష్ డ్రైవింగ్....

## వింత పనిష్మెంట్ ఇచ్చిన కోర్ట్...!




**సత్యమేవ జయతే-హైదరాబాద్ న్యూస్:-** హైదరాబాదులో న్యూ ఇయర్ వేడుకల్లో కారును రాష్ డ్రైవింగ్ చేసిన జంటకు న్యాయమూర్తి వింత పనిష్మెంట్ ఇచ్చారు దయ సాయి రాజ్ అతని స్నేహితురాలు మద్యం తాగి కారు వేగంగా నడిపి ప్రమాదానికి గురయ్యారు.
దీంతో జూబ్లీహిల్స్ పోలీసులు వారిని కోర్టులో హాజరుపరచగా 15 రోజులపాటు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్కు వెళ్లి ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు రిసెప్షన్లో నిలబడి స్టేషన్కు వచ్చేవారికి స్వాగతం పలకాలని జడ్జి తీర్పునిచ్చారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Celebration of the Birth Anniversary (Jayanthi) of Smt.Savitribai Phule W/o. Mahatma Jyotiba Phule falling on 03.01.2025 as **"Women Teacher's Day"** every year as State Function – Orders - Issued.

GENERAL ADMINISTRATION (POLITICAL.B) DEPARTMENT

G.O.Rt.No.9 DATED:02.01.2025

Note from Secretary to CM, dated:02.01.2025.

*****

**ORDER**:

Government hereby declare that the Birth Anniversary (Jayanthi) of Late Savitribai Phule W/o. Mahatma Jyotiba Phule falling on 03.01.2025 be celebrated as **"Women Teacher's Day"** every year throughout the State as State Function, to honour her contributions to Women's Education.

2. All the District Collector are requested to celebrate Birth Anniversary (Jayanthi) of Late Savitribai Phule W/o. Mahatma Jyotiba Phule falling on 03.01.2025 be celebrated as **"Women Teacher's Day"** every year throughout the State.

3. The expenditure on the above Celebration shall be met from the Education Department Budget.

4. The Education Department shall take necessary immediate action accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

**SANTHI KUMARI**
**CHIEF SECRETARY TO GOVERNMENT**

**To**
All the Special Chief Secretaries/ Prl. Secretaries/ Secretaries in Secretariat (with a request to inform all Heads of Departments/ Institutions etc., under their administrative control).
The Prl.Secretary to Government, School/ Higher Education Dept., TG Secretariat, Hyderabad.
The All-District Collectors, Telangana State.
**Copy to**:
All Officers in Chief Minister's Office.
The Prl. Secretary to Governor, Telangana, Raj Bhavan, Hyderabad.
The P.S to Hon'ble Chief Minister / The P.S. to Minister (B.C. Welfare).
P.S to Chief Secretary to Govt. / P.S. to Secretary to Govt. (Poll).
P.A to Joint Secretary to Govt. (Protocol).
The General Administration (I&PR) Department.
SF/SC

// FORWARDED:: BY ORDER //

Aysha Nuseath
SECTION OFFICER

విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, బహుజన చైతన్య స్ఫూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే గారి సతీమణి గౌరవ సావిత్రిబాయి పూలే గారి జయంతి (జనవరి 3)ని "మహిళా ఉపాధ్యాయ దినోత్సవం"గా జరపాలని ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రజా ప్రభుత్వం.

## జనవరి 3న మహిళా టీచర్స్ డే.. తెలంగాణ సర్కార్ ఉత్తర్వులు..!!

**సత్యమేవ జయతే- హైదరాబాద్** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ప్రతి ఏడాది జనవరి 3న సావిత్రిబాయి పులే జయంతిని మహిళా టీచర్స్ డే నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. మహిళల విద్య కోసం సావిత్రిబాయి పులే చేసిన కృషిని గౌరవించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టుగా తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా జనవరి 3వ తేదీని "మహిళా టీచర్స్ దే"గా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించింది. ఇందుకోసం అయ్యే ఖర్చును విద్యా శాఖ బడ్జెట్ నుంచి కేటాయించాలని తెలిపింది. ఇందుకు సంబంధించి విద్యాశాఖ కూడా అవసరమైన చర్యలకు తక్షణమే తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

**సావిత్రిబాయి పులే గురించి..**

భారతదేశంలోని మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పులే గుర్తింపు పొందారు. సావిత్రీబాయి పులే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని ఒక చిన్న గ్రామంలో జన్మించారు. సావిత్రీబాయి పులే చాలా చిన్న వయసులోనే సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త జ్యోతిబాను వివాహం చేసుకున్నారు. వివాహ సయంలో సావిత్రిబాయికి కేవలం 9 సంవత్సరాలు, జ్యోతిబా వయస్సు 13 సంవత్సరాలు. పెళ్లి సమయానికి సావిత్రిబాయికు చదువు రాదు. అయితే సావిత్రిబాయికు ఆమె భర్త గురువుగా మారి తమ ఇంట్లో చదవడం, రాయడం నేర్పించారు. ఆ సమయంలో స్త్రీలను విద్యకు దూరంగా ఉంచే కఠిన నిబంధనలు సమాజంలో ఉన్నాయి. అయితే సావిత్రిబాయి దంపతులు ఈ చదువు నేర్చుకునే విషయంలో వెనక్కి తగ్గలేదు.ఎన్ని సవాళ్లు ఎదురైనా సావిత్రి చదువు పూర్తి చేశారు. ఆమె సమాజంలో అంటరానితనాన్ని కూడా ఎదుర్కొన్నారు.. అయినప్పటికీ తన ప్రయాణాన్ని ఆపలేదు. దృఢ సంకల్పంతో తన విద్యను పూర్తి చేసిన తర్వాత పూణే, అహ్మదాబాద్లలో ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమంలో చేరారు. సావిత్రీబాయి తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి భారతదేశపు తొలి బాలికల పాఠశాలను ప్రారంభించారు. ఇది పితృస్వామ్య అడ్డంకులను ఛేదించి భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా నిలిచారు. 1851 నాటికి సావిత్రీబాయి పులే పూణేలో మహిళల కోసం మూడు పాఠశాలలను స్థాపించారు. అందరికీ విద్య అందాలనే తన నిబద్ధతను చాటిచెప్పారు. తన భర్తతో కలిసి బాలికల విద్యావ్యవస్థను రూపొందించి, అనేక సామాజిక నిబంధనలను మార్చేందుకు దోహదపడ్డారు. సావిత్రిబాయి పులే చేసిన కృషి కేవలం విద్యకే పరిమితం కాలేదు. శిశుహత్యల నివారణ కోసం ఒక గృహాన్ని తెరవడం, వితంతువులకు ఆశ్రయం ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. బాల్య వివాహాలు సతీ సంప్రదాయానికి వ్యతిరేకంగా ఆమె గట్టిగా పోరాడారు. ఆమె వితంతువుల పునర్వివాహం కోసం వాదించారు. సామాజిక కార్యకర్తగా, కవయిత్రిగా, ఉపాధ్యాయురాలిగా ఆమె కృషి చేశారు. దేశంలో మహిళల పరిస్థితిని మెరుగుపరచడానికి ఆమె సుదీర్ఘ పోరాటం చేశారు. సావిత్రి బాయి పులే 1897 మార్చి 10న మరణించారు. భారతదేశంలో మహిళా విద్య కోసం బలంగా నిలబడిన సావిత్రిబాయికి నివాళిగా పూణే విశ్వవిద్యాలయానికి ఆమె పేరు పెట్టారు.



హైద్రాబాద్ నూతన సంవత్సరం సందర్భంగా మినిస్టర్ క్వాటర్స్ లో వైద్య ఆరోగ్య శాఖా మంత్రి దామోదర్ రాజనరసింహ గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

# దమ్ముంటే చర్చకు రా

**బిబిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది మొత్తం స్కాములే**

**కాలేశ్వరం ప్రాజెక్టు కాదు కమిషన్ల ప్రాజెక్టు**

**-అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు**

**మాజీ ఎమ్మెల్యే కు సవాల్ విసిరిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



**సత్యమేవ జయతే- -నారాయణఖేడ్:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ దొంగ భూములు సాగు చేసుకుని పోలీస్ వాళ్ళ సహకారంతో కబ్జా చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి దొంగే దొంగ అన్నట్టు ఉందని నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక అప్పులు చేసిందని ఆ అప్పులను మేము కట్టుకుంటూ సంక్షేమ పథకాలు కొనసాగుస్తూనే, ఉద్యోగస్తులకు తగిన సమయంలో జీతం ఇస్తూ ఒక సంవత్సరం పరిపాలనను ప్రజలకు సరైన సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలకు పని లేకపోవడంతో ఇష్టం ఉన్నట్లు ప్రభుత్వం పై మాట్లాడుతున్నారని, ప్రతిపక్షాలు అంటే నిర్మాణాత్మకమైన సలహాలు ఇస్తే తీసుకుంటామనీ తప్ప ఎప్పటికీ విమర్శిస్తే సహించేది లేదని అన్నారు. నారాయణఖేడ్ పట్టణం చుట్టూ రింగ్ రోడ్డు దశలవారీగా రోడ్డు వేస్తామని అన్నారు . ఒక్క సంవత్సరం పరిపాలనలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్తు, 11,000 ఉపాధ్యాయుల భర్తీ చేశామని అన్నారు. గత ప్రభుత్వం వరి చేస్తే ఉరి అని ప్రజా ప్రభుత్వం వచ్చినాక రైతులకు వరి పంటకు500 బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దక్కిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక 17వేల మిగులు బడ్జెట్ ఉంటే నేడు మన రాష్ట్ర టిఆర్ఎస్ ప్రభుత్వం 7000 లక్షల కోట్లు అప్పు నెత్తి మీద పెట్టి పోయిందని అన్నారు. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టడం మే కాకుండా ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తూ సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని అన్నారు. త్వరలో రైతుబంధు కూడా వేస్తామని అన్నారు. సాగు చేసే భూములు మాత్రమే రైతుబంధు ఇస్తామని సాగు చేయని భూములకు ఇచ్చే ప్రసక్తి లేదని అన్నారు. గత మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి నారాయణఖేడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అమ్ముకున్నాడని అది బహిర్గతంగా మీడియాలో వచ్చిందని, అలా నాకు చేయడం తెలియదని అన్నారు. నాకు తెలిసిందల్లా ఒకటి ప్రజలు నా పైన విశ్వసించి ఓటు వేశారు వాళ్లకు సేవ చేయడం ఒకటే తెలుసు అని అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గానికి కొత్తగా మూడు ప్రాథమిక సహకార బ్యాంకులో మంజూరయ్యాయి వాటికి త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పనికిమాలిన ప్రాజెక్ట్ కట్టారని వాటి నుంచి ఏమాత్రం ప్రజలకు ఉపయోగం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వినోద్ పాటిల్, రమేష్ చౌహన్, తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ క్యాబినెట్: రైతులకు కేంద్ర క్యాబినెట్ శుభవార్త..!!



**సత్యమేవ జయతే - న్యూఢిల్లీ:** రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం కొత్తసంవత్సరం మొదటి రోజే కీలక నిర్ణయాలు తీసుకుంది. బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని 2025-26 వరకు కొనసాగించేందుకు ఆమోదం తెలిపింది.దీంతోపాటు ఎరువులపై సబ్సిడీ కొనసాగుతుంది. 50 కేజీల డీఏపీ ఎరువుల బస్తా మునుపటిలా రూ.1350కి అందుబాటులో ఉంటుంది.డీఏపీ ఎరువులను తయారు చేసే కంపెనీలకు రూ.3850 కోట్ల అదనపు సబ్సిడీని కూడా కేబినెట్ ప్రకటించింది. ఫసల్ బీమా పథకానికి కేటాయింపులను రూ.69516 కోట్లకు పెంచారు. పంట బీమా చెల్లించనందుకు ఎలాంటి జరిమానా విధించరు. ఇది కాకుండా, వ్యవసాయ రంగంలో ఆవిష్కరణలు, సాంకేతికతను విస్తరించడానికి కేంద్ర మంత్రివర్గం 824.77 కోట్ల రూపాయల బడ్జెట్ను కూడా కేటాయించింది. యూనియన్ క్యాబినెట్: వాతావరణ సమాచారం, నెట్వర్క్ డేటా సిస్టమ్పై కూడా పని జరుగుతుంది. వాతావరణ సమాచారానికి సంబంధించిన ప్రాజెక్ట్లను కూడా క్యాబినెట్ ఆమోదించింది. వాతావరణ సమాచారం, నెట్వర్క్ డేటా సిస్టమ్ (డబ్ల్యూ ఐ ఎన్ డి ఎస్)లో బ్లాక్ స్థాయిలో ఆటోమక్ వెదర్ సిస్టమ్ (ఏ డబ్ల్యు ఎస్) పంచాయతీ స్థాయిలో ఆటోమేటిక్ రెయిన్ గేజ్ (ఏ ఆర్ జి) ఏర్పాటు చేస్తారు. 9 ప్రధాన రాష్ట్రాలు డబ్ల్యూ ఐ ఎన్ డి ఎస్ అమలు ప్రక్రియలో ఉన్నాయి. వీటిలో కేరళ, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, పుదుచ్చేరి, అస్సాం, ఒడిశా, కర్ణాటక, ఉత్తరాఖండ్ మరియు రాజస్థాన్ ఉన్నాయి. ఇతర రాష్ట్రాలు కూడా దీనిని అమలు చేయడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నాయి.

## ఫుడ్ పార్సిల్ చేస్తే.. రూ. కోటికి పైగా పోయాయ్..!!



**సత్యమేవ జయతే - ముంబాయి** సైబర్ నేరగాళ్లు రోజురోజుకి పేట్రేగిపోతున్నారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఎక్కువ మొత్తంలో నగదు కాజేస్తున్నారు.అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులు సూచిస్తున్నా కొందరు మాత్రం వారి వలలో చిక్కుకుపోతున్నారు. తాజాగా ఓ మహిళ రూ. కోటికి పైగా కోల్పోయింది.ముంబయికి చెందిన ఓ మహిళ (78) అమెరికాలో ఉంటున్న తన కుమార్తె కోసం కొన్ని ఆహార పదార్థాలతో పాటు మరి కొన్ని వస్తువులు పంపేందుకు ఓ కొరియర్ సర్వీసును సంప్రదించింది. కొరియర్ పంపిన తరువాతి రోజు అదే కంపెనీ నుంచి మాట్లాడుతున్నామంటూ ఓ వ్యక్తి ఆమెకి ఫోన్ చేశాడు. మీరు పంపించిన కొరియర్లో ఆహారంతో పాటు ఆధార్ కార్డు, గడువు ముగిసిన పాస్పోర్టులు, క్రెడిట్ కార్డులు, 2 వేల యూఎస్డీ నగదు, ఇతర వస్తువులు ఉన్నట్లు చెప్పారు.మనీలాండరింగ్కు పాల్పడుతున్నారంటూ ఆరోపించాడు. ఆమెను నమ్మించేందుకు మరో ఇద్దరితో కలిసి ఉన్నతాధికారుల్లా నాటకమాడారు. వీడియో కాల్స్లో ఆమెకు యూనిఫాంలో కనిపించి మరింత భయపెట్టారు. విచారణ పేరుతో మహిళతో పది రోజుల పాటు మాట్లాడారు. ఈ క్రమంలోనే ఆమె బ్యాంకు ఖాతా వివరాలు సేకరించారు. తమ ఖాతాల్లోకి మహిళ ఖాతాలో ఉన్న రూ. కోటిన్నరను బదిలీ చేయించారు.ఆ తర్వాత విషయాన్ని బాధితురాలు తన కుటుంబ సభ్యులకు వెల్లడించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ విభాగం ప్రజలకు సూచించింది. అనుమానాస్పద కాల్స్, మెసేజ్లు వస్తే తమకు ఫిర్యాదు చేయాలని కోరింది.

## రోడ్డు నిర్మాణం పూర్తయ్యేదెన్నడో

**-గుంతల మయంగా మారిన కప్పాడ్ టూ రాయికోడ్ రోడ్డులి**

**-తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు**



**సత్యమేవ జయతే- రాయికోడ్** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రం నుండి కప్పాడ్ వెళ్లే రహదారి గుంతల మయంగా మారి ప్రయాణానికి ఇబ్బంది కరంగా మారింది,ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుంది,వర్షాకాలం లో రోడ్డును త్రవ్వి కంకర వేసి కొన్ని రోజులలో దాంబర్ వేసి పూర్తి చేస్తారను కుంటే,కంకర వేసి వదిలేశారు.ఇప్పుడు రోడ్డు పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.ఈ రోడ్డుపై వెళ్తే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుంది.ఏదైనా పెద్ద వాహనం ప్రక్కనుంచి వెళ్తే దుమ్ము లేచి ద్విచక్ర వాహనదారులైతే చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. పెద్ద వాహనాల టైర్ల కింది నుండి ఏ రాయి వచ్చి ఎప్పుడు తగులుతుందొనని ద్విచక్ర వాహనదారులు బయపడుతున్నారు. ఇప్పటికైనా నాయకులు,అధికారులు, స్పందించి రోడ్డు ను నిర్మించి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలని కోరుతున్నారు.

## పి ఆర్ టి యు.క్యాలెండర్ ఆవిష్కరణ...

**-నాగలిగిద్ద మండల కేంద్రంలో పిఆర్టియుక్యాలెండర్ ఆవిష్కరిస్తున్నఉపాధ్యాయ నాయకులు..**




**సత్యమేవ జయతే-నాగలి గిద్ద** నాగలిగిద్ద మండలంలో పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు రమేష్ గారి ఆధ్వర్యంలో నూతన సంవత్సరాది క్యాలెండర్ను నాగలగిద్ద జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు ఈ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేయడానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పూర్వ ప్రధానకార్యర్శి గుండు లక్ష్మణ్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిఆర్టియు మాజీ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ మనూర్,నాగలిగిద్ద పిఆర్టియు అధ్యక్షులు రమేష్,మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగనాథ్, రాష్ట్ర నాయకులు దేవి సింగ్, స్టేట్ పి ఆర్ టి యు అసోషియట్ ప్రెసిడెంట్ గణపతి చవాన్,శ్వేత,లక్ష్మణ్,శంకర్,మారుతి గారు,విజయేందర్ రెడ్డి సూర్యకాంత్,వెంకటలక్ష్మి శశికళ,బాబుసెట్టి,జ్యోతి, పవన్,శివశంకర్,సంసన్ తదితర ఉపాధ్యాయులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేసినారు.

**ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**౧-కొండాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకం విటల్.**



**సత్యమేవ జయతే -కొండాపూర్** కొండాపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మ్యాకం విటల్ గురువారం సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండల ప్రధాన కార్యదర్శి పట్లొల్ల గోవర్ధన్ రెడ్డి, మారేపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు అంజిరెడ్డి పాల్గొన్నారు.

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్స్ 42% పెంచాలని, డిమాండ్ చేస్తూ తలపెట్టిన బీసీ మహాసభ ను విజయవంతం చేయండి.

## బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత



**సత్యమేవ జయతే -కామారెడ్డి** సావిత్రిబాయి పూలె జయంతి నీ పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారి నాయకత్వంలో హైదరాబాద్ ఇందిరా పార్క్నేడు ఉదయం 10 గంటలకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్స్ 42% పెంచాలని, డిమాండ్ చేస్తూ తలపెట్టిన బీసీ మహాసభ ను విజయవంతం ఆమె కోరారు.వేలాదిగా బీసీలు తరలి వెళ్లాం..సభను విజయంతం చేయాలని ఆమె అన్నారు.

# కె.యం.ప్రతాప్ కి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ...







**సత్యమేవ జయతే,కుత్బుల్లాపూర్ ప్రతినిధి :-**నూతన సంవత్సరం సందర్భంగా, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుకె.యం.ప్రతాప్ కి ఆయన నివాసంలో నియోజకవర్గం ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేఎం ప్రతాప్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఈ నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బాబు మియా, మాద రమేష్, లక్ష్మణ్, ఉల్ఫీ వెంకటేష్, ఎల్లమొల్ల సుధాకర్ గౌడ్, జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఊరెడి మల్లికార్జున్,అంజి, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ రమ్య, 129 డివిజన్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అమ్మాజీ, మాజీ వార్డ్ సభ్యురాలు సరస్వతి, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు దేవ కరుణ, ఉండ్రు శాంత, శోభారాణి, కుత్బుల్లాపూర్ సర్కిల్ - 25 ఎస్.ఎఫ్.ఏలు. తదితరులు పాల్గొన్నారు.

# శీతాకాలపు అలర్జీ చిట్కాలు.....

**సత్యమేవ జయతే –** గడ్డకట్టే ఉష్ణోగ్రతలు కాలానుగుణంగా వచ్చే పుప్పొడి అలెర్జీలకు ముగింపు పలికినప్పటికీ, చల్లని వాతావరణంలో ఇంటి లోపల గడిపే సమయం కారణంగా మిలియన్ల మంది ప్రజలు శీతాకాలపు అలెర్జీలతో జీవిస్తున్నారు. శీతాకాలపు అలెర్జీ కారకాలు, ముఖ్యంగా అచ్చులు, దుమ్ము పురుగులు మరియు జంతువుల చర్మపు చర్మం కారణంగా ఇల్లు వాస్తవానికి అనారోగ్యానికి దోహదం చేస్తుంది.ఫోర్స్డ్-ఎయిర్ ఫర్నేస్‌లు మెత్తటి, ఫాబ్రిక్ ఫైబర్, బ్యాక్టీరియా, ఆహార పదార్థాలు మరియు జంతువుల చర్మంతో(కొత్త విండోలో తెరుచుకుంటుంది) కూడిన గాలిలో ఉండే ధూళిని ప్రసారం చేస్తాయి . మూడు అత్యంత సాధారణ అలెర్జీ కారకాలు – ఇంటి దుమ్ము పురుగులు(కొత్త విండోలో తెరుచుకుంటుంది) , జంతువుల చర్మం మరియు బొద్దింక రెట్టలు తక్కువ వెంటిలేషన్ ఉన్నప్పుడు శీతాకాలంలో అధ్వాన్నంగా ఉంటాయి.

ఇండోర్, శీతాకాలపు అలర్జీల యొక్క కొన్ని సాధారణ లక్షణాలు తుమ్ములు, ముక్కు కారడం లేదా మూసుకుపోవడం, దగ్గు మరియు నాసల్ డ్రిప్, మరియు కళ్ళు, ముక్కు మరియు గొంతు దురద.

పొడి వాతావరణంలో, సాపేక్ష ఆర్ద్రత లేకపోవడం వల్ల డస్ట్ మైట్ అలెర్జీ కారకం చాలా తక్కువ స్థాయిలో ఉంటుంది, ఇది డస్ట్ మైట్ మనుగడకు అవసరం. ఈ ప్రాంతాల్లో, ప్రధానంగా శీతాకాలపు ఇండోర్ అలెర్జీ కారకం జంతువుల చర్మం లేదా బొద్దింక అలెర్జీ కారకం, అయితే తేమను ఉపయోగించడం వల్ల ఇంట్లో దుమ్ము



పురుగులు వృద్ధి చెందుతాయి.

ఇండోర్ అలెర్జెన్ ఎక్స్‌పోజర్‌ను తగ్గించే దశలు

దుమ్ము పురుగులను తగ్గించడానికి ఇంట్లో తేమను 50% కంటే తక్కువగా ఉంచండి.

వాల్-టు-వాల్ కార్పెట్, ముఖ్యంగా కాంక్రీట్ మీద కార్పెట్ తొలగించండి. జంతువుల చుండ్రు మరియు అచ్చులు కార్పెట్ మరియు రగ్గులలో చిక్కుకుపోతాయి మరియు కాంక్రీట్ మరియు ప్యాడ్/కార్పెట్ మధ్య తేమ పేరుకుపోతుంది, దుమ్ము పురుగులు మరియు అచ్చు కోసం వాతావరణాన్ని సృష్టిస్తుంది.

పెంపుడు జంతువులతో సంబంధాన్ని తగ్గించండి మరియు గదిలో అలెర్జీ కారకాన్ని తగ్గించడానికి వాటిని బెడ్‌రూమ్‌లకు దూరంగా ఉంచండి.

వీలైతే, మీ పెంపుడు జంతువులకు వారానికోసారి స్నానం చేయండి, వాటి బొచ్చు నుండి చుండ్రు మరియు ఇతర అలెర్జీ కారకాలను కడగండి.

మీ పెంపుడు జంతువుతో ఆడుకున్న తర్వాత మరియు పడుకునే ముందు మీ బట్టలు మార్చుకోండి, స్నానం చేయండి మరియు మీ జుట్టును కడగాలి.

పరుపులో డస్ట్ మైట్ లోడ్ తగ్గించడానికి వారానికి ఒకసారి పరుపును వేడి నీటిలో (కనీసం 130ళీ %ఖీ%) కడగాలి.

దుమ్ము పురుగులకు గురికావడాన్ని తగ్గించడానికి దిండ్లు మరియు దుప్పట్లను అభేద్యమైన కవర్లలో వేయండి.

డౌన్ దిండ్లు మరియు కంఫర్టర్‌లను నివారించండి, ఇవి దుమ్ము పురుగులకు ఆవాసంగా ఉంటాయి మరియు అవి అలెర్జీని కలిగిస్తాయి.

క్రమానుగతంగా శుభ్రం చేయండి మరియు ధూళిని కదిలించకుండా గట్టి చెక్క అంతస్తులను శుభ్రం చేయడానికి తడిగా ఉన్న తుడుపుకర్రను ఉపయోగించండి.

అచ్చు పెరగకుండా ఉండటానికి, ముఖ్యంగా బాత్‌రూమ్‌లు మరియు వంటగదిలో తడి ఉపరితలాలను వెంటనే తుడిచివేయండి. మంచి ఇన్సులేషన్ చల్లని ఉపరితలాలపై సంక్షేపణను తగ్గించడం ద్వారా అచ్చును తగ్గించడంలో సహాయపడుతుంది.

చలికాలంలో మీరు బాధపడేవారైతే, మీ ఇంట్లో మరొకరిని డస్టింగ్ మరియు వాక్యూమింగ్ చేయండి. మీకు వీలైతే, శుభ్రపరిచే సమయంలో ఇంటిని వదిలివేయండి.

# నేటి వనితల కోసం నాటి మహిళలు చెప్పిన ఈజీ టిప్స్..

## అరగంట పట్టే పని క్షణాల్లో కంప్లీట్..

**సత్యమేవ జయతే –**మహిళలు వంటింటి మహారాణులు.. దేశాన్ని ఏలే అధినేత అయినా ఒక ఇంటికి ఇల్లాలే.. తన కుటుంబ సభ్యులను ప్రేమగా చూసుకోవడం.. భాద్యతగా ఉండడం.. ప్రతి మహిళలు ఇష్టమే.. అయితే అన్ని రంగాల్లో ముందు ఉండే నేటి మహిళలకు ఓ వైపు ఇంట్లో పని.. మరోవైపు విధి నిర్వహణ.. దీంతో సమయం ఆదా చేసుకోవడానికి ప్రతి మహిళ ఆసక్తిని చూపిస్తుంది. ఎంత బిజీగా ఉన్నా సరే తన వారి కోసం స్వయంగా వండి పెట్టడం ఇష్టపడుతుంది. అయితే అరగంట పట్టే పనులు.. క్షణాల్లో ఐతే చాలు అనుకుంటారు. అయితే కొన్ని పనులు అనుకున్నట్లు జరగవు.. కూరల్లో ఉప్పు కారం ఎక్కువకావడం.. మాంసం గట్టిపడడం..ఉల్లిపాయలు కొస్తే కంటి నీరు రావడం.. పచ్చిమిర్చి కట్ చేస్తే చేతులు మండడం వంటి అనేక సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. అయితే కొన్ని చిట్కాలతో మీ సమస్యలకు చెక్ పెట్టవచ్చు.. ఈ అద్భుతమైన టిప్స్ పరిష్కారం చూపించడమే కాదు.. మీ సమయాన్ని ఆదా చేస్తాయి కూడా.. పచ్చిమిర్చి కట్ చేసిన తర్వాత కొందరికి చేతులు విపరీతంగా మండుతాయి.. అటువంటి వారు పంచదార చేతులకు రుద్దుకుంటే మంచి ఉపశమనం లభిస్తుంది. ఉల్లిపాయలను కట్ చేసేటప్పుడు కళ్ళ నుంచి నీరు వస్తుంది.. కళ్ళు మండుతాయి.. అందుకని ఉల్లిపాయలు కట్ చేసే ముందు వాటిని వాటిని కొంచెం సేపు చల్లని నీటిలో ఉంచాలి.. లేదా.. కాసేపు వాటిని ఫ్రీజర్‌లో ఉంచితే



సరిపోతుంది. పచ్చిమిరపకాయల్ని కాసింత పసుపుతో చేర్చి సీసాలో నిలువ చేస్తే ఎరుపు రంగుకు మారకుండా ఉంటాయి. ఉల్లిపాయలు కట్ చేసిన అనంతరం చేతులు ఉల్లి వాసన రావడం సహజం.. తాజా నిమ్మరసం చేతులకు పట్టిస్తే ఉల్లి వాసన తొలగిపోతుంది. లిచీమలు ఇంట్లో ఇబ్బంది పెడుతుంటే.. మిరియాల పొడి వేస్తే .. చీమలు దరిచేరవు. అప్పుడప్పుడు ఉప్పు షేకర్‌లోని ఉప్పు ముద్దలుగా మారి బయటికి సరిగా రాదు. అలాంటప్పుడు దానిలో కొన్ని బియ్యం గింజలు వేస్తే ఉప్పు సులభంగా బయటికి వస్తుంది. మాంసాన్ని వేయించేటప్పుడు అది బంగారు గోధుమ రంగులోకి వస్తే మంచి లుక్ ఉంటుందని అందరూ కోరుకుంటారు. అయితే మాంసంపై మిరపకాయ ముక్కలను చల్లితే చాలు. లిఅన్నం పొడి గా ఉంటె చాలా మందికి ఇష్టం.. అటువంటివారు ఉడకబెట్టిన అన్నంలో కొన్ని నిమ్మ రసం చుక్కలు వేస్తే.. అన్నం పొడిపొడిగా వస్తుంది.. తెల్లగా మల్లెపూవు లా ఉంటుంది. అన్నం తేలిగ్గా జీర్ణం కావాలంటే, బియ్యాన్ని వేయించి వండుకోవాలి లి ఓవెన్ లో బ్రెడ్‌ని కాల్చే సమయంలో.. బ్రెడ్‌తో పాటు చిన్న గినెలో నీరు ఉంచితే.. బ్రెడ్ గట్టిగా అవదు. మంచి రంగులో ఉంటుంది. లివేడి నూనె త్వరగా చల్లబడకుండా ఉండాలంటే.. వేయించడానికి ముందే పాన్‌లో కొద్దిగా ఉప్పు లేదా పిండిని చల్లితే నూనె ఎక్కువ సేపు వేడిగా ఉంటుంది. చేపలు, క్యాబేజీ వంటివి ఉడికించేటప్పుడు వాసన వస్తుంటాయి. ఇలా వాసన రాకుండా ఉండాలంటే వంట చేసేటప్పుడు స్టవ్ పక్కన ఓ గిన్నెలో వెనిగర్ వేసి ఉంచితే సరి. వెనిగర్ వాటి వాసనని గ్రహించి మనకి ఆ స్మెల్ రాకుండా చేస్తుంది. గ్లాస్ లు, స్టీల్ గిన్నెలు ఒకదాంట్లో ఒకటి ఇరుక్కుపోయి చాలా ఇబ్బంది పెడుతుంటాయి. ఆ సమయంలో పై గ్లాసును చల్లటి నీటితో నింపి వేడి నీటిలో కాసేపు ఉంచితే ఇరుక్కున్న గ్లాసు ఈజీగా వచ్చేస్తుంది. కాస్తా ఉడికించినప్పుడు ముద్దలా అవుతోందా.. అయితే అవి ఉడికించే గిన్నెలో ఓ చెక్క స్పూన్ కానీ ఫోర్క్ కానీ వేస్తే సరి.. కోడిగ్రుడ్లను ఉడికించే నీళ్ళలో కాస్త ఉప్పు వేసినా, ఉడికించిన వెంటనే గ్రుడ్లను చన్నీళ్ళలో వేసినా పెంకు సులభంగా వస్తుంది టమోటా వడిలిపోయినట్లయితే వాటిని ఉప్పునీటిలో ఒక రాత్రంతా ఉంచితే తాజాగా మారతాయి.

# కొలన్ హన్మంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ...






**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్ ప్రతినిధి :-**నూతన సంవత్సరం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలవెల్లువ మొదలైంది.ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళ నాయకురాళ్లు, ఐఎన్టీయూసీ నాయకులు, మైనారిటీ నాయకులు గురువారం ఆయన్ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతు.. నియోజకవర్గ ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలుకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు నిర్మాణం పూర్తయ్యేదెన్నడో

### -గుంతల మయంగా మారిన కప్పాడ్ టూ రాయికోడ్ రోడ్డులి

### -తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు



**సత్యమేవ జయతే– రాయికోడ్** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రం నుండి కప్పాడ్ వెళ్లే రహదారి గుంతల మయంగా మారి ప్రయాణానికి ఇబ్బంది కరంగా మారింది,ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుంది,వర్షాకాలం లో రోడ్డును త్రవ్వి కంకర వేసి కొన్ని రోజులలో దాంబర్ వేసి పూర్తి చేస్తారనుకుంటే,కంకర వేసి వదిలేశారు.ఇప్పుడు రోడ్డు పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.ఈ రోడ్డుపై వేళ్తే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుంది.ఏదైనా పెద్ద వాహనం ప్రక్కనుంచి వెళ్తే దుమ్ము లేచి ద్విచక్ర వాహనదారులైతే చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. పెద్ద వాహనాల టైర్ల కింది నుండి ఏ రాయి వచ్చి ఎప్పుడు తగులుతుందోనని ద్విచక్ర వాహనదారులు బయపడున్నారు.ఇప్పటికైనా నాయకులు,అధికారులు, స్పందించి రోడ్డు ను నిర్మించి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలని కోరుతున్నారు.

## ఈనెల 4వ తేదీన ఖమ్మం కు డాక్టర్ కే ఏ పాల్ రాక

### -సర్పంచ్ లు మేధావులతో ఆత్మీయ సదస్సు

### -మీడియాతో ముఖాముఖి



**సత్యమేవ జయతే –ఖమ్మం** ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కేఏ పాల్ రేపు ఖమ్మం రానున్నారు. ప్రజాశాంతి పార్టీని మరింత ప్రతిష్ట పరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ లు, పలు సామాజిక వర్గాలకు చెందిన మేధావులతో జిల్లాల వారిగా ఆయన ఆత్మీయ సదస్సులను నిర్వహిస్తున్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలే లక్ష్యంగా రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపియన్లు చెపడుతూ ఇప్పటికే పలు జిల్లాలలో సమావేశాలను పూర్తి చేశారు.

ఈనెల 4 వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మంలోని బైపాస్ రోడ్డు లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో మీడియాతో ఆయన సంభాషించనున్నారు. అనంతరం సర్పంచులు, మేధావులతో జరిగే ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు, వివిధ సామాజికవర్గాలకు చెందిన మేధావులు పాల్గొని ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని డాక్టర్ కె ఏ పాల్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

## ఖమ్మం జిల్లా కలెక్టర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నెల నెల వెన్నెల నిర్వాహకులు



**సత్యమేవ జయతే–ఖమ్మం**ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన నెల నెలా వెన్నెల నిర్వాహకులు డాక్టర్ నాగబత్తిన రవి, వేల్పుల విజేత, అన్నా బత్తుల సుబ్రమణ్య కుమార్ అలాగే అడిగిన వెంటనే భక్త రామదాసు కళాక్షేత్రంలో మైకులు, కర్టెన్లు, లైటింగ్ మరియు ఇతర వసతుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలియచేశారు.

## ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ...



**సత్యమేవ జయతే, కుత్బుల్లాపూర్ ప్రతినిధి:–** ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి బాచుపల్లిలోని తన కార్యాలయంలో ప్రజాజ్వాల ఎడిటర్ సుగ్రీవుడు ముదిరాజ్, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ..నిత్య నూతన కథనాలతో, ప్రజా సమస్యలే పరిష్కారం లక్ష్యంగా ప్రజాజ్వాల దిన పత్రిక పనిచేయడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో ప్రజాజ్వాల దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు ప్రభుత్వం అండగా ఉంది



**హనుమకొండ** స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తగు సహకారం అందించడం జరుగుతుందని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు గురువారం హనుమకొండ కలెక్టర్ సమావేశ మందిరంలో వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో శాసనసభ్యులు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ప్రోత్సహించడం ద్వారా ముఖ్యంగా గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధి బలోపేతం చెందడం జరుగుతుందని ఆయన అన్నారు పరకాల నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా నియోజకవర్గంలో పాలసేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయటం, మహిళా సంఘాల ద్వారా ఒక మెగావాట్ సోలార్ విద్యుత్ కేంద్రాలను గుర్తించడం,ప్రతి మండలంలో 350 మంది గుర్తించి వారికి ట్కైలరింగ్ తర్ఫీదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వీటికి ఉయ్ %షవ ఎబఎ% (ఉమన్ ఇంటర్ పెన్యూర్) హబ్ సహకారం అందిస్తుందని తెలిపారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా చేసిన ఉత్పత్తులు వస్తువులకు దేశీయ,విదేశీ మార్కెట్లో నిక్రయించే విధంగా చర్యలు చేపడితే మంచి ఫలితాలను సాధించవచ్చని ఆయన అన్నారు. ఇదే దిశలో నేడు వారు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ప్రోత్సాహం లభిస్తుందని ఆయన తెలిపారు. వారు తయారు చేసిన ఉత్పత్తులను మరింత మెరుగు దిద్దే విధంగా మెరుగైన శిక్షణ ఇచ్చే విధంగా డిఆర్డిఏ మెప్మా మరియు పరిశ్రమల శాఖ తగు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విదేశీ మార్కెట్లో ఉత్పత్తులు విక్రయించడం విక్రయించే విధంగా చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ మార్కెట్ డిమాండ్ మేరకు వస్తువులు తయారు చేసే విధంగా వారికి నైపుణ్యాలతో కూడిన శిక్షణ ఇవ్వాలని తద్వారా వారి ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలరని అభిలాషించారు.
ఉయ్ హబ్ సీ.ఈ.ఓ సీత మాట్లాడుతూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఉయ్ హబ్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.

మహిళలు ఇప్పుడు చేస్తున్న వ్యాపారాల అభివృద్ధికి తోడ్పడటం, కొత్త రంగాలలో గుర్తించి వాటికి సంబంధించి తర్ఫీదు ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారదా దేవి, డి.ఆర్.ఓ గణేష్, హనుమకొండ ఆర్.డి.ఓ నారాయణ, హనుమకొండ డి.ఆర్.డి.ఓ శ్రీను, వరంగల్ డి.ఆర్.డి.ఓ కౌసల్యదేవి, తహశీల్దార్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలపై..మంత్రి పొన్నం ఫోకస్

**హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోకస్ పెట్టారు. అందులో భాగంగానే గత రెండురోజులుగా హు స్నాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాల్లోని పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తూ దిశానిర్దేశిస్తున్నారు. గురువారం సైతం హుస్నాబాద్ నియోజకవర్గంలోనిచిగురుమామిడి, సైదాపూర్, తదితర మండలాల్లో కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తూ ముందుకు సాగు తుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సంక్రాంతికిరైతుభరోసా అందిస్తామని తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతుభరోసాపై నిర్ణయం తీసుకుంటామనిపేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు ద గ్గర పడుతున్న తరుణంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోకస్ పెట్టారు. గత రెండు రోజులుగా పలు మండలాలలో ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ దిశా నిర్ధేశనం చేస్తున్నారు. గ్రా మాల్లో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకరావాలని సూచిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి




తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ప్రజల వద్దకు వెళ్లి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇ చ్చిన హామీలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. ఇప్పటికే 200 యూనిట్ల ఉచి త విద్యుత్, 500లకే గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం అమలు చేయడంతో 90శాతం ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. త్వరలోనే కొత్త రేషన్‌కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని పేర్కొంటున్నారు. ఏడాది కాలంలోనే హుస్నాబాద్ నియోజకవర్గం గౌరవం పెరిగిందన్నారు. ఇప్పటికే 55వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. సన్న వడ్లకు 500బోనస్ ఇచ్చామని గుర్తు చేశారు.అదే విధంగా రైతులకు ప్రభుత్వం 2లక్షల రుణమాఫీ చేసిందని, గురుకుల పాఠశాలలకు డైట్ చార్జీలు పెంచామని గుర్తు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే వారు గ్రామాల్లో కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం, సాగునీరు అందించడమే ప్రధాన లక్షమన్నారు. సంక్రాంతికి రైతుభరోసా అందిస్తామని తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతుభరోసాపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఇప్పటికే 30వేల కోట్ల వ్యవసాయం రైతు సంక్షేమం కోసం కేటాయించామన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని కార్యకర్తలకు, ముఖ్య నేతలకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. గెలుపే లక్షంగా ప్రతి కార్యకర్త సైనికుడిల్లా పని చేయాలని సూచించారు. ఎన్నో ఏళు ్లగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లి సూచిస్తూ పార్టీ శ్రేణులతో సమావేశాలను నిర్వహిస్తున్నారన్నారు.

# సిపిఐ పార్టీలో చిరస్మరణీయుడు...ఏబి బర్ధన్

**....బెల్లంపల్లి సిపిఐ పార్టీ కార్యదర్శి ఆడెపు రాజమౌళి**




బెల్లంపల్లి:సిపిఐ పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలతో చిరస్మరణీయమైన స్థాయికి ఎదిగిన వ్యక్తి ఏబి వర్ధన్ అని బెల్లంపల్లి సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడేపు రాజమౌళి పేర్కొన్నారు.మంగళవారం రోజు భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి కార్యాలయం కామ్రేడ్ ఏ బి బర్ధన్ తొమ్మిదవ వర్ధంతిని జరిపారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి రాజమౌళి, సీనియర్ నాయకులు కామ్రేడ్ చిప్ప నరసయ్యలు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ ఏ బి బర్ధన్ 1924సెప్టెంబర్ 25న బెంగాల్ రెసిడెన్సి చెందిన బరిసాల్ ప్రస్తుత బంగ్లాదేశ్ లోజన్మించినారని, ఆయన 15 వ వయసులో సిపిఐ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఆయన నాగపూర్ లోయూనివర్సిటీలో స్టూడెంట్స్ ఫెడరేషన్ లో చేరి యూనివర్సిటీకి ప్రెసిడెంట్గా పనిచేస్తూ పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ 1957లోనాగపూర్ అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి గెలిచారని పేర్కొన్నారు. ఏఐటి యు సి యూనియన్ ద్వారా అనేక ఉద్యమాలు చేసారని అనేక సార్లు అరెస్టయ్యారని, నాలుగేళ్లకు పైబడి జైలు జీవితం గడిపినారని, ఏఐటియుసి కి అధ్యక్షుడిగా పని చేశారని, పార్టీ పిలుపు మేరకు కేంద్రంలో 1990లో పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ 1996 లో అప్పటివరకు జాతీయ కార్యదర్శిగా ఉన్న ఇంద్రజిత్ గుప్త హోం మినిస్టర్ గా బాధ్యతలు చేపట్టినప్పుడు భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైనారని,నాలుగు పర్యా యాలు 16 సంవత్సరములు పార్టీ కార్యదర్శి గా పని చేశారని, పార్టీకి పలు సూచనలు ఇస్తూ చనిపోయే వరకు పని చేశారని గుర్తు చేశారు.పార్టీ కార్యకర్తలు కామ్రేడ్ బర్ధన్ అంకురిత దీక్ష వారు చేసిన సేవలను పుణికిపుచ్చుకొని పార్టీ విస్తరించడానికి ఉపయోగపడాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పీడిత ప్రజల సమస్యలు పట్టించుకోకుండా రైతుఉద్యమాలను అణచివేస్తూ కార్మిక చట్టాలను మారుస్తూ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కామ్రేడ్ బొంతల లక్ష్మీనారాయణ,బి కే ఎన్ యు జిల్లా కార్యదర్శికామ్రేడ్ గుండా చంద్రమాణిక్యం,జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ మేకల రాజేశం, పట్టణ సహాయ కార్యర్శి కామ్రేడ్ కొంకుల రాజేష్ పట్టణ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ రత్నం రాజ%శీ% బొంకూర్ రామచందర్ పార్టీ నాయకులు స్వామి దాస్ ఇనుముల రాజమల్లు రాధాకృష్ణ పాల్గొన్నారు.

# ముధోల్ లో టియుడబ్ల్యూజే సభ్యత్వ నమోదు



ముధోల్:-మండల కేంద్రమైన ముధోల్ లోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం టియుడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కొండూరి రవీంధర్, వెంకగారి భూమయ్య హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత, హక్కుల కోసం పోరాడే యూనియన్ టియుడబ్ల్యూజే (ఐజేయు)అని అన్నారు.యూనియన్ లోసభ్యత్వం తీసుకున్న పాత్రికేయులకు సభ్యత్వ పత్రాలను అందజేయడం జరిగింది.కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్, సభ్యులు షఫీ ఉల్లా ఖాన్, దుర్గాప్రసాద్, సభ్యులుసభ్యులు శ్రీనివాస్ గౌడ్, రాహుల్, చంద్రమణి, గంగారెడ్డి, సునీల్, అబ్బు బాయ్, ఉమేష్, నాగేష్, రమేష్, విజయ్ తదితరులు ఉన్నారు.

## నేడు మహిళా ఉపాధ్యాయులదినోత్సవం

**హైదరాబాద్:** సావిత్రిబాయి పూలే జయంతిని ఇకమీదట మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 3న రాష్ట్రవ్యాప్తం గా సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికం గా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా విద్య కోసం సావిత్రిబాయి పేలే చేసిన కృషికి గుర్తింపుగా ప్రభుత్వం ప్రతి ఏ టా ఆమె జయంతిని అధికారికంగా రాష్ట్ర వ్యాప్తం గా నిర్వహించబోతోంది. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం పట్ల మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ మహనీయురాలి స్ఫూర్తిగా మహిళలను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని సీతక్క అన్నారు. దేశ తొలి ఉపాధ్యాయురాలిగా మహిళలు చదువుకుంటేనే ఆ ఇంటికి వె లుగు అని చాటిన ధీశాలి సావిత్రి భాయ్ పులే అని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు.సావిత్రిబాయి పూలే సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా నిలబడి దేశంలో మొదటి మహిళా పాఠాలకు పునాదులు వేశారన్నారు. ఆ మహనీయురాలి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని ప్రభు త్వం నిర్ణయం తీసుకోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.సావిత్రి భా యి పూలే జ న్మదినాన్ని 'మహిళా ఉపాధ్యాయుల ది నోత్సవంగా ప్రకటించడం- హర్షణీయమని ఎంఎల్ సి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్ర భుత్వం సావిత్రి భాయి పూలే జయంతి జనవరి 3 ను మహి ళా ఉ పాధ్యాయుల దినోత్సవంగా ప్రకటిస్తూ జి.ఓ జారీ చేయడాన్ని అభినందించారు. ఇది సముచిత ని ర్ణయమని, దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఈ డిమాండ్ చేస్తోందని ఆయనన్నారు.సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ, ప్రతి సంవత్సరం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల టిఎస్ యుటిఎ ఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, ప్రధాన కార్యదర్శి వెంకట్ హర్షం ప్రకటించారు..
సావిత్రి బాయీ పులే జయంతి జనవరి 3న రాష్ట్ర ప్రభుత్వం మహి ళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ జిఓ జారీ చేయడాన్ని బి సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ స్వాగతించారు. ఇది బిసిల పోరాట విజయంగా భావిస్తున్నామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

**ఆరిజన్ డైరీ ఎండి ఆదినారాయణ పై దాడిచేసినవారిని అరెస్ట్ చేయాలి**

**..నిందితులపై హత్యాయత్నం కేసు పెట్టాలి**

**.. రౌడీ షీటర్లను పోషిస్తున్నఎంఎల్ఏ వినోద్**

**..బిజెపి నేత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్**



బెల్లంపల్లి:ఆరిజిన్ డయిరి ఎం.డి ఆదినారాయణ పై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమదు చేసి వారిని వెంటనేఅరెస్టుచేయాలనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండు చేశారు.దాడిలో గాయపడి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆదినారాయణను మంగళవారం నాడు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడు
తూ ఆది నారాయణను ప్రజలందరి సమక్షంలో బట్టల విప్పేసి నగ్నంగా చేసి విచక్షణారహితంగా దాడి చేసి మారణాయుధాలతో హత్యాయత్నం చేశారని అన్నారు. ఆయనకు తీవ్రంగా గాయలైనా పోలీసులు నామమా
త్రపు కేసులు నమోదు చేశారని అన్నారు. వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి జైలుకు పంపాలని అ డిమాండ్ చేశారు.గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పెంచి పోషించిన రౌడీ షీటర్లు, భూకబ్జాదారులను ప్రస్తుత ఎంఎల్ఏ గడ్డం వినోద్ కాపాడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లో చేరి కబ్జాలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వారిని కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలు బహిష్కరించాలని డిమాండు చేశారు. లేకుంటే ఎంఎల్ఏ వినోద్ ను కూడా హైదరాబాద్ కే పరిమితం చేస్తారని హెచ్చరించారు. పోలీసులుఅలాంటి వారిని కాపాడుతున్నారని విమర్శించారు.పట్టణంలోని భూములన్నీ కబ్జా చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు.దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించి అరెస్టు చేయాలనీ ఏమాజి డిమాండు చేశారు.

**మాదిగ హక్కుల దండోరా లో చేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు**

**మాదిహక్కుల దండోరా రాష్టవర్కింగ్ ప్రెసిడెంట్ చిలక రాజనర్సు ఆధ్వర్యంలో చేరిక**



,బెల్లంపల్లి: మాదిగ హక్కుల దండోరా వేదిక లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు ఆధ్వర్యంలో బెల్లంపల్లి నియోజకవర్గంలోని పలు మండలాలకు సంబంధించిన ఎమ్మార్పీఎస్ నాయ కులు చేరడంజరిగింది.మంగళవారం రోజు బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో మాదిగ హక్కుల దండోర మంచిరియల్ ప్రధాన కార్యదర్శి ఆకునూరి రాజ కుమార్ మాదిగ అధ్యక్షతన మాదిగ హక్కుల దండోర అత్యవసర సమావేశంను నిర్వహించారు.కార్యక్రమానికి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజ నర్సు,ఆర్కిళ్ల దుర్గయ్య, కంపెల్లి రాజం,కోళ్ల రమేష్ కుష్ణపెల్లి రాజలింగు.గోగర్ల శేఖర్ లు ముఖ్య అతిథిదులుగా పాల్గొన్నారు.వారి ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు అయిల్లా శంకర్,వేముర్ల మోహన్ సాయి,ఇప్ప సాయి మిత్ర,అయిల్లా దూరగప్రసాద్అరెపల్లి భానేశ్ తదితరులు మాదిగ హక్కుల దండోరా లో చేరారు.మాదిగ హక్కుల దండోరా నాయకులు చేరిన వారిని కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్బంగా చిలుకరాజనర్సు మాట్లాడుతూ మాదిగ హక్కుల దండోరా జాతి పట్ల జాతి ఆత్మ గౌరవం కోసం చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ఎమ్మార్పీఎస్ నుండి మాదిగ హక్కుల దండోరాలో చేరిన నాయకుల అనుభావాన్ని వారిఆలోచనలనుఉద్యమ బలోపేతానికి వినియోగించి జాతి ఐక్యత కోసం,హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలోమంచిరియల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకునూరి రాజ కుమార్ మాట్లాడుతూ మన మాదిగ హక్కుల దండోరా ఏ ఇతర సంఘాలకు వ్యతిరేకం కాదని,మన మాదిగజాతి హక్కుల కోసం మనకు రావాల్సిన హక్కుల గురించి ఆత్మగౌరవం కోసం పోరాడే సంఘము మాత్రమే అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాంగరపు రమేష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల దుర్గయ్య,రాష్ట్ర కార్యదర్శి కాంపల్లి రాజం, పట్టణ అధ్యక్షుడు ఎనగందుల శివాజీ, నాయకులు సంగె సారయ్య,బెజ్జులా సంపత్,ఇదిగిరాల ప్రసాద్,ఇప్ప సాయి మిత్ర,వేముర్ల మోహన్ సాయి,అయిల్లా శంకర్,అరెపల్లి భానేశ్,పుల్లూరి కనకరాజు,నాథరిభీమయ్య,అయిల్లా దుర్గ ప్రసాద్,అంబల రాజు,వేముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సభ్యత్వ నమోదు

నిర్మల్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) నిర్మల్ జిల్లా సభ్యత్వ నమోదు చురుగ్గా కొనసాగుతుంది. గురువారం బాసర మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి భూమయ్య, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్ ల ఆధ్వర్యంలో ఆయా పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే జర్నలిస్టులు సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టియుడబ్ల్యుజే(ఐజేయు) నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పవన్ కుమార్, మాధవ్, గౌతమ్, సంజీవ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## వోక్స్‌వ్యాగన్ కారులో 5వేల ఏండ్ల పురాతన ఆలయానికి.. కళ్లు చెదిరేలా ప్రకృతి అందాలు..



వోక్స్‌వ్యాగన్ కారులో 5వేల ఏండ్ల పురాతన ఆలయానికి వెళ్లితే ఎలా ఉంటుంది. ఊహించుకుంటేనే ఎంత బాగుందో కాదా.. మహాబలేశ్వర్ ప్రాంతం దీన్ని గూర్చి భారతీయులకు కొత్తగా పరిచయం చేయవలసిన అవసరం లేదు. ఇది ముంబై నుండి కొంత దూరంలో ఉంటుంది. 5000 సంవత్సరాల పురాతన పాండవుల ఆలయం అయిన మహాబలేశ్వరం గూర్చి ఇప్పుడు తెలుసుకుందాం..భారతదేశంలోని ప్రతీ ప్రాంతంతో ఏదో ఒక్క ప్రత్యేకత ఉంటుంది. మహారాష్ట్ర నుండి కేరళ వరకు విస్తరించి ఉన్న మహాబలేశ్వర్ ప్రాంతం గూర్చి భారతీయులకు కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఇది ముంబై నుండి కొంత దూరంలో ఉంటుంది. ఈ ప్రాంతం ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. ఇటీవల ఓ వ్యక్తి వోక్స్‌వ్యాగన్ కారులో మహాబలేశ్వర్‌కు యాత్రకు వెళ్లాడు. తను అనుభవాలను ఓ వీడియో ద్వారా తెలియజేశాడు. 5000 సంవత్సరాల పురాతన పాండవుల ఆలయం అయిన మహాబలేశ్వరం గూర్చి ఇప్పుడు తెలుసుకుందాం..ఈ ప్రదేశాలన్ని ఓ వ్యక్తి వోక్స్‌వ్యాగన్ కారులో ప్రయాణిస్తూ ఆ అందాలను వర్ణించాడు. " మా ట్రావెల్ లిస్ట్‌లో మహాబలేశ్వర్ లేదు, కానీ వోక్స్‌వ్యాగన్ ఎక్స్‌పీరియన్స్ నుండి మాకు కాల్ వచ్చినప్పుడు, మేము వెంటనే సిద్ధంగా ఉన్నాము. ఈ స్థలం గురించి మాకు ముందే కొంచెం ఐడియా ఉంది. ఇది ఒక చిన్న హిల్ స్టేషన్, అయినా ఇక్కడికి చేరుకుని 5000 సంవత్సరాల నాటి పాండవుల ఆలయాన్ని చూశాం. వోక్స్‌వ్యాగన్ మాకు ఏదైనా వాహనాన్ని తీసుకునే అవకాశాన్ని ఇచ్చింది. మేము ఈ డ్రైవ్ కోసం %ఎఔ% టైగన్‌ని ఎంచుకున్నాము. ఈ సాకుతో కారుని టెస్ట్ చేద్దామని కూడా మేము అనుకున్నామని అని వ్యక్తి పేర్కొన్నాడు. మేము మహాబలేశ్వర్ గురించి పెద్దగా రిసెర్చ్ ఏమి చేయలేదు. తెలిసిన వాళ్లను అడిగి ఈ ప్రదేశానికి వెళ్లాం, మహాబలేశ్వర్‌లో మేము ఒక కృష్ణ దేవాలయానికి వెళ్ళాము. కొందరు దీనిని కృష్ణ ఆలయం అని పిలుస్తారు, మరికొందరు దీనిని పాండవుల ఆలయం అని పిలుస్తారు. ఈ ఆలయం దాదాపు 5000 సంవత్సరాల నాటిదని చెబుతారు, ఒక విధంగా ఇది అనాదిగా ఉంటుంది. దీని నిర్మాణం, డిజైన్ ప్రత్యేకమైనవి అని చెప్పుకొచ్చాడు.ఇక్కడ పూలు అమ్మేవాడు లేడు, పూజారి లేడు, ఒక్క రూపాయి టిక్కెట్టు వసూలు చేయడం లేదు. ఈ 5000 సంవత్సరాల పురాతన ఆలయ నిర్మాణం ఇంజనీరింగ్‌కు ఒక ప్రత్యేకమైన ఉదాహరణ అని చెప్పవచ్చు. మహాబలేశ్వర్ కొండలపై ఉంది, అందుకే ఈ కారు హైవే మీద మాత్రమే కాకుండా ప్రతిచోటా నడుస్తుంది. చాలా బాగా నడుస్తుంది. ఏదైనా వాహనం గూర్చి తెలుసుకోవాలంటే ముందు దాన్ని పర్వత ప్రదేశాలపై టెస్టు చేస్తూ ఉంటారు. అయితే మీరు కారు కొనాలనుకుంటే వోక్స్‌వ్యాగన్ కారు బెస్టు ఛాయిస్ అని చెప్పవచ్చు అని ఆ వ్యక్తి పేర్కొన్నాడు.

## మహా కుంభ్‌లో ఆర్మీ సిబ్బంది, రిటైర్డ్ సైనికుల కోసం ప్రత్యేక టెంట్స్ .. ఆన్‌లైన్ బుకింగ్ మొదలు




మహా కుంభ మేళా కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. ఈ ఏడాది ప్రయాగ్ రాజ్ లో జరగనున్న మహా కుంభ మేళా కోసం ఇప్పటికే ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. భారీ సంఖ్యలో భక్తులు, సాధువులు ఈ మేళాకు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే మహా కుంభ లో పాల్గొనే ఆర్మీ సిబ్బంది, రిటైర్డ్ సైనికుల కోసం ప్రత్యేక టెంట్ కాలనీ నిర్మిస్తున్నారు. ఇక్కడ బస చేయాలనుకునే ఆర్మీ సిబ్బంది, మాజీ ఆర్మీ అధికారులు ఆన్‌లైన్ లో బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందిమహా కుంభమేళా జనవరి 13, 2025 సోమవారం పుష్య మాసం పూర్ణిమ రోజున ప్రారంభంకానుంది. ఇప్పటికే ఈ మహా కుంభ మేళాలో పాల్గొనేందుకు అఖారాలు, కల్పవాసులు రావడం ప్రారంభించారు. మహా కుంభానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి మహాకుంభలో పాల్గొనలానుకునే దేశవ్యాప్తంగా ఉన్న సైనికులు, మాజీ సైనికుల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మహాకుంభ సందర్భంగా త్రివేణీ సంగమంలో స్నానం చేసే సైనికులు, మాజీ సైనికులు బస చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. సైనికులు, మాజీ సైనికుల బస కోసం జాతర ప్రాంతంలో టెంట్లు వేస్తున్నారు.మహాకుంభంలో సంగమ స్నానం చేయడానికి దేశంలోని ఏ మూల నుంచి అయినా సైనికులు, మాజీ సైనికులు పాల్గొనవచ్చు అని అంచనా వేస్తున్నారు. అందుకనే ఈ స్పెషల్ ఏర్పాట్లు వేస్తున్నారు. అయితే టెంట్‌లో ఉండేందుకు సైనికులు, మాజీ సైనికులు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. మహాకుంభానికి వచ్చే సైనికులు, మాజీ సైనికులకు సంగం, కోట లోపల బస చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సంగంలో టెంట్ కాలనీ, కోటలో గెస్ట్ హౌస్ ఉంటుంది.ఈ విషయాన్నీ ఆర్మీ 'సూర్య కమాండ్' ట్వీట్ చేసింది. మహాకుంభ్‌లో ఆర్మీ సైనికులు, రిటైర్డ్ సైనికులకు బస కోసం ప్రత్యేక ఏర్పాట్లు సెంట్రల్ కమాండ్, తూర్పు ఉత్తర ప్రదేశ్ సబ్ రీజియన్, సెంట్రల్ ఇండియా రీజియన్ ప్రధాన కార్యాలయం ద్వారా చేయబడుతున్నాయని పేర్కొన్నాడు. మహా కుంభమేళాకు భారత సాయుధ దళాలకు చెందిన సైనికులు, రిటైర్డ్ సైనికులు ఇక్కడకు చేరుకోనున్నారు.

## బలగాల ఆత్మహత్యలు 40శాతం తగ్గాయన్న సీఐఎస్‌ఎఫ్..!

భద్రతా బలగాల ఆత్మహత్యలు 40శాతం తగ్గాయని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ నివేదించింది. 2023లో 25 మంది సిబ్బంది ఆత్మహత్య చేసుకుంటే.. 2024లో కేవలం 15 మంది మాత్రమే సీఐఎస్ఎఫ్ జవాన్లు పలు కారణాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు నివేదికలో పేర్కొంది. !ఎ భద్రతా బలగాల ఆత్మహత్యలు 40శాతం తగ్గాయని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (%జ×ూఖీ%) నివేదించింది. 2023లో 25 మంది సిబ్బంది ఆత్మహత్య చేసుకుంటే.. 2024లో కేవలం 15 మంది మాత్రమే సీఐఎస్ఎఫ్ జవాన్లు పలు కారణాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు నివేదికలో పేర్కొంది. గత ఐదేళ్లలో జరిగిన ఆత్మహత్యల గణాంకాలను సెంట్రల్ ఫోర్స్ విడుదల చేసింది. 2024లో లక్ష జనాభాకు 9.87శాతం ఆత్మహత్య కేసులు నమోదయ్యాయి. 2023లో 16.98శాతం రికార్డయ్యాయి.గత ఐదేళ్లలో మొత్తం ఆత్మహత్య కేసులు, సంవత్సరల వారీగా గణాంకాలను రిలీజ్ చేసింది. 2020లో 18 మంది ఆత్మహత్య చేసుకోగా.. 2021లో 21 మంది, 2022 సంవత్సరంలో 26 మంది.. 2023లో 25 మంది, 2024లో 15 మంది జవాన్లు ఆత్మహత్యకు పాల్పడినట్లుగా తెలిపింది. ఆత్మహత్యలు తగ్గడానికి కారణాలను సైతం పేర్కొంది. ఆత్మహత్యల రేటు గణనీయంగా తగ్గడానికి కారణం సిబ్బంది మానసిక సమస్యల నుంచి బయటపడ్డారన్నారు.

## కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచన.. సైబర్ నేరగాళ్ల నుంచి తప్పించుకోవడానికి ఈ ఒక్క పని చేయండి

**న్యూఢిల్లీ:** మీకు ఫ్యామిలీ కోడ్ ఉందా? లేకపోతే ఇప్పుడే ఓ ఫ్యామిలీ కోడ్ పెట్టుకోండి.. కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచన... ఇది మిమ్మల్ని సైబర్ క్రైమ్ నుంచి కాపాడుతుంది.. లేటెస్ట్‌గా అమెరికా ఎఫ్‌బీఐ ఒక సూచన చేసింది. ప్రతి కుటుంబానికి ఒక ఫ్యామిలీ కోడ్ కలిగి ఉండాలని చెప్పింది. ఈ కోడ్ ఒక పదం అయి ఉండొచ్చు, లేదా ఒక ఏదైనా నెంబర్, ఇష్టమైన పాట, ఇంకేదైనా వస్తువు పేరు అయి ఉండొచ్చు.. భలే ఉంది కాదా ఈ ఐడియా..%సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. నేరగాళ్లు కొత్త దారులు తొక్కుతున్నారు. మనం ఊహించిన దాని కంటే ఎక్కువగా టెక్నాలజీని ఉపయోగించి నిలువు దోపిడీ చేస్తున్నారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలంటే అవగాహన ఒక్కటే మార్గం. లేటెస్ట్‌గా అమెరికా ఎఫ్‌బీఐ ఒక సూచన చేసింది. ప్రతి కుటుంబానికి ఒక ఫ్యామిలీ కోడ్ కలిగి ఉండాలని చెప్పింది. ఈ కోడ్ ఒక పదం అయి ఉండొచ్చు, లేదా ఒక ఏదైనా నెంబర్, ఇష్టమైన పాట, ఇంకేదైనా వస్తువు పేరు అయి ఉండొచ్చు. ఈ కోడ్ కుటుంబంలో ఉన్న సభ్యులకు మాత్రమే తెలిసేలా ఉండాలి.సైబర్ క్రిమినల్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించి డిజిటల్ ప్రపంచంలో మిమ్మల్ని క్రియేట్ చేస్తారు. మీ ఫోటోలను డీప్ ఫేక్ చేసి జైల్లో ఉన్నట్టుగానో, ఎక్కడైనా ప్రమాదంలో చిక్కుకున్నట్లుగాను క్రియేట్ చేస్తారు. ఆ ఫోటోలను మీకు పంపించి డబ్బులు పంపించమని బ్లాక్ మెయిల్ చేస్తారు. అంతేకాదు ఏఐ టెక్నాలజీతో మీ కుటుంబ సభ్యుల వాయిస్‌ను సృష్టించి వారితో మాట్లాడించినట్లుగా మాట్లాడిస్తారు. ఇంకా అడ్వాన్సుడ్‌గా మీ కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్లను క్లోనింగ్ చేసి మీకు ఫోన్ చేసి బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్ పాస్వర్డ్ డబ్బులు అడుగుతారు. వాలెట్ పోయిందనో, క్రెడిట్ కార్డు పనిచేయడం లేదనో, కారు ప్రమాదానికి గురైందని ఇలాంటి కారణాలు చెప్పి మీ దగ్గర నుంచి డబ్బులు లాగుతారు. అలాంటప్పుడు ఈ ఫ్యామిలీ



కోడ్ ఉపయోగపడుతుంది. ఏదైనా అసాధారణంగా అనిపిస్తే వెంటనే మీ కుటుంబ సభ్యుల్ని మన ఫ్యామిలీ కోడ్ ఏంటి అని అడిగితే.. అక్కడే అది సైబర్ క్రైమ్ కాల్ అనేది మీకు అర్థమవుతుంది.ఇండియా సైబర్ క్రైమ్‌కు అతిపెద్ద బాధితదేశం. ప్రతి గంటకు కొన్ని వందల కోట్లు డిజిటల్ చోరీకి గురవుతున్నాయి. అందులో ఇలాంటివి చాలా ఎక్కువ. కాబట్టి కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబం ఒక ఫ్యామిలీ కోడ్ క్రియేట్ చేసుకుంటే కేవలం సైబర్ క్రైమ్ కోసమే కాదు చాలా విషయాల్లో అది ఉపయోగపడుతుంది. ఉదాహరణకు మీ పిల్లల్ని స్కూల్ నుంచి తీసుకురావడానికి ఎవరైనా అపరిచితులు వెళ్లిన మీ పిల్లలు ఫ్యామిలీ కోడ్ అడుగుతారు. మీ భాగస్వామి ఆఫీస్ నుంచి కాల్ చేస్తున్నామని అర్జెంటుగా ఆయన మెయిల్ ఐడి పాస్వర్డ్ చెప్పాలని ఎవరైనా అడిగినా, సార్ బిజీగా ఉన్నారు మిమ్మల్ని అడగమన్నారని చెప్పినా ఫ్యామిలీ కూడా అడిగితే బండారం బయటపడుతుంది. సో ఈ కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచనగా ఈ ఫ్యామిలీ కోడ్ ఏర్పాటు చేసుకోండి.

## 400 ఏళ్ల నాటి వింత ప్రతిభ ఎముకలతో అందమైన ఆభరణాల తయారీ.. ఎక్కడంటే..

మీకు ఫ్యామిలీ కోడ్ ఉందా? లేకపోతే ఇప్పుడే ఓ ఫ్యామిలీ కోడ్ పెట్టుకోండి.. కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచన... ఇది మిమ్మల్ని సైబర్ క్రైమ్ నుంచి కాపాడుతుంది.. లేటెస్ట్‌గా అమెరికా ఎఫ్‌బీఐ ఒక సూచన చేసింది. ప్రతి కుటుంబానికి ఒక ఫ్యామిలీ కోడ్ కలిగి ఉండాలని చెప్పింది. ఈ కోడ్ ఒక పదం అయి ఉండొచ్చు, లేదా ఒక ఏదైనా నెంబర్, ఇష్టమైన పాట, ఇంకేదైనా వస్తువు పేరు అయి ఉండొచ్చు.. భలే ఉంది కాదా ఈ ఐడియా..సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. నేరగాళ్లు కొత్త దారులు తొక్కుతున్నారు. మనం ఊహించిన దాని కంటే ఎక్కువగా టెక్నాలజీని ఉపయోగించి నిలువు దోపిడీ చేస్తున్నారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలంటే అవగాహన ఒక్కటే మార్గం. లేటెస్ట్‌గా అమెరికా ఎఫ్‌బీఐ ఒక సూచన చేసింది. ప్రతి కుటుంబానికి ఒక ఫ్యామిలీ కోడ్ కలిగి ఉండాలని చెప్పింది. ఈ కోడ్ ఒక పదం అయి ఉండొచ్చు, లేదా ఒక ఏదైనా నెంబర్, ఇష్టమైన పాట, ఇంకేదైనా వస్తువు పేరు అయి ఉండొచ్చు. ఈ కోడ్ కుటుంబంలో ఉన్న సభ్యులకు మాత్రమే తెలిసేలా ఉండాలి.సైబర్ క్రిమినల్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించి డిజిటల్ ప్రపంచంలో మిమ్మల్ని క్రియేట్ చేస్తారు. మీ ఫోటోలను డీప్ ఫేక్ చేసి జైల్లో ఉన్నట్టుగానో, ఎక్కడైనా ప్రమాదంలో చిక్కుకున్నట్లుగాను క్రియేట్ చేస్తారు. ఆ ఫోటోలను మీకు పంపించి డబ్బులు పంపించమని బ్లాక్ మెయిల్ చేస్తారు.

అంతేకాదు ఏఐ టెక్నాలజీతో మీ కుటుంబ సభ్యుల వాయిస్‌ను సృష్టించి వారితో మాట్లాడించినట్లుగా మాట్లాడిస్తారు. ఇంకా అడ్వాన్సుడ్‌గా మీ కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్లను క్లోనింగ్ చేసి మీకు ఫోన్ చేసి బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్ పాస్వర్డ్ డబ్బులు అడుగుతారు. వాలెట్ పోయిందనో, క్రెడిట్ కార్డు పనిచేయడం లేదనో, కారు ప్రమాదానికి గురైందని ఇలాంటి కారణాలు చెప్పి మీ దగ్గర నుంచి డబ్బులు లాగుతారు. అలాంటప్పుడు ఈ ఫ్యామిలీ





కోడ్ ఉపయోగపడుతుంది. ఏదైనా అసాధారణంగా అనిపిస్తే వెంటనే మీ కుటుంబ సభ్యుల్ని మన ఫ్యామిలీ కోడ్ ఏంటి అని అడిగితే.. అక్కడే అది సైబర్ క్రైమ్ కాల్ అనేది మీకు అర్థమవుతుంది.ఇండియా సైబర్ క్రైమ్‌కు అతిపెద్ద బాధితదేశం. ప్రతి గంటకు కొన్ని వందల కోట్లు డిజిటల్ చోరీకి గురవుతున్నాయి. అందులో ఇలాంటివి చాలా ఎక్కువ. కాబట్టి కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబం ఒక ఫ్యామిలీ కోడ్ క్రియేట్ చేసుకుంటే కేవలం సైబర్ క్రైమ్ కోసమే కాదు చాలా విషయాల్లో అది ఉపయోగపడుతుంది. ఉదాహరణకు మీ పిల్లల్ని స్కూల్ నుంచి తీసుకురావడానికి ఎవరైనా అపరిచితులు వెళ్లిన మీ పిల్లలు ఫ్యామిలీ కోడ్ అడుగుతారు. మీ భాగస్వామి ఆఫీస్ నుంచి కాల్ చేస్తున్నామని అర్జెంటుగా ఆయన మెయిల్ ఐడి పాస్వర్డ్ చెప్పాలని ఎవరైనా అడిగినా, సార్ బిజీగా ఉన్నారు మిమ్మల్ని అడగమన్నారని చెప్పినా ఫ్యామిలీ కూడా అడిగితే బండారం బయటపడుతుంది. సో ఈ కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచనగా ఈ ఫ్యామిలీ కోడ్ ఏర్పాటు చేసుకోండి.

## సంభల్‌లో బావి తవ్వకాలకు తాత్కాలికంగా బ్రేక్.. విషవాయువులు బయటపడే ప్రమాదం

యూపీ లోని సంభల్‌లో ఆలయాలు, పవిత్ర ప్రదేశాలు, బావులు బయల్పడ్డాయి. అయితే ఇక్కడ జరిగిన తవ్వకాల్లో బయటపడ్డ మెట్లబావిలో తవ్వకాలను తాత్కాలికంగా నిలిపివేశారు.. విషవాయువులు వెలువడే ప్రమాదం ఉండడంతో తవ్వకాలను ఆపేశారు.. నిపుణులు వచ్చాకే తవ్వకాలపై ముందుకెళ్తామని అధికారులు చెబుతున్నారు. మరోవైపు సంభల్‌లో షాహీ జామా మసీదు ముందు పోలీసు చౌక్ నిర్మాణం వేగంగా జరుగుతోంది.

ఉత్తరప్రదేశ్ లోని సంభల్‌లో తవ్వకాలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. పురాతన మెట్లబావిలో రెండో అంతస్తు దగ్గర తవ్వకాలను ఆపేశారు మున్సిపల్ అధికారులు విషవాయువులు బయటపడే ప్రమాదం ఉండడంతో తాత్కాలికంగా తవ్వకాలను నిలిపివేశారు. కొన్ని నిర్మాణాలు కూలే ప్రమాదం ఉండడంతో కూడా ఈ నిర్ణయం తీసుకున్నారు .మెట్లబావిలో మూడో అంతస్తు కూడా ఉన్నట్టు అధికారులు భావిస్తున్నారు.. స్థానికులు కూడా ఇదే విషయం చెప్పారని అంటున్నారు.. అయితే ఇప్పటికే గ్యాస్ వాసన వస్తోందని , ఏమాత్రం పొరపాటు చేసినా ఈ నిర్మాణం కూలిపోయే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు . అందుకే పురావస్తు శాఖ అధికారుల సూచనల మేరకే తవ్వకాల విషయంలో ముందకెళ్తామని చెబుతున్నారు.మనం రెండో అంతస్తులో ఉన్నాం.. ఇక్కడ మూడో అంతస్తు కూడా ఉన్నట్టు స్థానికులు చెబుతున్నారు. రెండో అంతస్తు వరకే తవ్వకాలు పూర్తయ్యాయి%ౌ% అయితే ఇక్కడ చాలా బురద ఉంది.. బురదను యంత్రాలతో మాత్రమే తొలగించాలి.. ఏమాత్రం పొరపాటు చేసినా ఇది కూలే అవకాశం ఉంది.. చాలా జాగ్రత్తగా కలెక్టర్ ఆదేశాలతో తవ్వకాలు చేస్తున్నాం.. ప్రమాదం జరిగే అవకాశం కూడా ఉంది. గ్యాస్ కూడా వెలువడుతోంది. ఏఎస్ఐ పర్యవేక్షణలో మాత్రమే తవ్వకాలు జరగాలి.. ఇక్కడ తవ్వేవాళ్లు నిపుణులుపురాతన బావిలో బురద విషయంలో అధికారులు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు.. అందుకే తాత్కాలికంగా తవ్వకాలను నిలిపివేశారు.. నిపుణుల బృందం , ప్రత్యేక యంత్రాలు వచ్చిన తరువాతే తవ్వకాలపై ముందుకెళ్లాలని నిర్ణయించారు.



పోలీసు చౌక్ నిర్మాణంమరోవైపు సంభల్‌లో షాహీ జామా మసీదు ముందు పోలీసు చౌక్ నిర్మాణం వేగంగా జరుగుతోంది. స్థానికుల భద్రత కోసమే పోలీసు చౌక్ నిర్మాణాన్ని చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. అయితే పోలీసు చౌక్ నిర్మాణాన్ని మజ్లిస్ ఎంపీ ఒవైసీ తప్పుపట్టారు. భారత్‌లో పర్యటిస్తున్న కువైట్ ప్రతినిధి బృందానికి ఈ పోలీసు చౌక్ నిర్మాణాన్ని చూపించే ధైర్యం ప్రభుత్వానికి ఉందా ? అని ప్రశ్నించారు.

# తక్కువ ధరలో అదిరే ఫీచర్లు.. పది లక్షల్లోపు దొరికే బెస్ట్ కార్లు ఇవే..!



మధ్యతరగతి ప్రజల కోసం తక్కువ ధరలో కార్లు అందుబాటులో ఉన్నాయి. అవి కూడా ప్రముఖ కంపెనీలకు చెందిన మోడళ్లు కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో రూ.పది లక్షల ధరలో అందుబాటులో ఉన్న కార్లు, వాటి ప్రత్యేకతలను తెలుసుకుందాం.

**మారుతీ సుజుకి డిజైర్**

ఆధునీకరించిన నాలుగో తరం మారుతీ సుజుకీ డిజైర్ ఎంతో ఆకట్టుకుంటోంది. మునుపటి కంటే సొగసైన లుక్‌తో కనిపిస్తోంది. దీనిలో 1.2 లీటర్ మూడు సిలిండర్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. సింగిల్ ఫేస్ సన్ రూఫ్, తొమ్మిది అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఆటోమేటిక్ క్లైమెట్ కంట్రోల్, వైర్‌లెస్ ఫోన్ చార్జర్, ఆరు ఎయిర్ బ్యాగులు, రివర్స్ పార్కింగ్ కెమెరా తదితర ఫీచర్లు ఉన్నాయి. పెట్రోలు, సీఎన్‌జీ ఇంధన ఎంపికలతో అందుబాటులో ఉంది.

**హోండా అమేజ్**

హోండా సిటీ కారును పోలి ఉండే అనేక డిజైన్ మార్పులతో కొత్త అమేజ్ అందుబాటులోకి వచ్చింది. కారు క్యాబిన్‌లో 8 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, వైర్‌లెస్ ఫోన్ చార్జర్ ఉన్నాయి. అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కిప్ అసిస్ట్ టెక్నాలజీతో కూడిన ఏడీఏఎస్ సూట్ అదనపు ప్రత్యేకతలు. సబ్ కాంపాక్ట్ సెడాన్ కేటగిరీలోని ప్రముఖ కారు ఇది.

**మారుతీ సుజుకి స్విఫ్ట్**

దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన హ్యాచ్‌బ్యాక్‌లలో మారుతీ సుజుకి స్విఫ్ట్ ప్రముఖంగా ఉంటుంది. ఈ మోడల్ లోని నాలుగో వెర్షన్ 2024లో విడుదలైంది. కొత్త డిజైన్, విస్తృత శ్రేణి ఫీచర్లు, అప్‌గ్రేడ్ చేసిన ఇంజిన్‌తో వస్తుంది. నాలుగు సిలిండర్ల పెట్రోలు మోటారుకు బదులుగా మూడు సిలిండర్ల ఇంజిన అమర్చారు. దీనికి సీఎన్‌జీ పవర్ ట్రెయిన్ కూడా లభిస్తుంది.

**హ్యూందాయ్ ఎక్స్‌టర్**

లేటెస్ట్ ఫీచర్లతో, తక్కువ ధరకు లభించే కార్లలో హ్యాందాయ్ ఎక్స్‌టర్ ఒకటి. ఈ ఎస్‌యూవీ అనేక రకాల ఫీచర్లు, పవర్ ట్రయిన్ ఎంపికలతో అందుబాటులో ఉంది. దీని ధర రూ.పది లక్షల కంటే తక్కువే. ఆ ధరకు కారు కొనుగోలు చేయాలని చూస్తున్న వారికి హ్యాందాయ్ ఎక్స్‌టర్ మంచి చాయిస్.

**టాటా పంచ్**

దేశంలో విడుదలైన అతి తక్కువ కాలంలో ప్రజాదరణ పొందిన కార్లలో టాట పంచ్ ముందు వరుసలో ఉంటుంది. పెట్రోలు, పెట్రోలు-సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ పవర్ ట్రెయిన్ ఎంపికలలో లభిస్తుంది. నగరాలతో పాటు జాతీయ రహదారులపై ప్రయాణానికి చాలా అనుకూలంగా ఉంటుంది. కేవలం రూ.పది లక్షల లోపు ధరలో పెట్రోలు వెర్షన్ టాటా పంచ్‌ను కొనుగోలు చేసుకోవచ్చు.

# వ్యాపారం

## విమాన ప్రయాణీకులకు అద్దిరిపోయే గుడ్‌న్యూస్.. ఇది కదా కావాల్సింది




విమాన ప్రయాణికులకు ఎయిర్ ఇండియా గుడ్‌న్యూస్ చెప్పింది. ఇకపై దేశీయ, అంతర్జాతీయ విమానాల్లో వైఫై సేవలు ప్రవేశపెడుతున్నట్టు తెలిపింది. ఫలితంగా విమానాల్లో ఈ సేవలు అందిస్తున్న మొదటి విమానయాన సంస్థగా ఎయిర్ ఇండియా రికార్డులకు ఎక్కనుంది. వైఫై సేవలు అందుబాటులోకి వస్తే ఇక బడలిక లేకుండానే, సమయం తెలియకుండానే ప్రయాణాన్ని ఆస్వాదించే అవకాశం దక్కుతుంది. అయితే, ఈ సర్వీసులు శాటిలైట్ కనెక్టివిటీ, బ్యాండ్‌విడ్త్, విమానం ప్రయాణించే మార్గం, ప్రభుత్వ ఆంక్షలకు అనుగుణంగా ఉంటాయని ఎయిర్ ఇండియా తెలిపింది. విమానంలో అందుబాటులోకి వచ్చే వైఫై సేవలతో ల్యాప్‌టాప్స్, ట్యాబ్‌లెట్స్, స్మార్ట్‌ఫోన్స్‌ను ఉపయోగించుకోవచ్చు. 10 వేల అడుగుల ఎత్తున కూడా ఇంటర్నెట్ సౌకర్యాన్ని ఉపయోగించుకునే వీలు కలుగుతుంది. ప్రస్తుతం ఎయిర్‌బస్ ఏ350, ఎయిర్‌బస్ ఏ321 నియో, బోయింగ్ 787-9 వంటి న్యూయార్క్, లండన్, పారిస్, సింగపూర్ వెళ్లే విమానాల్లో ఈ సేవలను అందుబాటులోకి తెస్తారు. ఆ తర్వాత దశలవారీగా దేశీయ విమానాల్లో వైఫై సేవలు ప్రారంభిస్తారు.

# క్రీడలు

## ఐదో టెస్టులో పింక్ క్యాప్‌లతో బరిలోకి దిగనున్న ఆసీస్ ప్లేయర్లు.. ఎందుకో తెలుసా?




సిడ్నీ వేదికగా భారత్-ఆస్ట్రేలియా మధ్య చివరి ఐదో టెస్టు మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ భారత్‌కు చాలా కీలకం. సిరీస్ స్వీప్ కాకుండా అపడంతో పాటు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే ఈ మ్యాచ్‌లో గెలుపు భారత్‌కు కీలకం. ఈ నేపథ్యంలో ఐదో మ్యాచ్‌కు ప్రాధాన్యత పెరిగింది. సిరీస్‌లో ఆస్ట్రేలియా 2-1 ఆధిక్యంలో నిలిచింది.సిడ్నీ వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య ఐదో టెస్టు మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ జనవరి 3 నుంచి జరగనుంది. ఈ మ్యాచ్‌లో గులాబీ రంగు క్యాప్‌లను ప్లేయర్లు పెట్టుకుంటూ ఉంటారు.సిడ్నీ వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య ఐదో టెస్టు మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ జనవరి 3 నుంచి జరగనుంది. ఈ మ్యాచ్‌లో గులాబీ రంగు క్యాప్‌లను ప్లేయర్లు పెట్టుకుంటూ ఉంటారు.కొత్త సంవత్సరం ప్రారంభంలో జరిగే ఈ టెస్ట్ మ్యాచ్‌ను పింక్ టెస్ట్ అంటారు. ఎందుకంటే ఈ మ్యాచ్‌లో ఆటగాళ్లు పింక్ క్యాప్‌లు ధరిస్తారు. రొమ్ము క్యాన్సర్‌కు వ్యతిరేకంగా అవగాహన కల్పించడం, దానితో పోరాడుతున్న వారికి ధైర్యాన్ని అందించడం దీని లక్ష్యం.కొత్త సంవత్సరం ప్రారంభంలో జరిగే ఈ టెస్ట్ మ్యాచ్‌ను పింక్ టెస్ట్ అంటారు. ఎందుకంటే ఈ మ్యాచ్‌లో ఆటగాళ్లు పింక్ క్యాప్‌లు ధరిస్తారు. రొమ్ము క్యాన్సర్‌కు వ్యతిరేకంగా అవగాహన కల్పించడం, దానితో పోరాడుతున్న వారికి ధైర్యాన్ని అందించడం దీని లక్ష్యం.ఈ ప్రచారాన్ని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ గ్లెన్ మెక్‌గ్రాత్ ప్రారంభించారు. మెక్‌గ్రాత్ భార్య జేన్ మెక్‌గ్రాత్ బ్రెస్ట్ క్యాన్సర్‌తో మరణించారు. ఆ తర్వాత, గ్లెన్ మెక్‌గ్రాత్ మెక్‌గ్రాత్ ఫౌండేషన్‌ను స్థాపించారు. ఈ క్యాన్సర్‌తో బాధపడుతున్న వారికి సహాయం అందించారు.ఈ ప్రచారాన్ని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ గ్లెన్ మెక్‌గ్రాత్ ప్రారంభించారు. మెక్‌గ్రాత్ భార్య జేన్ మెక్‌గ్రాత్ బ్రెస్ట్ క్యాన్సర్‌తో మరణించారు. ఆ తర్వాత, గ్లెన్ మెక్‌గ్రాత్ మెక్‌గ్రాత్ ఫౌండేషన్‌ను స్థాపించారు. ఈ క్యాన్సర్‌తో బాధపడుతున్న వారికి సహాయం అందించారు.సిడ్నీ క్రికెట్ కూడా ప్రతి సంవత్సరం పింక్ టెస్ట్ మ్యాచ్‌ను నిర్వహించడం ద్వారా ప్రచారానికి మద్దతు ఇస్తుంది. ఈ మ్యాచ్ కోసం సిడ్నీ స్టేడియం గ్యాలరీలను గులాబీ రంగులో అలంకరించనున్నారు. అలాగే, సిడ్నీ టెస్ట్ మూడో రోజున, లేడీస్ స్టాండ్‌కి తాత్కాలికంగా జేన్ మెక్‌గ్రాత్ స్టాండ్ అని పేరు పెట్టారు.సిడ్నీ క్రికెట్ కూడా ప్రతి సంవత్సరం పింక్ టెస్ట్ మ్యాచ్‌ను నిర్వహించడం ద్వారా ప్రచారానికి మద్దతు ఇస్తుంది. ఈ మ్యాచ్ కోసం సిడ్నీ స్టేడియం గ్యాలరీలను గులాబీ రంగులో అలంకరించనున్నారు. అలాగే, సిడ్నీ టెస్ట్ మూడో రోజున, లేడీస్ స్టాండ్‌కి తాత్కాలికంగా జేన్ మెక్‌గ్రాత్ స్టాండ్ అని పేరు పెట్టారు.ఈ మ్యాచ్‌లో ఆటగాళ్లు ధరించిన పింక్ క్యాప్‌లను కూడా వేలం వేయనున్నారు.

## సిడ్నీలో ఆ ముగ్గురు ఆసీస్ ప్లేయర్లు చాలా డేంజర్.. త్వరగా ఔట్ చేయకుంటే అస్సామే..




శుక్రవారం నుంచి భారత్ ఆసీస్ మధ్య 5వ టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే సిడ్నీ టెస్టులో ముగ్గురు ఆసీస్ ప్లేయర్లకు మంచి రికార్డు ఉంది. ఖవాజా, లబుషేన్, స్మిత్‌లకు సిడ్నీలో మంచి రికార్డు స్కోర్ ఉంది. టీమిండియాపై 4 ఇన్నింగ్స్‌లో 400 పరుగులు రన్స్ చేయగా, 2 సెంచరీలు, 2 హాఫ్ సెంచరీలు చేశాడు. లుబుషేన్ 10 ఇన్నింగ్స్‌లో 734 పరుగులు చేయగా, ఖావాజా12 ఇన్నింగ్స్‌లో 832 పరుగులు చేశారు. టీమిండియా ఈ ముగ్గురు ప్లేయర్ల నుంచి మోపు పొంచి ఉంది.బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ టెస్ట్ సిరీస్‌లో చివరి టెస్ట్ మ్యాచ్ జనవరి 3 శుక్రవారం సిడ్నీలో ప్రారంభం కానుంది. ప్రస్తుతం భారత్ సిరీస్‌లో 1-2తో వెనుకబడి ఉంది. ఇప్పుడు ఈ ప్రతిష్టాత్మక ట్రోఫీని నిలబెట్టుకోవాలంటే ఈ మ్యాచ్‌లో ఎలాగైనా భారత్ గెలవాలి. కాబట్టి సిరీస్‌ను కొత్త సంవత్సరంలో విజయంతో ముగించాలని టీమిండియా భావిస్తుంది. ఐదో టెస్టుకు రోహిత్ శర్మ దూరం కానున్నాడని, అతని స్థానంలో శుభమన్ గిల్ ఆడే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. ప్రసిద్ధ్ కృష్ణకు అవకాశం లభించనున్నట్లు తెలుస్తుంది.సిడ్నీ టెస్ట్ కోసం భారత జట్టు తన ప్లేయింగ్ ఎలెవన్‌లో 4 ప్రధాన మార్పులు చేసినట్లు తెలుస్తుంది. ఫామ్‌లో లేని రోహిత్ శర్మ మ్యాచ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ విషయంపై ఇప్పటికే రోహిత్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగర్, టీమ్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌లకు సమాచారం అందించగా వారు కూడా అంగీకరించినట్లు సమాచారం. ఒకవేళ రోహిత్ చివరి టెస్టు ఆడకపోతే, అతని స్థానంలో శుభ్‌మన్ గిల్‌ను ఛాన్స్ దొరకవచ్చు. %ఖు% రాహుల్ 3వ నంబర్‌లో ఆడుతున్నందున మళ్లీ ఈ మ్యాచ్‌లో ఓపెనింగ్ వస్తాడు. ప్లేయింగ్ ఎలెవెన్‌లో మూడో ప్రధాన మార్పు చేయవచ్చు. మెల్ బోర్న్ టెస్టులో ఆడిన ఫాస్ట్ బౌలర్ ఆకాశ్ దీప్ వెన్ను గాయం కారణంగా జట్టుకు దూరమయ్యాడు. ఐతే ఇప్పుడు ఫైనల్ మ్యాచ్‌లో అతని స్థానంలో ప్రసిద్ధ్ కృష్ణను ఛాన్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. గతంలో దక్షిణాఫ్రికాలో 2 టెస్టు మ్యాచ్‌లు ఆడిన తను ఆస్ట్రేలియాలో ఆడడం ఇదే తొలిసారి. అయితే సిడ్నీ టెస్టులో ముగ్గురు ఆసీస్ ప్లేయర్లకు మంచి రికార్డు ఉంది. ఖవాజా, లబుషేన్, స్మిత్‌లకు సిడ్నీలో మంచి రికార్డు స్కోర్ ఉంది. టీమిండియాపై 4 ఇన్నింగ్స్‌లో 400 పరుగులు రన్స్ చేయగా, 2 సెంచరీలు, 2 హాఫ్ సెంచరీలు చేశాడు. లుబుషేన్ 10 ఇన్నింగ్స్‌లో 734 పరుగులు చేయగా, ఖావాజా12 ఇన్నింగ్స్‌లో 832 పరుగులు చేశారు. టీమిండియా ఈ ముగ్గురు ప్లేయర్ల నుంచి మోపు పొంచి ఉంది.భారత ప్రాబబుల్ స్క్వాడ్: కేఎల్ రాహుల్, యస్సవి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, పర్షిద్ కృష్ణ, మహ్మద్ సిరాజ్.

ఆస్ట్రేలియా జట్టు: సామ్ కాన్స్టాన్స్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లాబుషానే, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, బ్యూ వెబ్‌స్టర్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), నాథన్ లియాన్, పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్

